జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

**విమాన ప్రమాద ఘటనలో ఒకేఒక్కడు మృత్యుంజయుడిగా బయటపడ్డ రమశ్ కుమార్**

అహ్మదాబాద్,జూన్ 12(ప్రజాజ్యోతి): అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో ఒకే ఒక్కడు బతికాడు. అతను మృత్యుంజయుడిగా నిలిచాడు. విశ్వాస్ కుమార్ రమేష్ లండన్ వెళుతున్న ప్రయాణికుల్లో బతికి బయటపడ్డాడు. సర్దార్ వల్లభాయ్‌పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి లండన్‌కు బయల్దేరిన ఎయిరిండియా విమానం కొన్ని సెకెన్లలోనే కూలిపోయిన సంగతి తెలిసిందే. మొత్తం 242 మంది ప్రయాణికులతో వెళ్తున్న విమానం ఒక్కసారిగా కూలిపోయి మంటల్లో చిక్కుకుంది. భారీ

మిగతా1 2లో..

**వారసత్వ కట్టడాల సమీపంలో మెట్రోకు బ్రేక్**

**హైకోర్టులో పిటిషన్.. నివేదిక ఇవ్వాలని ఆదేశం**

హైదరాబాద్,జూన్ 12(ప్రజాజ్యోతి): నగరంలో మెట్రో రెండోదశ పనుల్లో భాగంగా వారసత్వ కట్టడాలైన చార్మినార్, ఫలక్‌నుమా ప్యాలెస్ సమీపంలో ఎలాంటి పనులు చేపట్టరాదని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

మిగతా 2లో..

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం, 13 జూన్ 2025 | సంపుటి: 18 | సంచిక: 97 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , జేష్ఠ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:51 AM , సూర్యాస్తమయం : 06:44 PM. దిన ఆనందాది యోగము : ధ్వాంక్ష యోగము , ఫలితము:ధననష్టము కార్యహాని

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# ఘోర విషాద ఘటన

## టేకాఫ్ అయిన కాసేపటికే కుప్పకూలిన విమానం

## విమానంలో ఉన్న 242 మంది దుర్మరణం

- మెడికల్ కాలేజీ హాస్టల్‌పై కూలిన విమానం
- ప్రమాదంలో ఐదుగురు వైద్య విద్యార్థులు కూడా మృతి
- క్షతగాత్రులను ఆస్పత్రికి తరలింపు
- నివాస ప్రాంతంలో ప్రమాదంతో మృతుల సంఖ్య పెరిగే ఛాన్స్
- మృతుల్లో మాజీ సీఎం విజయ్ రూపానీ



**మహా ఘోరం జరిగింది. గుజరాత్‌లో ఘోర విమానప్రమాదం చోటుచేసుకుంది. ఇందులో దాదాపు 242మంది మృత్యువాత పడ్డారు. మృతుల్లో మాజీ సిఎం విజయ్ రూపానీ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అహ్మదాబాద్‌లో గురువారం మధ్యాహ్నం ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. మేఘానిలో ఎయిర్‌ఇండియా విమానం కూలిపోయింది. సివిల్ ఆస్పత్రి సమీపంలో విమానం చెట్టును ఢీకొట్టిన అనంతరం జనావాసాలపై కూలింది. టేకాఫ్ అయిన వెంటనే విమానం కూలి పోయింది. 242 మంది ప్రయాణికులతో ఎయిర్ ఇండియా బోయింగ్ 787-8 అనే విమానం అహ్మదాబాద్ నుంచి లండన్ కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. విమానంలో ఉన్న 242 మృతి చెంది ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.**

గాంధీనగర్,జూన్12(ప్రజాజ్యోతి): ఎయిర్ ఇండియా కూడా ఎక్స్ వేదికగా ప్రమాదాన్ని ధ్రువీకరించింది. విమానంలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్, ఏడుగురు పోర్చుగీస్ జాతీయులతో పాటు ఒక కెనడా వాసి ఉన్నట్లు వెల్లడించింది. ఇందులో గుజరాత్ మాజీ సిఎం విజయ్ రూపానీ కూడా ఉన్నారు. అంబులెన్స్‌లు, ఫైరింజిన్లు ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. బిఎస్‌ఎఫ్ సిబ్బంది సిబ్బంది సహాయకచర్యల్లో పాల్గొన్నారు. పరిసరప్రాంతాల్లో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. 2కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు గుజరాత్ కు

మిగతా 2 లో..

## విమాన దుర్ఘటన మహా విషాదం

- విమాన ఘటనపై మోడీ దిగ్భ్రాంతి
- ఘటనా స్థలిని పరిశీలించిన రామ్మోహన్, అమిత్ షా
- దుర్ఘటనపై సమగ్ర దర్యాప్తు..
- కుట్ర కోణం ఉంటే ఎవ్వరినీ వదలం
- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు
- విమానప్రమాదంపై పలువురు దిగ్భ్రాంతి
- ప్రమాదంపై సిఎం రేవంత్ రెడ్డి విచారం
- తీవ్రంగా కలచి వేసిందన్న మమతా బెనర్జీ తదితరులు

గాంధీనగర్,జూన్12(ప్రజాజ్యోతి): ఈ ఘటనపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అలాగే ప్రమాదంపై ఆరా తీశారు. కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో ఫోన్లో మాట్లాడిన ప్రధాని.. ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యల వేగవంతం కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు వివరాలను తనకు అప్‌డేట్ చేయాలని కేంద్రమంత్రిని ఆదేశించారు. అటు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతోనూ ప్రధాని ఫోన్‌లో మాట్లాడారు. వెంటనే అహ్మదాబాద్ వెళ్లి పరిస్థితిని సమీక్షించాలని రామ్మోహన్ నాయుడు, అమిత్ షాకు ప్రధాని సూచించారు.

మిగతా 2 లో..

## మృతుల కుటుంబాలకు కోటి పరిహారం

- మెడికల్ కాలేజీ హాస్టల్ భవన పునర్నిర్మాణం
- ప్రమాదంలో రమేశ్ అనే వ్యక్తి మృత్యుంజయుడు
- టాటా గ్రూప్ సంస్థ ప్రకటన విడుదల

అహ్మదాబాద్,జూన్ 12(ప్రజాజ్యోతి): అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనపై టాటా గ్రూప్ స్పందించింది. ఈ విమాన ప్రమాద మృతుల కుటుంబాలకు టాటా గ్రూప్ ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ఆ యా కుటుంబాలకు రూ. కోటి చొప్పున



## పోచంపల్లి చీరలపై పుస్తకాల్లో మాత్రమే చదివా! ఇప్పుడు చూసాను

- సుందరీమణుల సందర్శనతో 30 శాతం అమ్మకాలు పెరగడం సంతోషం
- పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులు ఒక కలే కాదు.. గుర్తింపుకు చిహ్నం
- రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

పోచంపల్లి చీరలపై పుస్తకాల్లో మాత్రమే చదివా! ఇప్పుడు చూసాను - సుందరీమణుల సందర్శనతో 30 శాతం అమ్మకాలు పెరగడం సంతోషం - పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులు ఒక కలే కాదు.. గుర్తింపుకు చిహ్నం - రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ భూదాన్ పోచంపల్లి, జూన్ 12 (ప్రజాజ్యోతి) గతంలో పోచంపల్లి చీరలపై పుస్తకాల్లో మాత్రమే చదివానని, ఇది తనకు మంచి అనుభవం అని పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులు ఒక కళ మాత్రమే కాదని, గుర్తింపుకు చిహ్నం అని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. గురువారం రోజున భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో గవర్నర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఇక్కత్ చేనేత కార్మికులతో మాట్లాడటమే కాకుండా, పోచంపల్లి టూరిజం టెక్స్టైల్ పార్కులో పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులను పరిశీలించారు. అంతేకాక చేనేత కార్మికులతో ముఖా ముఖి మాట్లాడి చేనేత కార్మికుల సంక్షేమం, వారి స్థితిగతులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ

- 36మందిని బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు
- పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా ఎన్ శ్రీధర్
- ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా నవీన్ మిట్టల్
- హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌గా హరిచందన దాసరి



హైదరాబాద్,జూన్ 12(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం భారీగా ఐఏఎస్‌లను బదిలీ చేసింది. 36 మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ గురువారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా ఎన్ శ్రీధర్‌ను నియమించింది. గనుల శాఖ ముఖ్య కార్యదర్శిగా ఆయనకు అదనపు బాధ్యతలు కట్టబెట్టింది.

మిగతా 2 లో..

## కేబినేట్‌లో గొల్లకుర్మలకు ప్రాతినిధ్యం ఇవ్వాల్సిందే

### ఆలేరు ఎమ్మెల్యే విప్ బీర్ల ఐలయ్య డిమాండ్



హైదరాబాద్,జూన్12(ప్రజాజ్యోతి): తెలంగాణలో గొల్లలు, కుర్మలు వేరని దుష్ప్రచారం చేశారని.. కానీ గొల్లలు, కుర్మలు ఒక్కటే అని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. గొల్ల, కుర్మల తరుపున తాను ఒక్కడినే ఎమ్మెల్యేగా ఉన్నానని గుర్తు చేశారు. గొల్ల, కుర్మలు లేకుండా ఇప్పటి వరకు కేబినెట్ లేదని.. ఈసారి కూడా మంత్రి వర్గంలో గొల్ల, కుర్మలకు చాన్స్ ఇవ్వాలని కోరారు. ఈ విషయంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కూడా కలుస్తాం అని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు. గురువారం పీసీసీ చీఫ్ మహేష్

మిగతా 2 లో..

## మోగిన బడిగంటలు

- ముగిసిన వేసివి సెలవులు
- తెరుచుకున్న స్కూళ్లు

హైదరాబాద్,జూన్12(ప్రజాజ్యోతి): బడి గంటలు మోగాయి. ఎండలు తగ్గకున్నా వాతావరణం మాత్రం చల్లబడింది. జూన్ 12 కావడంతో స్కూళ్లు తెరుచుకున్నాయి. వేసవి సెలవులు ముగియడంతో కొత్త అందాలు సంతరించుకొన్నాయి. తెలుగు

మిగతా 12 లో..

## రైతులపై పిడుగు పోటు

- 6 గురు అమాయక ఆదివాసి గిరిజన రైతులు మృతి
- 8 మంది కి తీవ్ర గాయాలు



ఆదిలాబాద్ బ్యూరో జూన్ 12, (ప్రజా జ్యోతి) కరీప్ సీజన్ ప్రారంభం కావ డం, వర్షం పుష్కలంగా కురి యడం వల్ల రైతులు ఎంతో సంబుర పడి విత్తనాలు విత్తేం దుకు పొలం బాట పట్టారు. అంతలోనే ప్రకృతి ఒక్క సారి వారి పై కన్నెర్ర చేసింది. పిడుగు రూపంలో వచ్చి కరీప్ ఆరంభం లోనే అమాయకులైన ఆదివా సి గిరిజన రైతులు ఆరుగురి ని బలి తీసుకుంది.

మిగతా 12 లో..

## ఢిల్లీని ఠారెత్తిస్తున్న ఎండలు

### 52 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు వెల్లడి



న్యూఢిల్లీ,జూన్12: దేశంలోకి రుతుపవనాలు ప్రవేశించి చాలా రోజులైంది. అలాగే జూన్ మాసం కూడా సగం రోజులైపోతుంది. కానీ ఉష్ణోగ్రతల్లో మాత్రం మార్పు రాలేదు. కొన్ని రాష్ట్రాల్లో వర్షాలు దంచికొడుతుంటే.. ఇంకొన్ని రాష్ట్రాల్లో ఎండలు ఠారెత్తిస్తున్నాయి. తీవ్ర వడగాలులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా దేశ రాజధాని ఢిల్లీలో భానుడు భగభగ

మిగతా 12 లో..



# సంపాదకీయం

## పార్టీల్లో ప్రజాస్వామ్యం బలపడాలి !

తెలుగుదేశం పార్టీ ఏర్పడిన నాటి నుంచి ఏనాడూ ఏకపక్షంగా వ్యవహరించలేదు. కుటుంబం అదుపులో పార్టీ ఉన్నా ఉమ్మడి నిర్ణయాలు, ప్రజాస్వామ్య విధానాలతో ముందుకు సాగుతోంది. గతేడాది కూటమిగా జనసేన, బిజెపితో కలసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరవాత కూడా తెలుగుదేశం పార్టీ ఏనాడూ ప్రజాస్వామిక గీతను దాటలేదు. లోకేష్‌ను తన వారసుడిగా పార్టీలో ఎదిగేలా చేస్తున్నా..టిడిపి ఎప్పుడూ ప్రజల పక్షంగానే సాగుతోంది. పవన్ కళ్యాణ్ జనసేన, బిజెపిల కలయికతో ఇప్పుడు ఎపిలో కూటమి ఓ మంచి పాలన అందించగలుగుతోంది. తెలంగాణలో కాంగ్రెస్ మాత్రం ఇంకా అధిష్టానం అడుగులకు మడుగులు ఒత్తుతూ సాగుతోంది. కాంగ్రెస్ తన విధానాలు మార్చుకోవడం లేదు. పార్టీ సోనియా కుటుంబం కబంధ హస్తాల్లో ఉండడం వల్ల ప్రతి నిర్ణయానికి స్వేచ్ఛగా వ్యవహరించే అవకాశం లేదు. అందుకే సిఎం రేవంత్ రెడ్డి ప్రతి చిన్ని విషయానికి ఢిల్లీకి పరుగెత్తాల్సి వస్తోంది. మంత్రివర్గ విస్తరణ ఏడాదిన్నర దాటిన తరవాత చేపట్టినా, శాఖల కేటాయింపు కూడా మళ్లీ అధిష్టానం నిర్ణయంతో వారి కనుసన్నల్లోనే సాగాయి. బిఆర్ఎస్‌లో కూడా కెసిఆర్, కెటిఆర్ నిర్ణయాలే ఫైనల్. వారికీ కాంగ్రెస్‌కు పెద్దగా తేడా ఉండదు. కానీ తెలుగుదేశంలో పోలిట్ బ్యూరో,కార్యవర్గం తదితర ఏర్పాట్లు ఉన్నాయి. భారతదేశం పునాదులే ప్రజాస్వామి క వ్యవస్థపై ఉన్నాయి. రాజకీయ పార్టీలు కూడా ఇదే విధానం అవలంబించి, ప్రజల్లో ఉన్నంతకాలం మనగలుగుతాయి. అలాకాకుండా ఏకపక్ష, నిరంకుశ, కుటుంబ పాలనకు కట్టుబడితే అవి కాలక్రమంలో అంతర్థానం అవుతాయి. తెలుగుదేశం పార్టీని స్థాపించిన స్వర్గీయ ఎన్టీ రామారావు ఓ ఉదాత్త ఆశయంతో రాజకీయాల్లోకి వచ్చారు. ఆయన ఉన్నంత కాలం పార్టీని అదే ఆశయంతో నడిపించారు. పార్టీ ఏర్పాటుతో బడుగు, బలహీనవర్గాలకు రాజకీయ ప్రవేశం దక్కింది. ఎందరికో టిడిపి రాజకీయ ఆశ్రయం ఇచ్చింది. రాజకీయాల్లో ఒకప్పుడు పెత్తందారులే ఉండేవారు. ఎన్టీఆర్ వచ్చాక పరిస్థితి మారింది. బడుగు,బలహీన వర్గాలు ఎందరో రాజకీయాంగా ఎదిగారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో గతంలో ఎప్పుడూ లేనంతగా మార్పులు తీసుకుని రావడంలో టిడిపి కీలక భూమిక పోషించింది.ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నా ప్రజల్లో నిరంతరంగా నిలిచి వారితో కలసి నడిచిన పార్టీగా ఇప్పటికీ టిడిపి ప్రధాన భూమిక పోషిస్తోంది. ప్రధానంగా బడుగు, బలహీన, అణగారిన వర్గాలకు రాజకీయ వేదికగా నిలిచింది. పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం నింపింది. చంద్రబాబు నాయుడు పార్టీ పగ్గాలు అందుకున్నాక కూడా పార్టీని నిరంతరం ప్రజల్లో ఉండేలా చేయడంలో విజయం సాధించారు. ఆ మేరకు కృతకృత్యులు అయ్యారు. ఇది ప్రజల పార్టీ అని నిరూపించడం వెనక ఆయన శ్రమ ఉంది. అలాగే ఏనాడూ ఏకపక్ష నిర్ణయాలు తీసుకోలేదు. తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ కాలం నుంచి నేటి వరకు అధికారంలో ఉన్నా..లేకున్నా ప్రజల్లో నిలవడానికి కూడా కారణం అదే. అంకితభావం కలిగిన కార్యకర్తలు తోడుగా ఉన్నారు. పార్టీలోకి ఎందరో వచ్చినా.. ఎందరో వెళ్లినా, అధికారంలో ఉన్నా, అధికారంలో లేకున్నా పార్టీ మాత్రం ప్రజాస్వామ్య విలువలు చెక్కుచెదరలేదు. ఓ రకంగా చెప్పాలంటే చంద్రబాబు దక్షతకు ఇది నిదర్శనం. దేశంలో ఎన్నో పార్టీలు వచ్చాయి. పోయాయి. ఎందరో తెరమరుగు అయ్యారు. ఎన్నో పార్టీలు ప్రజల నుంచి దూరం అయ్యాయి. అయితే టిడిపి మాత్రం తన ఉనికిని చాటుతూ ప్రజల్లో నిరంతరంగా ఉండేలా ఎప్పటి కప్పుడు తన ప్రణాళికలు మార్చుకుంటూ ముందుకు సాగడంలో నాయకత్వం చేస్తున్న కృషిని అభినందించాల్సిందే. తేడాది మరోమారు టిడిపి అధికారంలోకి వచ్చింది. జగన్ ఐదేళ్ల పాటు ఎంతగా వేధంచినా, రాష్ట్రాన్ని పక్కదాని పట్టించి అభివృద్ధిని పక్కన పడేసినా టిడిప తన పోరాటాన్ని వీడలేదు. కాలనుగణంగా ఎన్‌డిఎతో కలసి పోరాడింది. అంతిమంగా ఎపి అభివృద్ధి లక్ష్యంగా ఇప్పుడు అడుగులు వేస్తున్నారు. చంద్రబాబు 14 ఏళ్లు అధికారంలో, ఓ 15 ఏళ్లు విపక్షంలో ఉన్నా.. పార్టీని ఎక్కడా పట్టు సడలకుండా కాపాడుకోగలిగారు. కొందరు నేతలు పార్టీని విడిచి వెళ్లినా పట్టించుకోలేదు. గత ఐదేళ్లలో జగన్ చంద్రబాబునే టార్గెట్ చేసి,టిడిపిని అణచివేయాలని చూశారు. కేసులతో నేతలను జైల్లో వేయించారు. అలాగే అనేక రకాలుగా విధ్వంస పాలన చేసారు. ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను పట్టించుకోలేదు. ఇదంతా విపక్షాల దుష్ప్రచారంగా ప్రచారం చేశారు. అయినా టిడిపి ఎక్కడా చెక్కుచెదరలేదు. తన పట్టును వీడలేదు. అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేసింది. ప్రజల్లో విశ్వాసం కలిగించింది. ఓ రకంగా చెప్పాలంటే ప్రాంతీయ పార్టీల్లో గట్టిగా నిలబడ గలిగిన పార్టీల్లో తెలుగుదేశం ముందుంటుంది. కానీ తెలంగాణలో బిఆర్ఎస్ నిత్యం సంక్షోభాలతో సాగుతోంది. కేవలం అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే నేతలు వెన్నంటి ఉన్నారు. కెసిఆర్ నిరంకుశ విధానాలు ఆ పార్టీని దెబ్బతీసాయి. ఈ విధానాలపై ఇప్పటికీ ఆత్మవిమర్శ చేసుకోవడం లేదు. జగన్ లాగే అప్పులు చేసి, రాష్ట్రాన్ని దివాళా తీయించారు. ప్రజలు ఆదరించి అక్కున చేర్చు కుంటే కేసిఆర్ వారికే పంగనామాలు పెట్టి, పాలనలో దొరలపోకడలను చొప్పించి, నిరంకుశ విధానాలను అనుసరించారు. ప్రజలు ఇలాంటి పార్టీ మనకొద్దని ఎన్నికల్లో ఓడించారు. కానీ అధికారం చేపట్టిన కాంగ్రెస్ కూడా తన విధానాలు మార్చుకోకుండా ఏడాదిన్నరలోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను మూటగ్గటుకుంది. ప్రజాస్వామ్యబద్ధంగా ఉన్న బిజెపిలో మోడీ నిరంకుశ విధానాలతో పార్టీని దిగజార్చారు. ఎన్‌డిఎ పక్షాలతో ఇప్పుడు ఆ పార్టీ నిలబడ్డా.. అవే విధానాలను మోడీ కొనసాగిస్తే..బిజెపిని కూడా ప్రజలు దూరం చేసుకుంటారని. మోడీ ద్వయం అనుసరించిన నిరంకుశ విధానాల కారణంగా గతేడాది ఎన్నికల్లో గట్టి పోటీని ఎదుర్కోవాల్సి వచ్చింది. కాంగ్రెస్ ముక్త భారత్ నినాదంతో ప్రజలను పట్టించుకోక పోవడంతో ప్రజలు మోడీకి కూడా చెక్ పెట్టేంత పని చేసారు. ఇదో హెచ్చరికగా మోడీ గుర్తించాలి. తాము కోరుకున్న 400 సీట్ల లక్ష్యం సాధించడం లో వెనుక బడడమే గాక, విపక్షాల నుంచి గట్టి పోటీని ఎదుర్కోవలసి వచ్చింది. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలు. ప్రజల ఆకాంక్షలను పట్టించుకోని ఏ పార్టీ అయినా మట్టి కరవక మానదు. తాత్కాలిక ఉద్రేకాలతో ప్రజలు ఎల్లకాలం దీవించరు. దేశం కావచ్చు, రాష్ట్రం కావచ్చు ప్రజాస్వామ్య బద్ధంగా పాలన సాగాలి.

# కేబినేట్‌లో గొల్లకుర్మలకు ప్రాతినిధ్యం ఇవ్వాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

గౌడ్‌ని కలిసి గొల్ల, కుర్మలకు పార్టీలో, మంత్రి వర్గంలో అవకాశం కల్పించాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కోరారు. గొల్ల, కుర్మలకు మంత్రి వర్గంలో, పార్టీ పదవులలో అవకాశం ఇవ్వాలి. గొల్ల, కుర్మలకు ఒక మంత్రి పదవి, ఒక అడ్వైజర్, ఒక ఎమ్మెల్సీ, ఐదు నామినే-టె-డ్ కార్పొరేషన్లు, ఐదు కమిషన్ సభ్యులు, ఒక వర్కింగ్‌ప్రెసిడెంట్, మూడు వైస్ ప్రెసిడెంట్లు-, ఎనమిది ప్రధాన కార్యదర్శులు, ఐదు డీసీసీలు ఇవ్వాలి. తెలంగాణలో గొల్ల, కుర్మలు 28 లక్షలు ఉన్నారు. ఇందులో గొల్లలు 6 లక్షలు, కుర్మలు 22 లక్షలు ఉన్నారు. గొల్లలు, కుర్మలు వేరని దుష్ప్రచారం చేశారు. కానీ గొల్లలు, కుర్మలు ఒక్కటే. గొల్ల, కుర్మల తరఫున నేను ఒక్కడినే ఎమ్మెల్యేగా ఉన్నా. గొల్ల, కుర్మలు లేకుండా ఇప్పటి వరకు కేబినెట్ లేదు. ఈసారి కూడా మంత్రి వర్గంలో గొల్ల, కుర్మలకు చాన్స్ ఇవ్వాలి' అని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కోరారు. మాకు జనాభా ప్రకారం అవకాశాలు ఇవ్వాలని పీసీసీ అధ్యక్షుడికి విజ్ఞప్తి చేశాం. సీఎం రేవంత్ రెడ్డిని కూడా కలుస్తాం. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో బీసీలకు న్యాయం జరుగుతుంది కానీ.. గొల్ల, కుర్మలకు కూడా అవకాశాలు ఇవ్వాలి. మా గొల్ల, కుర్మలకు న్యాయం చేస్తామని ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబుకు హామీ ఇచ్చారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ దేశానికి రోల్ మోడల్ అయింది. విద్యా, రాజకీయ, ఉపాధి అవకాశాలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదే' అని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పేర్కొన్నారు.

# తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ

మొదటిపేజీ తరువాయి..

ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా నవీన్ మిట్టల్‌ను బదిలీ చేసింది. ఇక ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శిగా జ్యోతి బుద్ధ ప్రకాష్‌ను నియమించింది. ఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా శశాంక్ గోయల్‌ను బదిలీ చేసింది. రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శిగా లోకేష్ కుమార్‌ను నియమించింది. ఆయనకు చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సీసీఎల్ఏ) చీఫ్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించింది. హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌గా హరిచందన దాసరిని నియమించింది. తెలంగాణ ఆయిల్‌ఫెడ్ ఎండీగా జె.శంకరయ్యను నియమించింది. తెలంగాణ భవన్ ముఖ్య కార్యదర్శిగా గౌరవ్ ఉప్పల్ బదిలీ చేసింది. సమాచార కమిషన్ సెక్రటరీగా భారతీ లకపతినాయక్‌ను నియమించింది. హన్మకొండ జిల్లా కలెక్టర్‌గా స్నేహ శబరీష్, నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌గా టి.వినయ్ కృష్ణారెడ్డిని బదిలీ చేసింది. రిజిస్ట్రేషన్స్ అండ్



స్టాంప్స్ స్పెషల్ సెక్రటరీగా రాజీవ్‌గాంధీ హనుమంతును నియమించింది.స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌గా ఈ నవీన్ నికోలస్‌ను బదిలీ చేసింది. ఆర్ అండ్ ఆర్ కమిషనర్‌గా కె. శివకుమార్ నాయుడును నియమించింది. ఇక సాధారణ పరిపాలన శాఖ సంయుక్త కార్యదర్శిగా చిట్టెం లక్ష్మిని బదిలీ చేసింది. జి. సృజనకి మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించింది. వ్యవసాయ, సహకారశాఖ సంయుక్త కార్యదర్శిగా ఎల్. శివశంకర్‌ను నియమించింది.

# ఘోర విషాద ఘటన

మొదటిపేజీ తరువాయి..

బయల్దేరారు. ప్రమాదంపై గుజరాత్ సిఎంకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఫోన్ చేసి ఆరా తీశారు. విమానంలో మాజీ సిఎం విజయ్ రూపానీ ఉన్నట్లు సమాచారం. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం లండన్ బయల్దేరిన ఫ్లయిట్ నెంబర్ ఏఐ-171 విమానం కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో దానిలో 242 మంది ప్రయాణికులు ఉన్నారు. రన్‌వే నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రమాదానికి గురైంది. మేఘాని నగర్ ఘోడాసర్ క్యాంప్ ప్రాంతంలో విమానం ఒక్కసారిగా కూలిపోయింది. దీంతో ఆ ప్రదేశం నుంచి దట్టమైన నల్లటిపొగ అన్ని వైపులకు వ్యాపించింది. ఫ్లైట్ రాడార్ 24 ప్రకారం విమానం 625 అడుగుల ఎత్తులో ఉండగా సిగ్నల్స్ కోల్పోయింది. ఈ క్రమంలో మధ్యాహ్నం1.39 సమయంలో పూర్తిగా కిందకు దిగిపోయి చెట్టును ఢీకొన్నట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. ప్రమాదానికి గురైన విమానం వైడ్‌బాడీ బోయింగ్ 787 డ్రీమ్ లైనర్. దీనిలో 300 మంది ప్రయాణించవచ్చు. ఇది 11 ఏళ్లుగా సేవలు అందిస్తోంది. సుదూర ప్రయాణం కావడంతో విమానంలో ఇంధనం కూడా భారీగా ఉండటంతో.. ప్రమాద తీవ్రత మరింత పెరిగింది. విమాన కూలిన విషయం తెలియగానే ఫైర్ ఇంజిన్లు ఆ ప్రాంతానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ కూడా ఆ విమానంలో ఉన్నట్లు ఏబీపీ పత్రిక పేర్కొంది. ఈ ప్రమాదం విషయం తెలియడంతో కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కె.రామ్మోహన్ నాయుడు ఘటనా స్థలానికి బయల్దేరారు. కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్‌షా గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితి తెలుసుకొన్నారు. ఈ ప్రమాదంపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) స్పందించింది. విమానానికి కెప్టెన్‌గా సుమిత్ సబర్వాల్, ఫస్ట్ ఆఫీసర్‌గా క్లైవ్ కుందర్ వ్యవహరించినట్లు- పేర్కొంది. సుమిత్‌కు ఎల్‌టీసీగా 8,200 గంటలు, కోపైలట్‌కు 1,100 గంటల అనుభవం ఉన్నట్లు వెల్లడించింది. ఏటీసీ నుంచి వచ్చిన సమాచారం మేరకు ఈ విమానం రన్‌వే 23 నుంచి గాల్లోకి ఎగిరినట్లు తెలిపింది. కొద్ది సేపటికే ఆ ఎయిర్ క్రాఫ్ట్ నుంచి ఏటీసీకి మేడేకాల్ (అత్యవసర కాల్) వచ్చిందని వెల్లడించింది. ఆ తర్వాత కూలిపోయినట్లు పేర్కొంది. ఈ ప్రమాదంపై సమాచారం కోసం హాట్‌లైన్ నెంబర్ 1800 5691 444 ఏర్పాటు- చేసినట్లు- తెలిపింది. తమ సామాజిక మాధ్యమం, ఎయిర్‌ఇండియా వెబ్‌సైట్‌లో కూడా ప్రమాద వివరాలు, అప్‌డేట్లు- ఉంటాయని పేర్కొంది. ప్రమాదం జరిగిన వెంటనే తదుపరి ప్రకటన వెలువడే వరకు అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టులో ఫ్లైట్ ఆపరేషన్స్‌ను సస్పెండ్ చేశారు. గుజరాత్‌లో ఘోర విమాన ప్రమాదం చోటు చేసుకున్న క్రమంలో విమానం బిజె ప్రభుత్వ మెడికల్ కాలేజ్ విద్యార్థుల హాస్టల్ భవనాలపై కూలింది. ఈ ప్రమాదంలో పలువు వైద్య విద్యార్థులు మృతి చెందినట్లు తెలుస్తోంది. భోజన సమయం కావడంతో అధికశాతం మంది విద్యార్థులు హాస్టల్‌లోనే ఉన్నారు. అదే సమయంలో విమానం కూలిపోయింది. దీంతో పలువు విద్యార్థులు మృత్యువాత పడినట్లు సమాచారం. విమానం హాస్టల్ భవనంపై కూలిపోవడంతో భవనాలకు మంటలు అంటుకున్నాయి. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు



చేశారు. గాయపడిన వైద్య విద్యార్థులను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. అహ్మదాబాద్‌లో ప్రమాదానికి గురైన ఎయిర్ ఇండియా విమానం ఫ్లయిట్ నెంబర్ ఏఐ-171 జనావాసాల్లో పడింది. దీనిలోని కొన్ని భాగాలు అక్కడే ఉన్న బీజే మెడికల్ కాలేజీ యూజీ హాస్టల్ భవనాలపై పడ్డాయి. దీంతో భారీ ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ దుర్ఘటనలో ఐదుగురు విద్యార్థులు చనిపోయినట్లు ఓ ఆంగ్ల మీడియా ఛానల్ పేర్కొంది. కనీసం పలువురు విద్యార్థులు తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది. మృతి చెందిన వారిలో నలుగురు అండర్ ఎంబీబీఎస్, ఒక పీజీ విద్యార్థి ఉన్నారు. ప్రమాదం జరిగిన నిమిషాల్లో సహాయక సిబ్బంది అక్కడికి చేరుకోవడంతో పలువురిని సురక్షితంగా బయటకు తీశారు. విద్యార్థుల భోజనాలు చేస్తున్నప్పుడు ఈ ఘటన చోటు- చేసుకోవడంతో మెస్‌లో ప్లేట్లు-, ఆహారం చిందరవందరగా పడిన దృశ్యాలు వైరల్‌గా మరాయి. ప్రస్తుతం మూడు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి. వడోదర నుంచి మరో రెండు బృందాలను ఇక్కడికి తరలిస్తున్నారు. ప్రమాదస్థలి నుంచి అహ్మదాబాద్ సివిల్ ఆస్పత్రి వరకు గ్రీన్‌కారిడార్‌ను ఏర్పాటు- చేశారు.

## విమాన దుర్ఘటన మహా విషాదం

మొదటిపేజీ తరువాయి..

విమాన ప్రమాదంపై దర్యాప్తు చేయనున్నట్లు పౌరవిమానయాన శాఖ వర్గాలు వెల్లడించాయి. అటు- ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) రంగంలోకి దిగింది. ఏఏఐబీ డీజీ, ఇతర అధికారులు ఘటనాస్థలానికి బయల్దేరారు. ప్రమాదానికి గల కారణాలపై వారు సమీక్ష చేపట్టనున్నారు. ఘటన మహావిషాదమని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. మృతుల్లో చిన్నారులు సైతం ఉన్నారన్నారు. ఈ విమాన ప్రమాద ఘటన తెలిసిన వెంటనే గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అహ్మదాబాద్ చేరుకున్నారు. అనంతరం విమాన ప్రమాద ఘనట చోటు- చేసుకున్న ప్రదేశానికి ఆయన చేరుకుని.. ఆ ప్రదేశాన్ని పరిశీలించారు. విమాన ప్రమాద ఘటన తీరును ఉన్నతాధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. క్షేత్ర స్థాయిలో పరిశీలన కోసమే తాను అహ్మదాబాద్ వచ్చినట్లు- తెలిపారు. ఈ విమాన ప్రమాద ఘటన దురదృష్టకరమని ఆయన అభివర్ణించారు. అన్ని విభాగాల సమన్వయంతో సహాయక చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ ప్రమాద ఘటనపై పూర్తి స్థాయిలో నిష్పాక్షికమైన సమగ్ర దర్యాప్తు చేస్తామని స్పష్టం చేశారు. విమాన ప్రమాదం ఎందుకు జరిగిందో దర్యాప్తు చేస్తామన్నారు. విమాన ప్రమాద బాధ్యులను ఉపేక్షించమని కేంద్రం మంత్రి రామ్మోహన్ నాయుడు ఈ సందర్భంగా ప్రకటించారు. మృతుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అయితే మృతుల సంఖ్యలను కనుగోనవలసి ఉందిని ఉందన్నారు. ఈ విమాన ప్రమాదంలో మాజీ సీఎం విజయ్ రూపానీ కూడా ఉన్నారని తెలిసి చాలా బాధగా ఉందని తెలిపారు. ఈ విమానంలో ఇతర దేశాలకు చెందిన జాతీయులు సైతం ఉన్నారని చెప్పారు. ఈ విషాదకరమైన, భయంకరమైన సంఘటనతో తాను పూర్తిగా షాక్ అయ్యానన్నారు. తాను ఇప్పటికీ షాక్‌లోనే ఉన్నానని తెలిపారు. ప్రధానమంత్రి మోదీ తనకు ఫోన్ చేసి సంఘటన స్థలంలో ఉండమని కోరారని వివరించారు. ఈ సమయంలో, నేను ప్రయాణీకులు, వారి కుటుంబాల గురించి మాత్రమే ఆలోచించగలనన్నారు. అనేక సంస్థలు సహాయక చర్యలలో నిమగ్నమై ఉన్నాయని గుర్తు చేశారు. బాధితులకు అన్ని రకాల సహాయం అందిస్తున్నామన్నారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరుగుతోంది. అన్ని కోణాల్లో లోతైన, నిష్పాక్షికమైన దర్యాప్తు చేస్తాం. అధికారులతో సమావేశం అనంతరం మరిన్ని వివరాలు అందిస్తాం. విమానంలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ ఉన్నారు. ఈ ప్రమాదానికి బాధ్యులను ఉపేక్షించం అన్నారు. మరోవైపు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అహ్మదాబాద్ చేరుకున్నారు. ఆయన సైతం సంఘటన స్థలానికి వచ్చారు. ప్రమాద ఘటనపై ఉన్నతాధికారులతో ఆయన మాట్లాడారు. సహాయక చర్యలపై ఆరా తీశారు. దుర్ఘటనపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగినప్పుడు విమానంలో దాదాపు 200 మందికిపైగా ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారనే సమాచారం తెలియటంతో.. అందరూ సురక్షితంగా ఉండాలని ఆయన భగవంతుడిని ప్రార్థించారు. బాధితులను, వారి కుటుంబాలను ఆదుకోవడానికి వీలైనంత వేగంగా సమర్థవంతంగా సహాయక చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఘటనపై బెంగాల్ సిఎం మమతా బెనర్జీ, రాఘవ్ చద్దా, సోనూసూద్, ఖుష్బూతో పాటు- పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తమను ఎంతగానో కలచి వేస్తోందని పేర్కొంటూ సోషల్‌మీడియా వేదికగా పోస్టులు పెట్టారు. అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా-171 విమానం ఘోర ప్రమాదానికి గురి కావడం విషాదకరం. బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. బాధితులు, వారి కుటుంబాలకు సపోర్ట్ చేయడంపై నే మేము దృష్టి పెట్టాం. అందుకు తగిన విధంగా మేము శ్రమిస్తున్నాం. బాధిత కుటుంబాలకు సమాచారం అందించేందుకు ఎమర్జెన్సీ టీమ్ వర్క్ చేస్తోంది. మరింత సమాచారాన్ని త్వరితగతిన అందిస్తుంటాం అని ఎయిరిండియా ఛైర్మన్ చంద్రశేఖరన్ అన్నారు. ఎయిరిండియా విమాన ప్రమాదం నన్నెంతో కలచివేసిందని అసోం సిఎం హిమంత బిశ్వశర్మ అన్నారు. అహ్మదాబాద్ నుంచి టేకాఫ్ అయిన కొద్ది క్షణాల్లోనే ఎయిరిండియా విమానం కూలిపోయిందనే వార్త నన్నెంతో కలచివేసింది. ఇలాంటి ఘటనలు చోటు- చేసుకున్నప్పుడు బాధను మాటల్లో వర్ణించలేం అని నటి జాన్వీకపూర్ తెలిపారు. ఇదొక హృదయ విదారక ఘటన. ప్రాణాలతో బయటపడిన వారికి సకాలంలో సాయం అందాలని కోరుకుంటున్నా. బాధిత కుటు-ంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. ఈ విషాదాన్ని ఎదుర్కొనే ధైర్యాన్ని ఆ కుటుంబాలకు ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని నటి దిశాపటానీ తెలిపారు.

## ఎన్నో కుటుంబాల్లో విషాదం నింపిన ప్రమాదం

అహ్మదాబాద్,జూన్ 12(ప్రజాజ్యోతి): అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపింది. ఎంతో మంది కలల్ని చిదిమేసింది. నిండు నూరేళ్ల భర్తతో జీవితం



పంచుకోవాలని ఆశ పడిన ఓ నవ వధువు ఈ ప్రమాదంలో చనిపోయి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. లండన్‌లో ఉన్న తన భర్తను తొలిసారి కలిసేందుకు వెళ్లిన ఆమె జాడ తెలియక తన కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. రాజస్థాన్‌కు చెందిన ఖుష్బూకు ఇటీవల వివాహమైంది. ఆమె భర్త లండన్‌లో ఉన్నత విద్య అభ్యసిస్తున్నారు. అతడు అక్కడికి వెళ్లాక తొలిసారి భర్తను కలిసేందుకు ఈ నవ వధువు బయలుదేరింది. ఈ క్రమంలోనే విమాన ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఆమె మరణించి ఉండే అవకాశం ఉంటుందని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. దీంతో ఆమె జాడ తెలియక కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. బ్రిటన్ జాతీయులు ఇద్దరు ఇటీవల గుజరాత్ పర్యటనకు వచ్చారు. ఇక్కడ ఎన్నో జ్ఞాపకాలను వెంట తీసుకెళ్లేందుకు సిద్ధమయ్యారు. మరి కాసేపట్లో లండన్‌కు విమానం బయలుదేరే సమయంలో ఇన్‌స్టాగ్రామ్‌లో ఎమోషన్ పోస్టు పెట్టారు. భారత్ పర్యటన ఎంతో బాగుంది. ఇక్కడ ఉన్నంత కాలం ఎన్నో సరదా క్షణాలు గడిపాం. మరికొన్ని గంటల్లో ఈ దేశాన్ని విడిచి వెళ్లడం బాధగా ఉంది. ఇక్కడ ఇదే మనకు చివరి రాత్రి. గుడ్‌బై ఇండియా అంటూ పోస్టు పెట్టారు. ప్రమాదం తర్వాత వీరి పోస్టు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. 'మన దేశంపై ఎంతో ఇష్టం పెంచుకున్నారు. ఈ ప్రమాదం జరగడం ఎంతో బాధేస్తోంది' అంటూ నెటిజన్లు కామెంట్లు చేశారు. అహ్మదాబాద్‌లో చోటు- చేసుకున్న ఘోర విమాన ప్రమాదం పెను విషాదం నింపింది. 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్న ఈ విమానం ప్రమాదానికి గురి కావడంపై ప్రపంచ దేశాధినేతలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.

## ప్రమాదాలకు పక్షులు కూడా కారణం

అహ్మదాబాద్,జూన్12(ప్రజాజ్యోతి): విమాన ప్రమాదాలకుసాంకేతిక వైఫల్యాలకు తోడు అప్పుడప్పుడూ పక్షులు కూడా కొన్ని సందర్భాల్లో ప్రమాదకరంగా మారుతున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. తాజాగా అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాదంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. స్పష్టమైన కారణం తెలియనప్పటికీ.. పక్షులు ఢీకొట్టడం వల్ల విమానం నిర్దిష్ట వేగాన్ని అందుకోలేకపోయి ఉండవచ్చని నిపుణులు అనుమానిస్తున్నారు. దీని వల్ల ప్రమాదం సంభవించే అవకాశాలను తోసిపుచ్చలేమని చెబుతున్నారు. ఘటనను బట్టి చూస్తే అనేక పక్షులు ఢీకొట్టడంతో విమానం రెండు ఇంజిన్లు శక్తికి కోల్పోయి ఉండొచ్చని ప్రాథమికంగా కనిపిస్తోంది. టేకాఫ్ సరిగా కాలేదు. పైకి వెళ్లాల్సిన విమానం ఒక్కసారిగా కిందకు దిగినట్లు ఫుటేజీలో కనిపించింది. పైలట్ వెంటనే మేడే కాల్ ఇచ్చారు. ఇంజిన్ శక్తి కోల్పోవడం లేదా విమానం పైకి ఎగరలేకపోయిన సందర్భంలోనే ఇలా జరుగుతుంది. ఏదేమైనా కచ్చితమైన కారణం మాత్రం దర్యాప్తులోనే తేలుతుందని పేర్కొన్నారు. ప్రమాదానికి గురైన విమానం 11 ఏళ్ల కొత్తదన, అందుకే ప్రమాదానికి సాంకేతిక సమస్య కారణం కాకపోయి ఉండవచ్చని విమానయాన నిపుణులు పేర్కొన్నారు. ఎయిర్‌పోర్టు పక్కనే నివాస స్థలం కావడం, ఆ ప్రాంతంలో పక్షులు ఉండే అవకాశం ఉందన్నారు. అయితే, ప్రమాదానికి ఇది కూడా ఓ కారణం అయి ఉండే అవకాశం ఉన్నప్పటికీ.. అసలు వాస్తవాలన్నీ దర్యాప్తులోనే బయటపడతాయని అన్నారు. అంతర్జాతీయ పౌరవిమానయాన సంస్థ ప్రకారం విమానాలను పక్షి ఢీకొట్టే ఘటనల్లో 92శాతం అంతగా ప్రమాదం లేదని లేనప్పటికీ.. మిగతా 8శాతం మాత్రం తీవ్ర ముప్పుగా పరిణమిస్తున్నట్లు- అంచనా. ముఖ్యంగా ఇంజిన్‌లోకి పక్షులు కూరుకుపోయిన సందర్భాల్లో పరిస్థితులు అత్యంత భయంకరంగా ఉంటున్నాయి. మరికొన్ని పరిస్థితుల్లో పక్షులు లేదా రాబందుల వల్ల విమానాలు అత్యవసర ల్యాండింగ్‌లకు దారితీస్తున్నాయి. ఫ్లైట్ రాడార్24 డేటా ప్రకారం.. ప్రమాదానికి ముందు విమానం కేవలం 625 అడుగుల ఎత్తువరకే వెళ్లినట్లు- తెలుస్తోంది. అయితే, సుదూర ప్రయాణానికి వెళ్లే ఆ విమానంలో ఇంధనం కూడా భారీగానే ఉంటుంది. ప్రమాదానికి ముందు విమాన దృశ్యాలను చూస్తుంటే.. ఎత్తుకు వెళ్లేందుకు బదులుగా విమానం వేగంగా నేల వైపు దూసుకెళ్లింది. ఇలా భారీ పరిమాణం, బరువు ఉన్న విమానం ఆ ఎత్తులో సిగ్నల్ కోల్పోవడం అత్యంత ప్రమాదకరమేనని నిపుణులు చెబుతున్నారు. ప్రమాదం నేపథ్యంలో బోయింగ్ 787-8 డ్రీమ్ లైనర్ విమానాల భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. గతంలోనూ ఈ విమానాలు వివాదాల్లో కూరుకుపోయాయి. ఉత్పత్తి ప్రక్రియ.. నాణ్యతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గతంలో ఫ్యూజ్‌లేజ్ షిమ్మింగ్, స్కిన్ సర్ఫేసింగ్ సమస్యలపై పలువురు ఇంజినీర్లు ఆరోపణలు వ్యక్తం చేశారు. బోయింగ్ అక్రమాలకు పాల్పడుతోందంటూనే,.. విమానాల తయారీలో షార్ట్‌కట్స్ వైఫల్యాలపై హెచ్చరికలు జారీ చేశారు. ఈ క్రమంలో 2020లో అనేక బోయింగ్ 787 విమానాలను ఫ్యూజ్‌లేజ్ షిమ్మింగ్ స్కిన్ సర్ఫేసింగ్ సహా నాణ్యత నియంత్రణల సమస్యల కారణంగా గ్రౌండింగ్ చేశారు. బోయింగ్ ఇంజినీర్ సామ్ సలేహ్‌పూర్ 787, 777 రెండింటిలోనూ తయారీ షార్ట్‌కట్స్, తయారీ వైఫల్యాలపై హెచ్చరికలు చేశారు.

## వారసత్వ కట్టడాల సమీపంలో మెట్రోకు బ్రేక్

మొదటిపేజీ తరువాయి..

జారీ చేసింది. వారసత్వ కట్టడాలకు ప్రమాదం ఉందని హైకోర్టులో వ్యాజ్యం దాఖలైంది. దీనిపై విచారించిన ధర్మాసనం తాజా ఉత్తర్వులు జారీచేసింది. ఈ ప్రాంతంలో మెట్రో పనులపై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. వారసత్వ కట్టడాల పరిరక్షణపై ఎలాంటి అధ్యయనం లేకుండా వాటి సమీపంలో హైదరాబాద్ మెట్రో రైల్వే ప్రాజెక్ట్ రెండో దశలో భాగంగా కారిడార్-6 పనులు చేపట్టడాన్ని సవాలు చేస్తూ యాక్ట్ పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్..హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసింది. దీనిపై జస్టిస్ సుజయ్‌పాల్, జస్టిస్ యారా రేణుకలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. మెట్రో రెండో దశ పనుల కారణంగా వారసత్వ కట్టడాలైన చార్మినార్, ఫలక్‌నుమాతో పాటు- పలు కట్టడాల రక్షణకు ప్రమాదం పొంచి ఉందని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ మార్గంలో పురాణి హవేలి, దారుల్‌షిఫా మసీద్, మొగల్పూరా టూంబ్ తదితర నిర్మాణాలున్నాయన్నారు. పూర్తి వివరాలతో కౌంటరు దాఖలు చేయడానికి మూడు వారాల గడువు ఇవ్వాలని ప్రభుత్వం తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్ కోరారు. దీనికి అనుమతిస్తూ తదుపరి విచారణ వరకు చార్మినార్, ఫలక్‌నుమాల సమీపంలో మెట్రోకు సంబంధించిన ఎలాంటి పనులను చేపట్టరాదని ఆదేశాలు జారీ చేస్తూ విచారణను వాయిదా వేసింది .వారసత్వ కట్టడాలపై పడే ప్రభావంపై అధ్యయనం చేయకుండా పనులు చేపట్టడం చెల్లదన్నారు. హెరిటేజ్ రక్షణ నిపుణులు, పట్టణ ప్రణాళికా విభాగం నిపుణులు, పర్యావరణ నిపుణులతో పాటు కమ్యూనిటీ- నిపుణులతో కూడిన స్వతంత్ర కమిటీతో అధ్యయనం చేయించాలని కోరారు. తెలంగాణ వారసత్వ కట్టడాల రక్షణ చట్టంతో పాటు- కేంద్ర పురావస్తు శాఖ చట్టం నిబంధనల ప్రకారం అనుమతులు తీసుకున్నాకే పనులను కొనసాగించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. అప్పటివరకు చారిత్రక కట్టడాల సమీపంలో మెట్రో రైల్వే పనులను నిలిపి వేసేలా ఆదేశాలు జారీచేయాలని కోరారు.

## మృతుల కుటుంబాలకు కోటి పరిహారం

మొదటిపేజీ తరువాయి..

ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తామని వెల్లడించింది. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రుల వైద్య ఖర్చులన్నీ భరిస్తామని టాటా గ్రూప్ సంస్థ ఈ సందర్భంగా స్పష్టం చేసింది. బీజే మెడికల్ కాలేజ్ హాస్టల్ భవనాన్ని పునర్నిర్మిస్తామని వెల్లడించింది. ఈ మేరకు గురువారం టాటా గ్రూప్ ఎక్స్ వేదికగా స్పందించింది. మరోవైపు ఈ ప్రమాద



ఘటన నుంచి ఒకరు ప్రాణాలతో బయటపడ్డారని అహ్మదాబాద్ నగర పోలీస్ కమిషనర్ వెల్లడించారు. 11ఏ సీటు- ప్రయాణికుడు రమేశ్ బతికారన్నారు. ఈ ప్రమాదం నుంచి బయటపడిన రమేశ్ బిశ్వాస్‌కు ఆసుపత్రిలో చికిత్స జరుగుతోందని వివరించారు. ఈ ప్రమాద మృతుల సంఖ్యపై ఇప్పడే తామేమీ చెప్పలేమన్నారు. నివాస ప్రాంతంలో విమానం కూలినందున మృతుల సంఖ్య ఎక్కువే ఉండ వచ్చని అహ్మదాబాద్ నగర పోలీస్ కమిషనర్ అభిప్రాయపడ్డారు. జూన్ 12వ తేదీ మధ్యాహ్నం 1.39 గంటలకు అహ్మదాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి లండన్‌కు ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయింది. ఆ కొన్ని నిమిషాలకే ఆ విమానం కుప్పకూలింది. ఈ ఘటనలో 241 మంది మరణించారు. వీరిలో 229 మంది ప్రయాణికులు, 12 మంది విమాన సిబ్బంది ఉన్నారు. న్యూఢిల్లీ నుంచి వయా అహ్మదాబాద్ మీదగా లండన్‌కు ఈ విమానం వెళ్తోంది. మరోవైపు ఈ ఘటనపై సమగ్ర విచారణ జరుపుతామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఈ ఘటన జరిగిన వెంటనే కేంద్ర మంత్రులు అమిత్ షా, రామ్మోహన్ నాయుడులు వేర్వేరుగా అహ్మదాబాద్‌కు చేరుకుని ఉన్నతాధికారులతో పరిస్థితిని సమీక్షించారు.

**LOST OF DOCUMENT**

I, **Pasupula Babu** S/o Pasupula Narasimha, aged 31 yrs, Occu: coolie, R/o H.No. 27-392/7B, Gandhi Nagar, Wanaparthy Town & Dist, solemnly on oath and affirmation declare as under:
That Iam the owner of the Plot link document No. 14915/2019 has been lost by me while Travellng from home to Wanaparthy new bus stand, said document lost by me, and inspite of my best efforts, Iam unable to trace it, and it is lost beyond my recovery.
If anyone found kindly contact me on: **+91 75699 8547**

**డాక్యుమెంట్ పోయినది**

నేను, **పసుపుల బాబు** తండ్రి పసుపుల నరసింహ, వయస్సు 31 సంవత్సరాలు, వృత్తి:కూలీ, నివాసం ఇంటి నంబర్ 27-392/7B, గాంధీ నగర్, వనపర్తి టౌన్ & జిల్లా, నేను ప్లాట్ లింక్ డాక్యుమెంట్ నంబర్ 14915/2019 యజమానిని, ఇంటి నుండి వనపర్తి కొత్త బస్ స్టాండ్‌కు ప్రయాణిస్తున్నప్పుడు ఆ డాక్యుమెంట్‌ను పోగొట్టుకున్నాను, మరియు నేను ఎంత ప్రయత్నించినా, దానిని కనుగొనలేక పోయాను మరియు అది దొరకకుండా పోయింది.

ఎవరైనా దొరికితే దయచేసి నన్ను ఈ నంబర్‌లో సంప్రదించండి:

**+91 75699 8547**

# రైతు భరోసాపై ఆశలు

## పెట్టుబడి సాయం కోసం రైతుల ఎదురు చూపులు



బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి జూన్ 12 : రైతు భరోసా పై రైతులు ఎదురుచూపులు రోహిణి కార్తితో రైతులు వానకాలం సాగు పనులు మొదలుపెట్టారు దుక్కులు దున్ని సాగుకు భూములు సిద్ధం చేసుకుని ఎరువులు విత్తనాలు సమకూర్చుకుంటున్నారు. ఎన్నో ఆశలతో పునాస సాగుకు సిద్ధమైన రైతులకు ఈసారి నైరుతి కూడా ముందే ఆశలను పెంచింది రోహిణితో వర్షాలు మొదలయ్యాయి కానీ ప్రభుత్వం పెట్టుబడి సాయం మాత్రం ప్రతిసారి ఆలస్యంగానే అందిస్తోంది యాసంగిలో ప్రభుత్వం ఎకరం రెండు ఎకరాలు ఇలా విడతల వారీగా డబ్బులు అందించింది ఈసారి ఒక్కసారి రైతులకు ఇవ్వాలని నిర్ణయించడంతో రైతుల కొంత ఊరట గా కలుగుతున్న డబ్బులు జమ అయిన తర్వాత మంచి రోజు చూసి విడుదల చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది మంచి రోజు ఎప్పుడు వస్తుందని రైతులు ఎదురుచూస్తు న్నారు. గత ప్రభుత్వం ఎకరానికి రూపాయలు 5000 రైతుబంధు పేరుతో అందించారు ప్రస్తుతం ముగిసిన యాసంగి సీజన్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరానికి రూపాయలు 6000 అందించింది ఎన్నికల్లో రెండు సీజన్లో కలిపి రూపాయలు 15000 రైతు ఖాతాలో జమ చేస్తామని హామీ ఇచ్చారు కానీ ఎకరానికి రూపాయలు వెయ్యి మాత్రమే పెంచి అందించారు 5 ఎకరాల వరకు మాత్రమే పంట పెట్టుబడి సాయం అందించారు దీంతో మిగతా వారిలో నిరాశ మిగిలింది ఇప్పటికీ యాసంగిలో పూర్తి స్థాయిలో రైతు భరోసా ఇవ్వలేదని విమర్శలు ఉన్నాయి ఈసారి వానాకాలం సీజన్లో మళ్ళీ ఎకరానికి రూపాయలు 6000 మాత్రమే జమ చేస్తారని భావిస్తున్నారు పెట్టుబడి సాయం లేక మళ్ళీ రైతులు గత్యంతరం లేక వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు రైతులకు మే మొదటి వారంలో పెట్టుబడి సాయం అందిస్తే ఎంతో ఉపయోగకరంగా ఉండేదని. రైతులు వ్యాపారుల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండదని.రైతులు కోరుతున్నారు.

# ఎరువుల కొరతతో ఇబ్బంది పడుతున్న రైతులు

## – పట్టించుకోని అధికారులు



బజార్ హత్నూర్, ప్రజాజ్యోతి జూన్ 12 : బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని రైతులు ఎరువుల కొరతతో తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. ఒకపక్క వానా కాలం సీజన్లో విత్తనాలు వేయడం ప్రారంభం కావడంతో అవసరమైన ఎరువుల కోసం రైతులు దుకాణాల చుట్టూ తిరుగుతూ.యూరియా. డి ఏ పి.మందుల కోసం పాకులాడుతున్నారు. మండలంలో యూరియా. డి ఏ పి. కొరత తీవ్రంగా ఉండడంతో గురువారం ఉదయం 6 గంటల నుంచి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద రైతులు పెద్ద సంఖ్యలో ఎరువుల కోసం పడిగాపులు కాశారు రానున్న రోజుల్లో ఎరువుల కొరత ఎక్కువగా ఉంటుందన్న ప్రచారంతో ఇప్పటినుంచి రైతులు ఎరువులు తీసుకొని పెట్టుకుందాం అంటే ముందు నుంచే అంతంత మాత్రాన ఎరువులు మండలానికి రావడంతో నాన్న ఇబ్బందులు పడుతున్నారు ప్రభుత్వ అధికారుల్లారా నాయకుల్లారా అన్నదాతల గురించి ఆలోచించండి.

# నిర్మల్ జిల్లా వ్యాప్తంగా నేరగాళ్ల విషయంలో సరికొత్త టెక్నాలజీ





## – 12 పోలీస్ స్టేషన్లకు అంబిస్ పరికరాల పంపిణీ
## – ఎస్పీ జానకి షర్మిల వెల్లడి

నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్12 (ప్రజా జ్యోతి) : కంప్యూటర్ యుగంలో ప్రస్తుత టెక్నాలజీ ఉపయోగంతో నేరగాళ్లు తెలివి మీరుతున్నారు, దర్యాప్తు అధికారులకు చిక్కకుండా ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నార నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల అన్నారు. గతంలో వేలి ముద్రల ఆధారంగానే నేర దర్యాప్తు చేసేవారని ఇప్పుడు అందుబాటులోకి వచ్చిన అత్యాధునిక అంబిస్ టెక్నాలజీతో కాలి ముద్రలు, ఐరిస్, ముఖ కవళికలు, ఎత్తు, బరువు చేతి రాత, ఇలా ప్రతి విషయాన్ని నమోదు చేయవచ్చని తెలిపారు. జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం లో జిల్లా వ్యాప్తంగా మొత్తం12 పోలీసు స్టేషన్లకు ఈ అంబిస్ పరికరాలను గురువారం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ గతంలో అఫిజ్ టెక్నాలజీ ఉపయోగించి లైవ్ స్కానర్ ద్వారా నేరగాళ్ల వేలిముద్రలు,అర చేతి ముద్రలు మాత్రమే తీసుకునేవాళ్ళం, కానీ ఇప్పటి నుండి అత్యాధునిక టెక్నాలజీ అయిన అంబిస్‌ను ఉపయోగించడం జరుగుతుంది. ఈ అంబిస్ టెక్నాలజీలో డెల్ ఆప్టిప్లెక్స్ ఆల్ ఇన్ వన్ 7420(సిస్టమ్), ఐరిస్ స్కానర్ బి.ఎమ్-20(కళ్ళ స్కానర్),ఎప్సన్ వి 39 స్కానర్(పాద ముద్రల స్కానర్ )లాజిటెక్ సి 270 వెబ్ క్యామ్(నేరస్థుల ఫోటోలను నిక్షిప్తం చేసే పరికరం),హెల్త్ సెన్స్ బిఎస్ 161 (ఎలక్ట్రానిక్ వెయ్యింగ్ మెషిన్), ఎమ్.ఎస్.సి.డి(చెకింగ్ పరికరం)పాపిలోన్ పామ్ లైవ్ స్కానర్ పరికరాలను జిల్లా ఎస్పీ జి.జానకి షర్మిల పంపిణీ చేశారు. ఈ టెక్నాలజీని ఉపయోగించడం ద్వారా నేరగాళ్ళ యొక్క పూర్తి సమాచారం అనగా ముఖ కవళికలు, ఐరిస్ (కళ్లు),ఎత్తు,బరువు, మరియు పాదముద్రల ను తీసుకొని డేటాబేస్ సర్వర్ లో నిక్షిప్తం చేయడం జరుగుతుంది, తద్వారా ఆ నేరగాళ్లు మళ్ళీ ఎప్పుడైన నేరం చేసి పట్టుబడినప్పుడు ఈ అంబిస్ టెక్నాలజీ ఉపయోగించి, నేరగాళ్లను చాలా సులభంగా గుర్తిస్తామని పేర్కొన్నారు. ఫింగర్ ప్రింట్ లైవ్ స్కానర్ మరియు ఎం.ఎస్.సి.డి పాపిలోన్ డివైస్ ట్రైనింగ్ ను సద్వినియోగం చేసుకోవాలని, ఈ డివైస్ ల వినియోగం గురించి ఎలాంటి సందేహాలున్న ఫింగర్ ప్రింట్ ఇంచార్జి ఏ.ఎస్ఐ కిరణ్ తో నివృత్తి చేసుకోవాలని అన్నారు. సిబ్బంది ప్రతి ఒక్కరూ ఈ ఫింగర్ ప్రింట్ లైవ్ స్కానర్ ఎం.ఎస్.సి.డి పాపిలోన్ డివైస్ ల పై నైపుణ్యత కలిగి తమ,తమ పోలీసు స్టేషన్ లలో నమోదు అవుతున్న వివిధ రకాల నేరాలు,సస్పెక్ట్ చెక్ పింగర్ ప్రింట్స్ సేకరించి, కేసుల చేదనకు కృషి చేయాలని సిబ్బంది కి సూచించారు.

ప్రతి ఒక్కరు తమ విధులలో పూర్తి సాంకేతిక పరిజ్ఞానం తో నిబద్ధతితో పని చేయాలని, తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని అన్నారు. తమ తమ విధుల పట్ల శ్రద్ధవహించి, పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ జానకి సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అడిషనల్ ఎస్పీ(అడ్మిన్)ఉపేందర్ రెడ్డి,నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ ఇన్స్పెక్టర్ లు నైలు,ప్రవీణ్ కుమార్, క్రిష్ణ,డి.ఎస్.బి ఇన్స్పెక్టర్ సమ్మయ్య, ఆర్ఐలు రాం నిరంజన్ రావ్ (అడ్మిన్), శేఖర్, రామక్రిష్ణ, ఎస్ఐ లు, ఆర్ఎస్సైలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం





బజార్ హత్నూర్ ప్రజాజ్యోతి జూన్ 12 : బజార్ హత్నూర్ మండలంలోని దిగ్నూర్ గ్రామంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం లో భాగంగా బుధ వారం అంగన్వాడీ కేంద్రంలో మొదటిసారిగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెనూలో ఎగ్ బిర్యాని పెట్టడం జరిగిందని అంగన్వాడి టీచర్ ఏ.చంద్రకళ తెలిపారు. మరియు పిల్లల్ని అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని కోరారుఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, తల్లులు పిల్లలు ఆయమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

# మస్కాపూర్ సందర్శించిన ఖానాపూర్ మండల స్పెషల్ ఆఫీసర్ డిపిఓ జీవరత్నం





ఖానాపూర్ జూన్ 12 (ప్రజాజ్యోతి) : ఖానాపూర్ మండల స్పెషల్ ఆఫీసర్ నిర్మల్ జిల్లా డిపిఓ జీవరత్నం మండల కేంద్రంతో పాటు మస్కాపురం గ్రామ పంచాయతీని సందర్శించారు ఈ సందర్భంగా పంచాయతీ భవనంలో పారిశు ద్ధ పనులను సమీక్షించి పంచాయతీ ఆవరణలతో పాటు అక్కడ గల కస్తూరిబా బాలికల పాఠశాలలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు అనంతరం ప్రభుత్వ హైస్కూల్ను సందర్శించి పాఠశాలలు ప్రారంభం దృశ్య పరిసరాలను ఉపాధ్యాయులను విద్యార్థులను కలిశారు వసతులపై ఆరా తీశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునీత ఎంపీ ఓ రత్నాకర్ రావు పంచాయతీ కార్యదర్శి కల్పన పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధికంగా కురుస్తాయి వర్షాలు.. అధికారులు అప్రమత్తంగా ఉండాలి







## వర్షాకాలం వరద నష్ట నివారణపై కలెక్టర్లకు మంత్రి పొంగులేటి సూచనలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 12, (ప్రజాజ్యోతి) : రాష్ట్రంలో వర్షాకాలం నేపథ్యంలో వరదల కారణంగా జరిగే నష్టాన్ని నివారించేందుకు అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. గురువారం హైదరాబాద్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో కృష్ణ, గోదావరి నదుల పరివాహక జిల్లాల కలెక్టర్లతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఈసారి సాధారణం కంటే అధిక వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించిందని, అందుకే అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అన్ని శాఖల సమన్వయంతో వరదల వల్ల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. గతంలో వరదలతో నష్టం జరిగిన ప్రాంతాల్లో ముందే రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. భారీ వర్షాలు, వరదల వల్ల తలెత్తే ఏమైనా సమస్యలు, నివేదికలను తక్షణమే ప్రభుత్వానికి అందజేయాలన్నారు. సమావేశంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో గతంలో సంభవించిన వరదలపై అధ్యయనం చేసి ఇప్పటికే సంబంధిత శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహించామని, ఎలాంటి అపాయాలు లేకుండా ముందస్తుగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఆయా జిల్లాల కలెక్టర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పుష్పగుచ్చాలిచ్చి విద్యార్థులను ఆహ్వానించిన బాలికల హైస్కూల్ ఉపాధ్యాయ బృందం

## – బడులు పునర్ ప్రారంభం – భారీగా నూతన ప్రైవేట్ స్కూల్స్



ఖానాపూర్ జూన్ 12 (ప్రజాజ్యోతి) : ఖానాపూర్ నియోజకవర్గం లోని పలు ప్రభుత్వ పాఠశాలలు గురువారం పునర్ ప్రారంభమయ్యాయి ఈ సందర్భంగా మండల కేంద్రంలో గల బాలికల హై స్కూల్ లో నూతన విద్యార్థులతో పాటు పాత విద్యార్థులకు పాఠశాలలోకి ఆహ్వానించారు ప్రభుత్వ పాఠశాలల్లో జిల్లావ్యాప్తంగా ఖానాపూర్ హై స్కూల్ బాలికలు అధిక మార్కులతో తమ సత్తా చాటారు పలు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను భాజా భజంత్రీలతో ఘనంగా పునర్ ప్రారంభించి ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసించాలని గత వారం పాటు బడిబాట కార్యక్రమాలను నిర్వహించారు ఇదిలా ఉండగా నియోజకవర్గంలో భారీగా ప్రైవేట్ పాఠశాలలు కొత్తగా ప్రారంభించగా ఇందులో ఒక ఖానాపూర్ పట్టణంలోనే రక్ష గురుకుల్ షాహిన్ వాసవి పాఠశాలలు గురువారం ప్రారంభించారు.

# వర్షాకాలంలో నాలాల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి

## – నిర్మల్ పట్టణంలో అదనపు కలెక్టర్ విస్తృత పర్యటన









నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 12, (ప్రజాజ్యోతి) : వర్షాకాలం ముందు నాలాల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన నిర్మల్ పట్టణంలోని జౌలీ నాళ, చైన్ గేట్ నాళ, దివ్యనగర్ పార్క్, రాంజీ గోండు విగ్రహ పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వరద నీటి ప్రవాహానికి అంతరాయం కలగకుండా నాళాల్లో పేరుకుపోయిన చెత్త, మట్టిని తొలగించాలని సూచించారు. ప్రజలు నాళాల్లో చెత్త వేయకుండా ఉండేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ప్రతి వర్షాకాలానికి ముందు నాళాల శుభ్రతను క్రమం తప్పకుండా నిర్వహిస్తే, వరదల సమస్య తలెత్తదని చెప్పారు. పట్టణంలోని పార్కులను శుభ్రంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, పార్కులకు వచ్చే ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, అధికారులు హరి భువన్, దేవదాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఉమేష్ సేవలు వెలకట్టలేనివి

## – ఉమేష్ అంటేనే నిస్వార్థ సేవలు – ఉదార మనస్తత్వం
## – ఉమేష్ సేవలలో ఎవరూ లేరు సాటి ఆయనకు పోటీ – బోథ్, మత్స్యకారులు






బోథ్, జూన్ 12 (ప్రజాజ్యోతి) : బోథ్ సినిమా టాకీస్ వద్ద మత్స్యకారుల చేపల మార్కెట్ పరిసరాలు బురదమయంగా మారడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో సమస్య ను, ఉమేష్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన సామాజిక సేవకుడు కార్యకర్త చట్ల ఉమేష్ ఎర్ర మొరం పోయించి చదును చేపించారు. చేపల మార్కెట్ పరిసరాలను తన సొంత డబ్బులతో శుభ్రం చేయించి, మత్స్యకారుల అభిమానాన్ని చూరగొన్నారు. ఈ సందర్భంగా మత్స్యకారులు మాట్లాడుతూ చేపలను అమ్ముకోవడానికి వీలుగా ఎర్ర మొరం పోయించి జేసీబీ తో చదును చేయించిన ఆయన ఉదార మనసుకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని పేర్కొన్నారు.బోథ్ పట్టణ ప్రాంతంలో ఆయన నిస్వార్థ సేవలకు నిరాజనం పలికారు. అలాగే మీ సేవలు పట్టణ ప్రజలు ఎప్పటికీ మరువలేరని అభినందనలతో హర్షం వ్యక్తం చేశారు.

# లింగాపూర్లో వాసవి క్లబ్ కార్యవర్గం ఏర్పాటు

## – వాసవి క్లబ్ వైస్ గవర్నర్ మహాజన్ జితేందర్ గుప్తా వెల్లడి



ఖానాపూర్ జూన్ 12 (ప్రజాజ్యోతి) : ఖానాపూర్ నియోజకవర్గం లోని కడెం మండలం లింగాపూర్ గ్రామంలో వాసవి క్లబ్ నూతనంగా ఏర్పాటు చేసినట్లు వాసవి క్లబ్ వైస్ గవర్నర్ మహాజన్ జితేందర్గుప్తా తెలిపారు. నూతన వాసవి క్లబ్ కార్యవర్గాన్ని ఎన్నుకొని ప్రకటించారు. లింగాపూర్ వాసవి క్లబ్ అధ్యక్షుడిగా కటకం రవీందర్, ఉపాధ్యక్షుడిగా కూరగాయల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా బిగాలా చంద్రశేఖర్, కోశాధికారిగా నీలి అరవిందు, సభ్యులుగా శ్రీహరి ,జగన్ తో పాటు మరో 10 మంది సభ్యులను ఎన్నుకున్నట్లు మహాజన్ జితేందర్ తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వాసవి క్లబ్ కార్యవర్గాలను ఏర్పాటు చేసుకొని సేవా కార్యక్రమాలను చేయాలని ఆయన పిలుపునిచ్చారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సేవ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ ఎలి మెల మనోజ్ కుమార్, రీజినల్ చైర్పర్సన్ కొత్త సునీల్ తో పాటు లింగాపూర్ ఆర్య వైశ్య లు తదితరులు పాల్గొన్నారు.

# పండగల పాఠశాలల పునః ప్రారంభం

## ఆకట్టుకునేలా పాఠశాలల అలంకరణ













నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 12, (ప్రజాజ్యోతి) : ఈ విద్యా సంవత్సరం గురువారం పాఠశాలల పునః ప్రారంభం పండగ వాతావరణాన్ని తలపించింది. నిర్మల్ జిల్లాలోని ఆయా ప్రభుత్వ ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలు వినూత్న రీతిలో పాఠశాలలను అలంకరించి విద్యాసంవత్సరానికి స్వాగతం పలికారు. విద్యాశాఖ ఉన్నతాధికారుల సూచనలతో పాటు ఉపాధ్యాయుల్లో ఉన్న ఉత్సాహంతో ఆకట్టుకునేలా పాఠశాలలను అలంకరణ చేశారు.

రంగురంగుల ముగ్గులు వేసి విద్యార్థులకు ఆనందం కలిగేలా ఆవరణను రూపొందించారు.

మామడ మామడ మండలం కొరటికల్ పి ఎంశ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యా సంవత్సర ప్రారంభ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ హాజరై ఉపాధ్యాయులకు విద్యార్థులకు పలు సూచనలు చేశారు. మారుతున్న పోటీ ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థుల అభ్యసన సాగాలని అభిలాషించారు. విద్యార్థులకు అవసరమైన మౌలికవస్థలను కల్పిస్తూనే నాణ్యమైన విద్య అందేలా కృషి చేయాలని ఉపాధ్యాయులను కోరారు. ఉత్తమ ఫలితాల సాధనకు ప్రణాళికలను రూపొందించుకొని ముందుకు సాగాలని అన్నారు .ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని విద్యార్థులను ప్రోత్సహించేలా పలు విషయాలను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఏకరూప దుస్తులను నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారెడ్డి గ్రామ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జడ్జి రమాకాంత్‌ని కలిసిన కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్ కర్నూల్ :జూన్ 11 ప్రజా జ్యోతి నాగర్ కర్నూల్ జిల్లా జడ్జిగా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన జిల్లా న్యాయమూర్తి డి.రమాకాంత్ ను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.నాగర్ కర్నూల్ పట్టణంలోని జిల్లా న్యాయస్థానాల సముదాయ భవనంలోని జిల్లా జడ్జి ఛాంబర్లో ప్రధాన న్యాయమూర్తి రమాకాంత్ కు పూలమొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఇరువురు కొద్దిసేపు భేటీ అయ్యి జిల్లా స్థితిగతులపై చర్చించారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారం అందిస్తామని కలెక్టర్ అన్నారు.ఈ భేటీ ద్వారా జిల్లా పరిపాలనమరియు న్యాయవ్యవస్థ మధ్య



సమన్వయం సహకారంతో జిల్లా ప్రజలకు మరింత మెరుగైన న్యాయ సేవలు అందించేలా కృషి జరగాలని ఈ సందర్భంగా ఇరువురు అభిప్రాయపడ్డారు.

## ఆర్టీసీ బస్ సర్వీస్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్







దేవరకద్ర జూన్ 12 ప్రజా జ్యోతి చిన్న చింతకుంట మండల పరిధిలోని దమగ్నాపూర్ గ్రామంలో గురువారం (హైదరాబాద్ టూ ఆత్మకూరు) వయా (వడ్డేమాన్) దమగ్నాపూర్, సీతారాం పేట్ గ్రామాల మధ్య బస్ సర్వీస్ ను ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. ఎన్నో



సంవత్సరాల నుంచి ఈ గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని దాని దృష్టిలో పెట్టుకొని ఈ గ్రామానికి బస్సు కల్పించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

దేవరకద్ర జూన్ 12 ప్రజా జ్యోతి దేవరకద్ర మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఊర్మిళ గురువారము ప్రజా జ్యోతి న్యూస్ కు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు ఆంగ్ల మధ్య మలో



అనుభవంతో ఉన్న అధ్యాపకులతో బోధన అందించడం జరుగుతుందని ఆమె చెప్పారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశం కోసము పదో తరగతి మెమో బోనఫైడ్ ఆదాయము కుల పత్రాలు ఆధార్ రేషన్ కార్డు ఫోటోలు కళాశాలలో అందించాలని ఆమె కోరారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## విద్యార్థులకు యూనిఫారాలు పాఠ్య పుస్తకాలు పంపిణీ









దేవరకద్ర జూన్ 12 ప్రజా జ్యోతి కౌకుంట్ల మండల పరిధిలోని ఇస్రంపల్లి గ్రామంలో ప్రధానోపాధ్యాయులు బాలయ్య అధ్యర్యంలో గురువారం పాఠశాల పున ప్రారంభం కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు మరియు యూనిఫామ్ లు, పంపిణి చేయడం జరిగింది, ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా కౌకుంట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాదిరెడ్డి రాఘవేందర్ రెడ్డి , పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు మరియు యూనిఫామ్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గొల్ల కృష్ణయ్య ఉపాధ్యాయల బృందం పాఠశాల చైర్మన్ జ్యోతమ్మ , బుక్ కీపర్ రేష్మ బేగ, కుర్వ కృష్ణయ్య, బోయ కురుమన్న, కావాలి విజయ్, కుర్వ చంద్రయ్య,వాకిటి కృష్ణయ్య, ఉపాధ్యాయులు తిప్పారెడ్డి,మరియు గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గుండుమాల్ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల సంరక్షణ గురించి వినతి



గత 15 సంవత్సరాల నుండి గుండుమాల్ గ్రామం లో మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల విజయవంతంగా నిర్వహించడం జరుగుతుంది.ఈ మోడల్ స్కూల్ కళాశాల స్థాపనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఉన్న అనుబంధమే కారణం. ఈ మోడల్ స్కూల్ కళాశాల లో చదివిన విద్యార్థులు గొప్ప గొప్ప స్థాయిలో ఉన్నారు.

గుండుమాల్ ప్రతినిధి 12జూన్ 2025(ప్రజా జ్యోతి ). గుండుమాల్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల నేటి నుంచి ప్రారంభం కానున్న సందర్భంగా మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల లో చేరే నూతన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ... ప్రిన్సిపాల్ గారికి విన్నవించు విన్నపం న్నారు.కాకపోతే ఈ మోడల్ స్కూల్ కళాశాల కొనసాగింపుకు రకరకాల సమస్యలు ఎదురవు తున్నాయి.విద్యార్థులు చెడుదారి పట్టకుండా,మోడల్ స్కూల్ కళాశాల పరిసరాలలో ఉండే దుకాణాలలో దూమపానా, మద్యపానాల పై నిఘా ఉంచాలని ప్రత్యేక వినతి.

## ఫిట్నెస్‌లేని ప్రైవేట్ స్కూల్ బస్సులను సీజ్ చేయాలి

**- జోగులాంబ గద్వాల జిల్లా రవాణా శాఖ అధికారి టి వెంకటేశ్వరరావుకు**

**వినతిపత్రం అందజేసిన పివై ల్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బీరెల్లి దానయ్య, పి హరీష్**



జూన్ 12 గద్వాల (ప్రజా జ్యోతి) ఈ సందర్భంగావారుమాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు స్కూల్ బస్సులకు ఫిట్నెస్ సర్టిఫికెట్ జారీ చేయొద్దని వారన్నారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి సంవత్సరం మే నెల లోగా స్కూల్ బస్సులకు ఫిట్ నెస్ చేయించాల్సి ఉండగా స్కూల్స్ యాజమాన్యం గడువు దాటినప్పటికి పూర్తిస్థాయిలో బస్సులకు సామర్థ్య ఫిట్నెస్ పరీక్షలు చేయించని పరిస్థితి నేడు జిల్లాలో కనిపిస్తుందని అన్నారు. కావున ఫిట్నెస్ లేని బస్సు లకు ఫిట్నెస్ సర్టిఫికెట్ జరిచేయవద్దని కోరుతూ ప్రగతిశీల విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా రవాణా శాఖ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. స్కూల్ బస్ లలో ఫైర్ సేఫ్టీ, ఫస్ట్ ఎయిడ్ కిట్స్, మిడిల్ రాడ్స్, విండోస్ దగ్గర సైడులకు జాలి లేకుండానే పాత బస్ లకు కొత్త రంగులు అద్ది ఫిట్నెస్ తేవడం కోసం విద్యాసంస్థల యాజమాన్యం విద్యార్థి, తల్లితండ్రులను, అధికారులను మభ్యపెడుతున్నారాని వారి పై వారు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఫిట్ నెస్ లేని బస్సుల్లో సీట్ల పరిమితి మించి రోజూ వందల మంది విద్యార్థులను తరలిస్తు విద్యార్థుల జీవితలతో చెలగాటం ఆడుతున్నారు అని వారన్నారు, చాలీచాలని జీతాలు ఇస్తూ లైసెన్సులు లేని డ్రైవర్లను నియమించి విద్యార్థులను ఎక్కించడానికి దింపడానికి క్లీనర్లను నియమించకుండా ప్రైవేట్ స్కూల్ ల బస్సులతో ఎంతోమంది విద్యార్థులు ప్రాణాలు పోయాయని ప్రైవేట్ స్కూల్ బస్సుల యాజమాన్యం పై వారి ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లాలో కొన్ని బడా ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం ఫిట్నెస్ లేని స్కూల్ బస్సుల నడుపుతూ విద్యార్థి తల్లిదండ్రుల దగ్గర నుండి కిలోమీటర్ల పేరుతో 30వేల నుండి 50వేల రూపాయల వరకు ఫీజులు వసూళ్లకు పాల్పడుతున్నా కూడా జిల్లా విద్యా శాఖ మరియు రవాణా శాఖ అధికారులు పట్టించు కోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఫిట్నెస్ లేని ప్రైవేట్ స్కూల్స్ బస్సులను సీజ్ చేసి స్కూల్ యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం

## డబ్బులు అడిగితే తాటాతీస్తాం: ఎమ్మెల్యే జిఎంఆర్





దేవరకద్ర జూన్ 12 ప్రజా జ్యోతి గ్రామాలలో లబ్ధిదారుల నుంచి పార్టీ కార్యకర్తలు గానీ నాయకులు గానీ అధికారులు కానీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం డబ్బులు అదుగుతే తాటా తీస్తామని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి హెచ్చరించారు. గురువారము దేవరకద్ర మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో వివిధ గ్రామాల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను ఎమ్మెల్యే అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యమని ఆయన అన్నారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో మోసం చేసిందన్నారు, గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో దేవరకద్ర మండల కేంద్రంలో ఒక డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఈ సంవత్సరం నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేసిందని, ఈ ఇండ్ల నిర్మాణాలు పూర్తయిన వెంటనే అదనంగా 1000 ఇండ్లు మంజూరు అవుతాయని పేర్కొన్నారు, ఇల్లు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ఆయన తెలిపారు.మొదటి విడతలో ఇల్లు మంజూరైన వారు తక్షణమే తమ ఇండ్ల నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసుకోవాలన్నారు. నిర్మాణ దశలను బట్టి సకాలంలో బిల్లులు వచ్చేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందజేస్తుందన్నారు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరై, ఇంటి నిర్మాణానికి డబ్బులు లేని నిరుపేదలకు మహిళా సంఘాల నుంచి లక్ష రూపాయల రుణం ఇస్తున్నట్టు, ఈ అవకాశాన్ని నిరుపేదలు వినియోగించుకోవాలని ఆయన కోరారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ప్రభుత్వము భూ భారతి చట్టాన్ని తీసుకొని రావడం జరిగింది అని ఆయన అన్నారు. భూ భారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రైతులకు రుణమాఫీ కూడా చేయడం జరిగిందని త్వరలోనే రైతుబంధు డబ్బులు కూడా అకౌంట్ లోకి పడతాయని ఆయన చెప్పారు. మహిళల అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో అహర్నిశలుగా కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజర్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంజల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సయ్యద్ ఫారుక్ అలీ, మార్కెట్ కమిటీ చైర్మన్ కథలయ్య, దేవస్థాన చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్ రెడ్డి కొండ శ్రీనివాస్ రెడ్డి కోన రాజశేఖర్ చంద్రమౌళి ప్రేమ్ కుమార్ జనార్దన్ గౌడ్ రాంపండు బీరప్ప రాము చంద్రశేఖర్ రెడ్డి రామాంజనేయులు బాలరాజు ఎంపీడీవో శ్రీనివాసరావు తహసిల్దార్ కృష్ణయ్య పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మక్తల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

**- ఆగిన లారీని వెనుక ఢీ కొట్టిన ప్రైవేట్ ట్రావెల్ వోల్వో బస్సు**

**8 మంది ప్రయాణికులకు తీవ్రగాయాలు రాయచూరు ఆసుపత్రికి తరలింపు**









మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 12 (ప్రజా జ్యోతి): ఆగి ఉన్న లారీని ప్రైవేటు ట్రావెల్ బస్సు ఢీకొనడంతో 19 మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలైన సంఘటన గురువారం తెల్లవారుజామున మక్తల్ మండలం బొందల్ కుంట గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. నారాయణపేట జిల్లా మక్తల్ మండలం బొందల్ కుంట గ్రామ స్టేజి సమీపంలో బొందల్ కుంట,జక్లేర్ గ్రామాల మధ్య 167 జాతీయ రహదారిపై తెల్లవారుజామున నాలుగు గంటల ప్రాంతంలో రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఏఆర్ 01 ఎస్ 6312 నెంబర్ గల ప్రైవేట్ శ్రీ దుర్గాంబ ట్రావెల్స్ వోల్వో బస్సు ఢీ కొట్టడం జరిగింది. కర్ణాటక రాష్ట్రం శివమొగ్గ నుండి హైదరాబాద్ కు 29 మంది ప్రయాణికులతో వెళు న్న ప్రైవేట్ శ్రీ దుర్గాంబ ట్రావెల్స్ వోల్వో బస్సు మక్తల్ మండలం బొందల్ కుంట గ్రామ స్టేజి దగ్గర ఘోర రోడ్డు ప్రమాదానికి గురి కావడంతో బస్సులో డ్రైవర్, క్లీనర్ తో పాటు ప్రయాణిస్తున్న 29 మంది ప్రయాణికులలో18 మందికి గాయాలు కాగా అటుగా వెళుతున్న బాటసారుల సమాచారంతో ఘటన స్థలానికి చేరుకున్న హైవే పెట్రోలింగ్ పోలీసులు అంబులెన్స్ లలో క్షతగాత్రులను మక్తల్ ఏరియా హాస్పిటల్ కు తరలించి చికిత్స అందించడం జరిగింది. అయితే రోడ్డు ప్రమాదంలో గాయాల పాలైన 18 మంది ప్రయాణికులలో పదిమందికి స్వల్ప గాయాలు కాగా 8 మందికి కాళ్లు చేతులు విరగడంతో పాటు వీపులో,తలకు తీవ్రగాయాలు కావడంతో మెరుగైన చికిత్స నిమిత్తం అంబులెన్స్ లలో రాయచూర్ ఆస్పత్రికి తరలించారు. బస్సు ఓవర్ స్పీడ్ తో పాటు డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ఇంతటి ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుందని స్థానికులు తెలిపారు.

### పెద్దలు పొలం బాట,

## పిల్లలు బడిబాట: మండల విద్యాధికారి జి సురేష్

మల్దకల్ జూన్12(ప్రజాజ్యోతి ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గురువారం జయశంకర్ బడిబాట 2025-26 షెడ్యూల్ లో భాగంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేయడమైనది.ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.సురేష్ తల్లిదండ్రులతో మాట్లాడుతూ,విద్యార్థిని విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాల్సిందిగా కోరారు.పెద్దలు పొలం బాట,పిల్లలు బడిబాట పట్టాలని కోరారు.ఆరు నుంచి 14 సంవత్సరాలు వయస్సు గల విద్యార్థులకు ఉచిత నిర్బంధ విద్య అమలు జరుగుతుంది కాబట్టి విద్యార్థులను బాల కార్మికులు గా మార్చకుండా





పాఠశాలకు క్రమం తప్పకుండా పంపాలని సూచించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరైనప్పుడే పాఠ్యాంశాలపై పట్టు సాధిస్తారని అదేవిధంగా పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే తల్లిదండ్రుల ఉపాధ్యాయులు సమావేశానికి హాజరు కావలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు హాజరైన విద్యార్థిని, విద్యార్థులకు నూతన పాఠ్య పుస్తకాలు,రెండు జతల యూనిఫార్మ్స్,తరగతి వారీగా ఫ్రీ నోట్ బుక్స్ అందజేయడమైనది.ఈ కార్యక్రమంలో ఏ ఏ పీసీ చైర్మన్ సుజాత, ఏపీఎం నరహరి,పాఠశాల ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాద ఘటన స్థలాన్ని

## పరిశీలించిన జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

- రోడ్డు ప్రమాదాల నివారణపై హైవే పెట్రోలింగ్ సిబ్బందికి ఎస్పీ పలు సూచనలు
- రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి ఎస్పీ యోగేష్ గౌతమ్






మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 12 (ప్రజా జ్యోతి): గురువారం మక్తల్ మండలం బొందల్ కుంట గ్రామ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాద సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పరిశీలించారు. నారాయణపేట జిల్లా మక్తల్ మండలం బొందల్ కుంట గ్రామ స్టేజి సమీపంలో బొందల్ కుంట,జక్లేర్ గ్రామాల మధ్య 167 జాతీయ రహదారిపై తెల్లవారుజామున నాలుగు గంటల ప్రాంతంలో రహదారిపై పక్కకు ఆగిన లారీని ఏఆర్ 01 ఎస్ 6312 నెంబర్ గల ప్రైవేటు శ్రీ దుర్గాంబ ట్రావెల్స్ వోల్వో బస్సు ఢీకొట్టడంతో 18 మందికి తీవ్ర గాయాలైన సంఘటనపై జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆరా తీశారు. అనంతరం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెల్లవారుజామున జరిగినటువంటి రోడ్డు ప్రమాదానికి గల కారణాలను మక్తల్ సీఐ రాంలాల్ రాథోడ్, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డిలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా హైవే పెట్రోలింగ్ నిర్వహిస్తున్నటువంటి పోలీసు సిబ్బందికి హైవే రోడ్డుపై రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూసుకోవాల్సిన జాగ్రత్తలపై, రహదారిపై వాహనాలు నిలపకుండా పార్కింగ్ ఉన్న ప్రాంతాలలో మాత్రమే వాహనాలు నిలిపేలా హైవే పెట్రోలింగ్ పోలీసులు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి ఎస్పీ పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మీడియాతో మాట్లాడుతూ తెల్లవారుజామున బొందల కుంట గ్రామ స్టేజ్ సమీపంలో జరిగినటువంటి రోడ్డు ప్రమాదం బస్సు డ్రైవర్ అజాగ్రత్త వల్ల ప్రమాదం జరిగిందని, లారీలో సాంకేతిక లోపం వల్ల 167 జాతీయ రహదారిపై నిలిపివేయడంతో కర్ణాటక రాష్ట్రం శివమొగ్గ నుండి హైదరాబాద్ కు 29 మంది ప్రయాణికులతో వెళ్తున్న ప్రైవేట్ శ్రీ దుర్గాంబ ట్రావెల్స్ వోల్వో బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఆగి ఉన్న లారీని వెనకనుండి ఢీకొట్టడంతో 18 మందికి గాయాలకు గురైనట్లు తెలిపారు. అయితే ప్రమాదం జరిగిన సమయం తెల్లవారుజాము కావడంతో బస్సులో ఉన్న ప్రయాణికులు నిద్రలో ఉండడం వల్ల ప్రయాణికులకు కాళ్లు, చేతులు విరగడంతో పాటు తలకు తీవ్ర గాయాలు కాగా నటన స్థలానికి చేరుకున్న హైవే పెట్రోల్ సిబ్బంది క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు 167 జాతీయ రహదారిపై తెలంగాణ కర్ణాటక సరిహద్దు ప్రాంతమైన క్రిష్ణా నుండి మరికల్ వరకు ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించడం కూడా జరుగుతుందని ఇకముందు కూడా ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. ఇట్టి ప్రమాద సంఘటన పరిశీలనలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తో పాటు మక్తల్ సీఐ రాంలాల్ రాథోడ్, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి పాల్గొన్నారు.

# ఆలస్యంగా వెలుగు చూసిన అక్రమార్కుల లీలలు..

- సందు చూసి గౌడ సంఘం భూమి మాయం..
- ఆదమరిచిన అధికారులు.. అందిన కాడికి దోచుకున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు..
- కానరాని హరితహారం కింద నాటిన ఈత, ఖర్జూర, తాటి మొక్కలు.
- భూభారతి కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటస్వామికి వినతి పత్రం అందించిన గ్రామస్తులు





**పర్వతగిరి, జూన్ 12 (ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన గౌడ సంఘం భూమి నాలుగు ఎకరాల ఒక గుంట మాయం అయినట్లు గ్రామంలో చర్చ మొదలైంది. "గీత కార్మిక సహకార సంఘం కల్లెడ" పేరు సర్వేనెంబర్: 529/%ఉ%/6లో మూడిఎకరాల ఒక గుంట పట్టాదారుడుగా సర్వేనెంబర్ 534/1/2 లో ఒక ఎకరం సాదబై నామ ఉండడం తో గత ప్రభుత్వం మొత్తం నాలుగు ఎకరాలలో మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్,వరంగల్ జిల్లా గత కలెక్టర్ ప్రశాంత్ జి పటేల్ పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ డీఈ సురేష్. పర్వతగిరి మాజీ ఎమ్మార్వో సత్యనారాయణ, పర్వతగిరి గత ఎంపీడీవో శంకరయ్య అప్పటి స్థానిక ఎంపీపీ, వైస్ఎంపీపీ మాజీ సర్పంచ్ చినపాక శ్రీనివాస్ లతో కలిసి ఎక్సైజ్ డిపార్ట్మెంట్ నియోజకవర్గ స్థాయి అధికారులు అప్పటి గౌడ సంఘం అధ్యక్షులు వడ్లకొండ మల్లయ్య ఆధ్వర్యంలో ఈత చెట్లు, ఖర్జూర చెట్లు, తాటి వనాలు పెద్ద ఎత్తున ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సారథ్యంలో లక్షల రూపాయలు వెచ్చించి మొక్కలను నాటారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన ఎక్సైజ్ అధికారులు వాటిని మరిచారు. ఇదే అదునుగా భావించిన వారు నాటిన మొక్కలను తొలగించి హద్దులు పెట్టి రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అమ్మారు.అదే తరహాలో2010లో అప్పటి ప్రభుత్వం ఎల్పీఎస్ కింద భూమిలేని నిరుపేద దళిత మహిళలకు 22 ఎకరాలు ప్రభుత్వం కొనుగోలు చేసి పంపిణీ చేసింది. ఇట్టి భూమిలోనే సుమారు నాలుగు ఎకరాలు నకిలీ దస్తావేజులు సృష్టించి అదే రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూదందా కొనసాగించారని ఓ మహిళ పేరుమీదకి పట్టా చేయించుకుని అట్టి భూమిని స్థానికులకు విక్రయించారని గ్రామానికి చెందిన ఎస్సీలు మహిళలు తక్కల్లపల్లి చంద్రమ్మ,దాసరి రేణుక, తక్కలపల్లి కొమరమ్మ, నక్క లక్ష్మణ్, తక్కలపల్లి రాజు, పసుల రవి, , నక్కరాజు, చినపాక బాబు, నక్క రాములు, వీరస్వామి, వెంకటయ్య తదితరులు బుధవారం నిర్వహించిన భూభారతి కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటస్వామికి వినతిపత్రం అందించారు. విచారణ నిర్వహించి సదరు భూమిని తిరిగి ఎస్సి నిరుపేద మహిళలకు అప్పగించాలని తహసిల్దార్ ను వారు కోరారు. అలాగే స్థానిక గౌడ సంఘానికి చెందిన భూమిని కూడా తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకొని గౌడ సంఘానికి అప్పగించాలని స్థానికులు కోరుతున్నారు.

# రైతులు విత్తనాలు పురుగుమందులు కొనేటప్పుడు రసీదు తప్పక తీసుకోవాలి..

**పంట మార్పిడి పాటించండి.. నేల ఆరోగ్యాన్ని కాపాడండి..**



**పర్వతగిరి, జూన్ 12 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో గురువారం రోజు గ్రామ పంచాయతీ ఆవరణలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా తక్కువ యూరియా వాడకం మీద అవగాహన కల్పించారు. తక్కువ యూరియా వాడకం అంటే ఉదాహరణకు వరి పంటలో కేవలం 100 కిలోలు యూరియా 50 కిలోల డిఏపి మరియు 25 కిలోల పోటాష్ వాడుకోవాలని సూచించారు. తద్వారా సాగు ఖర్చును తగ్గించుకొని నేల, నీరు, వాతావరణ కాలుష్యాన్ని తగ్గించుకోవచ్చు అని సూచించారు. అవసరం మేరకు రసాయనాలను వాడుకోవాలి అంటే ఎరువులు, గడ్డి మందులు, పురుగుమందులు, తెగులు మందులు, సిఫారసు మేరకు మాత్రమే వాడాలని, తద్వారా నేల, నీరు, వాతావరణ కాలుష్యమును తగ్గించుకోవచ్చు అని సూచించారు. రైతులు ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు, తెగులు మందులు కొనుగోలు చేసినప్పుడు తప్పక కొనుగోలు రసీదును తీసుకోవాలని తద్వారా పంటలకు ఏ సమయంలో అయినా నష్టం వాటిలినప్పుడు నష్టపరిహారాన్ని ఆ కంపెనీ నుంచి పొందడానికి అవకాశం ఎక్కువగా ఉంటుంది అని సూచించారు. అదేవిధంగా సాగునీటిని ఆదా చేయడం ద్వారా నీటి నిలువలను కాపాడాలని తద్వారా రాబోయే తరాలకు మంచి నీటి వనరులను మంచి చెరువులను మంచి నీటి సదుపాయాన్ని అవసరాలు నెరవేరే విధంగా ఉండాలని తెలియజేశారు. పంట మార్పిడి అవసరం గురించి తెలియజేశారు. ఈ వివిధ పంటలలో అధిక దిగుబడి సాధించడానికి పంట మార్పిడి ఏ రకంగా సహాయపడుతుంది, నేలసారం వృద్ధి అవుతుంది అని వివిధ పంటలలో ఉదాహరణగా సూచించారు. వరికి ముందు పచ్చి రొట్ట పంటలు వేసుకోవడం వరి తర్వాత పెసర్లు, బబ్బెర్లు,మినుములు గాని వేసుకోవడం ద్వారా పప్పు దినుసులు అవసరాలు నెరవేరుతుంది. ఈ పంటలను నేలలో కలియ దున్నడం ద్వారా నేలా ఆరోగ్యం మెరుగవుతుంది. సుస్థిర ఆదాయాన్ని పొందవచ్చు అని తెలియజేశారు. అదేవిధంగా చెట్లను పెంచడం వలన వాతావరణ, నేల, నీటి కాలుష్యాన్ని తగ్గించుకొని సుస్థిర ఆదాయాన్ని పొందడమే కాకుండా మంచి ఆరోగ్యాన్ని కలిగి ఉండడానికి అవకాశం ఎక్కువగా ఉంటుంది అని సూచించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్. సి. హెచ్. రాములు. డాక్టర్. పి.ప్రశాంత్,మండల వ్యవసాయ అధికారి ప్రశాంత్, వ్యవసాయ విస్తరణాధికారి బి. చందులల్, వ్యవసాయ విద్యార్థులు సంజీవని, గౌతమ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

- కార్పొరేటర్ గుండు చెందిన పూర్ణచందర్
- డివిజన్లోని ప్రభుత్వ పాఠశాలల్లో యూనిఫార్మ్, పాఠ్యపుస్తకాల పంపిణీ


**వరంగల్ సిటీ, జూన్ 12(ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్యను అందించడంతోపాటు యూనిఫార్మ్, పాఠ్యపుస్తకాలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నదని 42 వడివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ తెలిపారు. గురువారం డివిజన్‌లోని రంగశాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ఉర్సు సుభాష్ నగర్ లోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాల లలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వచ్చిన యూనిఫార్మ్ మరియు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ లను 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ ముఖ్య అతిథిగా విచ్చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మంచి నైపుణ్యత కలిగిన ఉపాధ్యాయులు



ఉంటారని వారు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులందరికీ ఉచితంగా స్కూలు యూనిఫార్మ్ లతోపాటు పాఠ్యపుస్తకాలు మరియు నోట్ బుక్స్ లను అందిస్తున్నదని అన్నారు. ఇవే కాకుండా విద్యార్థులందరికీ మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా అమలు చేస్తుందని తెలిపారు. కావున మన 42వ డివిజన్లోని తల్లిదండ్రులంతా కూడా వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించాలని గుండు చందన పూర్ణచందర్ కోరారు. ఈ కార్యక్రమంలో రంగశాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ కృష్ణారెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ బోయినపల్లి సూర్యకళ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఊటుకూరి అశోక్, పాఠశాల చైర్పర్సన్ కవిత, ఉరుసు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.పూసారాం, ఉపాధ్యాయులు ఆకుతోట శ్రీనివాస్, కే శ్రీనివాస్ రెడ్డి, కృష్ణమూర్తి, రాజకుమారి, ఉరుసు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నలిని లతోపాటు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ తోనే రాష్ట్ర అభివృద్ధి

- అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు
- ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ టిపిసిసి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి



**రాయపర్తి జూన్ 12 ప్రజాజ్యోతి :** పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశశ్విని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం రాయపర్తి మండలం,ఊకల్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారుల ఇండ్లకు గురువారం భూమి పూజ కార్యక్రమంలో స్థానిక నాయకులతో పాటు పాల్గొని టెంకాయ కొట్టి ప్రారంభించిన మాజీ టీపీసీసీ కార్యదర్శిబిల్లా సుధీర్ రెడ్డి. ఈ సందర్భంగా బిల్లా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇల్లు అందిస్తుందని మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అన్నారు, మొదటి విడతగా నియోజకవర్గ వ్యాప్తంగా 3,500 ఇండ్లు ప్రభుత్వం అందిస్తున్నట్టు తెలిపారు. రానున్న రోజుల్లో లబ్ధిదారులందరికీ ప్రభుత్వం ఇండ్లు అందిస్తుందని, ప్రభుత్వం ఏర్పడిన స్వల్పకాలంలోనే అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించింది అని తెలిపారు. ఈ కార్యక్రమము లోమండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వల్లపు కుమార్, మాజీ వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి నయీమ్, గ్రామ పార్టీ అధ్యక్షులు బూడిద రవి,మండల నాయకులు :- పాల శీను,డిజె శీను, నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల పునఃప్రారంభం

**వరంగల్ తూర్పు జూన్ 12 ప్రజాజ్యోతి :** వరంగల్ తూర్పు నియోజకవర్గం 35వ డివిజన్ శివనగర్ లోవేసవి సెలవుల అనంతరం తేదీ 12.06.2025 న పాఠశాలలు పునం ప్రారంభం సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల శివనగర్ వరంగల్ నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేంద్ర స్వామి అధ్యక్షతన స్థానిక 35 వ డివిజన్ కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్ చేతుల మీదుగా విద్యార్థులకు టెక్ట్స్ బుక్స్, నోట్ బుక్స్, యూనిఫామ్స్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యా వైద్యం కొరకు ప్రభుత్వం ఎక్కువ మొత్తంలో బడ్జెట్ కేటాయించి విద్య పైన ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తూ పాఠశాలలో చేరిన మొదటి రోజునే విద్యార్థులకు టెక్ట్స్ బుక్స్, నోట్ బుక్స్, యూనిఫార్మ్ అందించడం అనేది చరిత్రలో ఇదే మొదటిసారి అని గుర్తు చేయడం జరిగింది. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్నటువంటి అన్ని రకాల సౌకర్యాలను వినియోగించుకొని విద్యార్థులు ఒక మంచి భవిష్యత్తు కొరకు కష్టపడాలని సూచించడం జరిగింది. ప్రభుత్వ బడులలో పాఠాలు బోధించే ఉపాధ్యాయులు ఉన్నత విద్యావంతులై, పోటీ పరీక్షలలో నెగ్గిన నిష్ణాతులైన వాళ్లే బోధిస్తారని, విద్యార్థుల చదువు విషయంలో ఉపాధ్యాయులు బాధ్యతగా ఉంటారని తెలిపారు. తమ పిల్లల చదువు విషయంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులను పి టి యమ్ లాంటి సమావేశల్లో ఏమైనా సందేహాలు ఉంటే అడగవచ్చని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఇంగ్లీష్ మీడియం బోధిస్తున్నారని, ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉచిత నోట్ పుస్తకాలు, రెండు జతల యూనిఫాం, వారానికి మూడు



సార్లు కోడిగుడ్డుతో నాణ్యమైన మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలతో ఎ–ఐ టెక్నాలజీతో కూడిన కంప్యూటర్ విద్యను కూడా ప్రభుత్వం పేద విద్యార్థులకు అందిస్తున్నట్లు, అన్ని తరగతులకు ఐఎఫ్పి టివి ల ధ్వారా డిజిటల్ విద్య అందిస్తున్నారని, ఇలాంటి నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రభుత్వ బడులకు పిల్లలను పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు ఉంటారని మంచి నాణ్యమైనటువంటి విద్యానందిస్తారని కాబట్టి విద్యార్థులు అందరూ ప్రైవేట్ పాఠశాల కలర్స్‌కు మోసపోకుండా ప్రభుత్వ పాఠశాలలో చేరి మంచి నాణ్యమైన విద్యను అందుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏఏపిసి చైర్ పర్సన్ భాగ్యలక్ష్మి మరియు ఉపాధ్యాయ బృందం తిరుపతి, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, దేవరాజు, అంజయ్య, నరేందర్, రంగాచారి, సంపత్, ప్రకాష్, స్వప్న, కవిత, సుహాసిని, ధనలక్ష్మి, భవాని, జ్యోత్స్న కిరణ్మయి మరియు విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## ప్రతినెల అమావాస్య వీరభద్రుడికి విశేష అభిషేకం అమ్మవారికి చండీ హోమం



**భీమదేవరపల్లి, జూన్ 12 ప్రజాజ్యోతి :** తెలంగాణలో ప్రసిద్ధి చెందిన మండలంలోని శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం కొత్తకొండ నందు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచనల మేరకు హుస్నాబాద్ నియోజకవర్గ,రాష్ట్రం సుబిక్షం కోరకు లోకకళ్యాణార్థం ప్రతినెల అమావాస్య నందు వీరభద్రుడికి విశేష అభిషేకం, అమ్మవారికి చండీ హోమం నిర్వహించాలని సంకల్పించడం జరిగింద నీ దేవాలయ కార్యనిర్వాణాధికారి, అర్చకులు తెలిపారు. ఈ హోమం వలన విశేష కార్యసిద్ధి, సకల చరాచర జగత్తు సృష్టికి స్థితి లయకు మూల కారణమైన జగన్మాతను ఆరాధించడం అనాదిగా వస్తున్నది. ఆది తత్వాన్ని నేత్ర మూర్తిగా భావించి ప్రకృతి ఉపాసనే శ్రీవిద్య లలితా పారాయణం చండీ పారాయణం అని రెండు రకాలుగా ఆధ్యాత్మికవేత్తలు సూచించడం జరిగినది. పురాణాలలో కెల్లా మార్కండేయ పురాణంలో ఈ చండీ మహత్యాన్ని వర్ణించడం జరిగినది. విజయాలను వరించడంలో బ్రహ్మాది దేవతలు ఆమె వైభవాన్ని కీర్తించే శక్తివంతమైన మంత్రాల కదంబమే చండీ సప్తశతి. వీరభద్రుడికి విశేషంగా అమావాస్య రోజు అభిషేకం గావించి అమ్మవారికి చండీ హోమాన్ని నిర్వహించాలని సంకల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా ఆర్థిక సమస్యలు ఆరోగ్య సమస్యలు తొందరగా తొలుగును. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామివారి, అమ్మవార్ల కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

- రాజీయే రాజ మార్గము - వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**భీమదేవరపల్లి జూన్ 12 ప్రజాజ్యోతి :** ఈ నెల 14న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ముల్కనూర్ ఎస్సై సాయిబాబు వంగరఎస్సై దివ్య తెలిపారు. ఈ నెల 14న జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో, క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ మొదలగు కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుంది అని తెలిపినారు. రాజీయే రాజ మార్గమన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు పోలీస్ అధికారులకు సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుంది అని పోలీస్ కమిషనర్ తెలియజేశారు.

## కొత్తకొండ గౌడ సంఘం అధ్యక్షుడిగా కృష్ణమూర్తి



**భీమదేవరపల్లి జూన్ 12 ప్రజాజ్యోతి :** కొత్తకొండ గౌడ సంఘం అధ్యక్షుడిగా ఓగాలబోయిన కృష్ణ మూర్తి నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసిస్టెంట్ రిజిస్టార్ రవీంద్ర ఎన్నికల అధికారి మాట్లాడుతూ కొత్తకొండ గ్రామంలోని గౌడ సంఘం ఎన్నికలు సజావుగా నిర్వహించినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. గౌడ సంఘం అధ్యక్షుడిగా ఓగలవేన కృష్ణమూర్తి, ఉపాధ్యక్షుడిగా పుదరి కుమార్, కార్యదర్శి గా కోతి రవీందర్ కార్యవర్గ సభ్యులు గా చింత వీరగౌడ్, సింగం సమ్మయ్య, భైరి అశోక్, దూడల రాజేష్, వొళ్లలా రమ, ఓగాలబోయినా అమృత లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గౌడ సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ నాయకులు మాట్లాడుతూ తమ ఎన్నికకు కృషిచేసిన గౌడ సంఘం ప్రతి కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తకొండ గౌడ సంఘం సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మహిళ అధ్యాపకులకు దరఖాస్తుల ఆహ్వానం




**పర్వతగిరి, జూన్ 12 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండలకేంద్రం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియట్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ (ఎం ఎల్ టి) గ్రూపు లో కాంట్రాక్టు పద్ధతిలో విద్యా బోధన చేయడానికి మహిళ అధ్యాపకుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పర్వతగిరి కేజీబీవీ స్పెషలాఫీసర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోస్టులకు మహిళా అధ్యాపకులు దరఖాస్తు చేసుకోగలరని మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి తెలియజేశారు. ఎమ్మే ఇంగ్లీష్ బీఈడీ, ఎండి పాథాలజీ, బి ఫార్మసీ, ఎంఎస్సీ జెనెటిక్స్, ఎంబిబిఎస్, బిహెచ్ఎంఎస్, పిజిడి క్లినికల్, బయో కెమిస్ట్రీ ఈ విద్యారతలు కలిగి ఉన్న అభ్యర్థులు దరఖాస్తులను పాఠశాలకి నేరుగా వచ్చి తేది 13/6/2025 నుండి 17/06/2025 లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య - డీఈవో రవీందర్ రెడ్డి

**తొర్రూరు, జూన్ 12 (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని డీఈఓ రవీందర్ రెడ్డి అన్నారు. వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునః ప్రారంభమైన నేపథ్యంలో గురువారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్స్, ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఎంఈఓ మహంకాళి బుచ్చయ్యతో కలిసి డీఈవో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థల్లో అనుభవమున్న ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధిస్తారని, బోధనలో నాణ్యతా ప్రమాణాలు ఉంటాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు ఇస్తారని, మిగతా రుసుములు ఏమీ ఉండవన్నారు. మధ్యాహ్న భోజనం అందజేస్తారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన అనేకమంది ఉన్నత స్థానాలకు ఎదిగారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ పాఠశాలల్లో కంప్యూటర్ విద్య, ఇతర నైపుణ్యాలు నేర్పిస్తూ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జెల్ల లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## అంగన్వాడీల్లో నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారం చిన్నారులను అంగన్వాడీల్లో చేర్పించాలి

**తొర్రూరు, జూన్ 12 (ప్రజాజ్యోతి) :** అంగన్వాడి సెంటర్లలో నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారం అందిస్తున్నట్లు ఐసిడిఎస్ డోర్నకల్ ప్రాజెక్టు పరిధిలోని బలపాల సెక్టార్, కురవి మండలం రాజోలు 1,2 అంగన్వాడి కేంద్రాల అంగన్వాడి సూపర్వైజర్ జ్యోతి అన్నారు. గురువారం కురవి మండలం రాజోలు గ్రామంలో స్థానిక పాఠశాలలోని అంగన్?వాడీ కేంద్రం ఆధ్వర్యంలో 'అమ్మ మాట.. అంగన్?వాడీ బాట' కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు పౌష్టికాహారం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, ఐదేండ్లలోపు పిల్లలు అంగన్?వాడీ కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు, గర్భిణి, బాలింతలకు పౌష్టికాహారం అందజేస్తున్నట్లు




తెలిపారు. చిన్నారుల ఎదుగుదల, మహిళల ఆరోగ్యానికి అంగన్వాడీ కేంద్రాలు భరోసాగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రంఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ కోల రజితాదేవి అంగన్వాడి చిన్నారులు, చిన్నారుల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జన్మదిన వేడుకలు

### ఎమ్మెల్యేని కలిసి ఆశీస్సులు పొందిన చింతకుంట్ల వెంకన్న

తుంగతుర్తి, జూన్ 12,(ప్రజా జ్యోతి): తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న జన్మదిన వేడుకలను గురువారం కాంగ్రెస్ పార్టీ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. తన జన్మదినం సందర్భంగా హైదరాబాదులోని ఎమ్మెల్యే మందుల సామెల్ నివాసంలో



ఆయనను కలిసి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ తిరుమలగిరి మండల అధ్యక్షుడు ఎల్సోజు నరేష్, జిల్లా నాయకులు నల్లు రామచంద్రారెడ్డి, కలకోట్ల మల్లేష్, దాయం ఝాన్సీ రాజిరెడ్డి, పాల్వాయి నాగరాజు, తడకమల్ల పరశురాం తదితరులు శాలువాతో సన్మానించి వెంకన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## పాఠశాల పునః ప్రారంభం సందర్భంగా సరస్వతి విద్యాలయంలో అక్షరాభ్యాస కార్యక్రమం

ఆత్మకూర్ ఎం జూన్ 12. (ప్రజా జ్యోతి): గురువారం పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా ఆత్మకూరు మండలం సరస్వతీ విద్యాలయం పాఠశాలలో వేదపండితులు కార్తీక్ శర్మ వారి ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా పాఠశాల




కరస్పాండ్ తొర్ర విష్ణు ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య మాట్లాడుతూ విద్య యొక్క గొప్పతనాన్ని క్రమశిక్షణ సంస్కారంతో కూడిన చదువును నేర్చుకొని భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలని చిన్నారులను ఆశీర్వదించి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య వైస్ ప్రిన్సిపాల్ కొమిరిషెట్టి ఐలయ్య ఉపాధ్యాయులు చెరుకు విష్ణు యాసిన్ సుధాకర్ లలిత మహేశ్వరి సంతోష సంధ్య మాధవి కృష్ణవేణి గంగా లక్ష్మి ఉపేంద్ర అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సు డ్రైవర్లు బస్సు నడిపేటప్పుడు రహదారులపై ఉన్న భద్రతా సూచనలను తప్పకుండా పాటించాలి

### మోటార్ వాహన తనిఖీ అధికారి షేక్ జిలాని సూచించారు

కోదాడ టౌన్, జూన్ 12 (ప్రజా జ్యోతి): పాఠశాల బస్సు డ్రైవర్లతో నిర్వహించిన సమావేశం మరియు అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థులతో వెళ్లే వాహనాలలో సహాయకులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. కోదాడ పరిధిలో 220 కి పైగా స్కూలు మరియు కాలేజీ బస్సులు ఉన్నాయి. అందులో ఇప్పటి వరకి 95% వాహన సామర్థ్య పరీక్షలు





చేయించినారు, మిగిలిన బస్సులు కూడా తొందరగా వాహన సామర్థ్య పరీక్షలు చేయించగలరు. స్కూలు బస్సు డ్రైవర్లు నిబంధనలు కచ్చితంగా పాటించాలి. స్కూల్ యాజమాన్యాలు నైపుణ్యం గల డ్రైవర్లను నియమించాలి. పిల్లలను బస్సు ఎక్కించేటప్పుడు మరియు దించేటప్పుడు నిర్దేశించిన ప్రదేశాల్లో మాత్రమే బస్సులను ఆపాలి. డ్రైవర్లు ఓవర్ టేకింగ్ చేయకూడదు పిల్లలను గమ్య స్థానాలకు జాగ్రత్తగా చేరవేయాలి. బస్సు డ్రైవర్లు మద్యం సేవించి మరియు సెల్ఫోన్లు ఉపయోగించినట్లు మా దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకోబడును. బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్ మరియు ఫైర్ సిలిండర్లు తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలి. మరియు బస్సులో సీటు కెపాసిటీకి మించి స్కూల్ పిల్లలను ఎక్కించరాదు, ఎక్కించిన యెడల కఠిన చర్యలు తీసుకోబడును.

## జులై 7న జరగబోవు ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం పెద్ద ఎత్తున నిర్వహించాలి

నడిగూడెం, జూన్ 12, ప్రజా జ్యోతి: ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి మండల ఇన్చార్జ్ యలమర్తి రాము మాదిగ.... ఈరోజు నడిగూడెం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మొలుగూరి సైదులు మాదిగ అధ్యక్షతన జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎం ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ పందిటి నవీన్ కుమార్ మాదిగ, ఎంఎస్పి మండల అధ్యక్షుడు మిట్టగనపుల మోసే మాదిగ, విహెచ్పిఎస్ మండల అధ్యక్షుడు నూక పొంగు గురవయ్య మాదిగ, ఈ కార్యక్రమంలో రాహుల్, నవీన్, విగ్నేష్, దినేష్, పవన్, అంజి, ఉపేందర్, కోటేష్, ప్రకాష్, సత్యనారాయణ, శ్రీను, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.



# ఉత్తమ ప్రాథమిక పాఠశాలగా వెంపటి ప్రాథమిక పాఠశాల

తుంగతుర్తి, జూన్ 12,(ప్రజా జ్యోతి): తుంగతుర్తి మండల స్థాయి ఉత్తమ ప్రాథమిక పాఠశాలగా మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాల ఎంపికయింది. ఈ మేరకు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట రామనసమ్మ జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచినందుకు,నాణ్యమైన విద్యను అందిస్తున్నందుకు, మంచి ఫలితాలు సాధిస్తు,విద్యార్థుల సర్వతోముఖాబివృద్ధికి కృషి చేసి ప్రథమ స్థానంలో నిలిచినందున తుంగతుర్తి మండలంలో ఉత్తమ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలగా వెంపటి ప్రాథమిక పాఠశాల ఎంపిక చేసినట్లు ప్రధానోపాధ్యాయురాలు




తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు వెంకట రామ నర్సమ్మ మాట్లాడుతూ... మండల స్థాయిలో ఉత్తమ పాఠశాలగా ఎంపిక చేసి కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం మాపై మరింత బాధ్యతను ఉంచినట్లుగా భావిస్తున్నామని తెలిపారు.ఈ అవార్డురావడం చాలా సంతోషంగా ఉందని తమపై మరింతబాధ్యత పెంచిందని, పాఠశాల ఉపాధ్యాయ బృందం సమన్వయ,సమిష్టి కృషికి నిదర్శనమని, విద్యార్థుల తల్లిదండ్రులసహకారం,గ్రామ ప్రజల సహకారం, యువజన సంఘాల సహకారం,దాతల సహకారంతో.. ముందుకెళ్తున్నామని, జిల్లా విద్యాశాఖ అధికారి, మండల విద్యాశాఖ అధికారి ఆదేశానుసారం అన్ని రకాల విద్యా కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. పాఠశాలను మరింత అభివృద్ధి చేయడం కోసం కృషి చేస్తానన్నారు. ఈ పాఠశాలను విద్యార్థులు చదువులతోపాటు క్రీడా పోటీల్లో అన్ని సామర్థ్యాలను కలిగి క్రమశిక్షణతో మేలుకోలు నేర్చుకొని వివిధ పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు కనబరుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, విద్యాశాఖ అధికారి బోయిని లింగయ్య, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాలకుర్తి



ఎల్లయ్య, మల్లెపాక రవీందర్, గుండ్ల ఆంజనేయులు, గట్టు మాధవి, నిమ్మన బోయిన నవీన, బండారు భవాని, జీడిఅనిల్ కుమార్, మిట్టగడుపుల విక్రమ్, మాలోతు కృష్ణ లు తదితరులు పాల్గొన్నారు.

# పి ఎం శ్రీ బాయ్స్ హై స్కూల్ లో విద్యార్థులకు ఉచితంగా దుస్తులు పుస్తకాలు పంపిణీ

### ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసే రాష్ట్రస్థాయి గుర్తింపు తీసుకురావాలి

### జిల్లాస్థాయి బెస్ట్ ప్రాక్టీస్ స్కూల్ గా ఎంపిక కావడం అభినందనీయం

### కరపత్రం, ఫ్లెక్సీ ,వాయిస్ రికార్డు, టూ వీలర్స్ బైకులతో ఓపెన్ టాప్ జీప్ పై జిల్లా టాపర్స్ విద్యార్థుల ర్యాలీ ప్రదర్శన

కోదాడ టౌన్, జూన్ 12 (ప్రజా జ్యోతి): పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత




పాఠశాల కోదాడ యందు గురువారం నాడు 12/6/25 పాఠశాల పున ప్రారంభం సందర్భంగా విద్యార్థులకు ప్రభుత్వం చేత అందించే ఉచిత పుస్తకాలు, దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సూర్యాపేట జిల్లా గ్రంథాలయం చైర్మన్ శ్రీ వంగవీటి రామారావు పాల్గొని మాట్లాడినారు, పూర్వ విద్యార్థిగా పాఠశాల విద్యాభివృద్ధికి గ్రంథాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చెప్పడం జరిగింది. కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు పట్టుదలతో కృషి చేసి పాఠశాలను రాష్ట్రస్థాయిలో ది బెస్ట్ స్కూల్ గా నిలపాలని కోరారు. కోదాడ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి రామచంద్ర రావు మాట్లాడుతూ కోదాడ బాయ్స్ హై స్కూల్ ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అనేక విద్యా సంబంధ కార్యక్రమాలు నిర్వహించడం జిల్లా స్థాయిలో ది బెస్ట్ ప్రాక్టీస్ స్కూల్ గా ఎంపిక కావడం అభినందనీయమని తెలిపారు. కోదాడ మండల విద్యాధికారి పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎండి. సలీం షరీఫ్ పాఠశాల ప్రారంభం రోజున నూతన అడ్మిషన్లు చేయడం జరిగింది. పాఠశాల విద్యాభివృద్ధిని ప్రగతిని జిల్లా స్థాయిలో నిలిపిన విద్యార్థులు ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలియజేసినారు ఇదే స్ఫూర్తితో రానున్న విద్యా సంవత్సరంలో నాణ్యమైన






విద్యను అందించడానికి ఉపాధ్యాయుల అంకితభావంతో కృషి చేయాలని కోరారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ సీనియర్ ఉపాధ్యాయురాలు వి. మీనాక్షి పాఠశాలలో జరిగిన విద్యాసంబంధ కార్యక్రమాలు రిజల్ట్స్ ప్రత్యేక వసతులు సౌకర్యాలు గురించి తెలియ చెప్పడం జరిగింది. అనంతరం ఓపెన్ టాప్ జీప్ పై జిల్లాస్థాయి టాపర్స్ నిలిచిన విద్యార్థులు కరపత్రం ,ఫ్లెక్సీ , ప్లే కార్డ్స్ వాయిస్ రికార్డు, టూ వీలర్స్ బైకులతో పాఠశాల నుండి ఖమ్మం క్రాస్ రోడ్డు ,రంగా థియేటర్ సెంటర్ మీదుగా భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించినారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పూర్వ ప్రాథమిక విద్యను సద్వినియోగం చేసుకోవాలి : ఏఎస్ వో కృష్ణవేణి

నిడమనూరు,జూన్12 (ప్రజాజ్యోతి): అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పూర్వ ప్రాథమిక విద్యను సద్వినియోగం చేసుకోవాలని నిడమనూరు మండల ప్రత్యేకాధికారి, ఐసీడీఎస్ నల్లగొండ జిల్లా అధికారి కృష్ణవేణి అన్నారు. గురువారం మండలంలోని రాజన్నగూడెం గ్రామంలో అంగన్వాడీ కేంద్రం-2 లో అమ్మ మాట -





అంగన్వాడీబాట కార్యక్రమంలో భాగంగా అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారంతో పాటు మెరుగైన పూర్వ ప్రాథమిక విద్యను అందిస్తున్నందున మూడేండ్ల చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనుముల ప్రాజెక్ట్ ఐసీడీఎస్ సీడీపీఓ ఉదయశ్రీ, ఏసీడీపీఓ సువర్ణ, సూపర్వైజర్ సైదాబేగం, పంచాయతీ కార్యదర్శి వెంకన్న, అంగన్వాడీ టీచర్లు పాక సునీత, ఏకుల రాజేశ్వరి, ఝాన్సీ లక్ష్మీరాణి , తదితరులు పాల్గొన్నారు.

# సర్కారు బడులను బలోపేతం చేయడం లో ఉపాధ్యాయుల పాత్ర కీలకం : ఎమ్మెల్యే బిఎల్ఆర్

### ఎమ్మెల్సీ తో కలిసి పలు స్కూళ్లలో విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్ లు అందజేత

మిర్యాలగూడ, జూన్ 12,( ప్రజాజ్యోతి ): ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో



ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్). గురువారం ప్రారంభమవుతున్న 2025 విద్యా సంవత్సరం మొదటి రోజున ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్ తో కలిసి మిర్యాలగూడ, వాడపల్లి,దామరచర్ల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయం తర్వాత విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, దానిలో భాగంగానే ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తుందన్నారు. గతంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు యూనిఫార్మ్ అందజేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించి పాఠశాలలు ప్రారంభమైన రెండు మూడు నెలల వరకు అందజేసే వారు కాదని, అలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వేసవి సెలవుల్లోనే అన్ని పాఠశాలలకు పుస్తకాలు యూనిఫామ్స్ సరఫరా చేసి పాఠశాలల ప్రారంభం రోజునే విద్యార్థులకు అందజేసి మార్పునకు ముందడుగు వేశామని అన్నారు.



ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేస్తూ ప్రభుత్వ విద్యాసంస్థలను నెంబర్ వన్ స్థానంలో ఉంచాలని కోరారు. ప్రభుత్వం అందించే సౌకర్యాలతో పాటు నియోజకవర్గంలో విద్యాభివృద్ధి కోసం స్వచ్ఛంద సంస్థలు, రైస్ మిల్లర్స్ సహకారంతోపాటు తన సొంత డబ్బులు ఖర్చు చేసి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు బాలాజీ నాయక్, బాలు నాయక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, బీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, కౌన్సిలర్లు కొమ్ము శ్రీనివాస్, దేశిడి శేఖర్ రెడ్డి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం సిగ్గుచేటు : మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

ఆత్మకూర్ ఎం జూన్ 12 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం సిగ్గుచేటని ప్రభుత్వ మాజీ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి గురువారం ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె



మాట్లాడారు. తెలంగాణ అంటేనే కెసిఆర్ కెసిఆర్ అంటేనే ఒక చరిత్ర అన్నారు ఆయన ఆనవాళ్లను చేపేస్తాను అని విర్రవీగుతున్న సీఎం రేవంత్ రెడ్డి రాబోయే రోజుల్లో గంగ లో కలవడం ఖాయమని ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన వారికి ఇవ్వకుండా కేవలం సొంత పార్టీ కార్యకర్తలకే ఇండ్లు మంజూరు చేయడం సరికాదని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు.. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కార్పొరేట్ పాఠశాలల మోజు వీడండి... సర్కార్ బడులను ఆదరించండి..!

### సర్కారు బడుల్లో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు, ఆధునిక సౌకర్యాలు

### ఉచిత విద్యతోపాటు పుస్తకాలు, యూనిఫామ్స్ ప్రభుత్వ బడులకే సొంతం : ఎమ్మెల్యే బిఎల్ఆర్

దామరచర్ల, జూన్ 12,( ప్రజాజ్యోతి ): కార్పొరేట్ పాఠశాలల మోజులో పడి ఆర్థిక ఇబ్బందులుకొనితెచ్చుకోవడం కంటే, విద్యతో పాటు, మధ్యాహ్న భోజనం, పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్, యూనిఫార్మ్ ఉచితంగా అందజేసే సర్కారు బడులు మేలని అన్నారుమిర్యాలగూడ శాసనసభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ). ప్రొఫెసర్ జయశంకర్ - బడిబాట కార్యక్రమంలో భాగంగా దామరచర్ల మండలంలోని వాడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో తల్లిదండ్రుల తో నిర్వహించిన సమా వేశంలో పాల్గొని మాట్లాడు తూ జూన్ మాసంలో పాఠశాలల ప్రారంభం అవగానే ప్రైవేట్ పాఠశాలల తల్లిదండ్రులు పిల్లల కు యూనిఫార్మ్ టెక్స్ట్ బుక్స్ ట్యూషన్ ఫీజుల కొరకు లక్షల రూపాయలు అప్పులు తెచ్చి



ఆర్థిక ఊబిలో ఇరుక్కుంటున్నారని, కాంగ్రెస్ ప్రజాపాలనలో వేసవికాలంలోనే పాఠశాలల్లో సమకూర్చిన రెండు జతల యూనిఫామ్స్,పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, వర్క్ బుక్కులు ఉచితంగా ప్రభుత్వ పాఠశాలల ప్రారంభం రోజున పండుగ వాతావరణంలోఅందిస్తున్నామని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా స్వయం సహాయక సంఘాలలోపనిచేయుచున్న మహిళలకుపాఠశాలల అభివృద్ధి బాధ్యత అప్పగించిందనివిద్యార్థుల తల్లులతో మదర్స్ కమిటీలను ఏర్పాటు చేసిందని ప్రతి మాసం తల్లిదండ్రులఉపాధ్యాయుల సమావేశంలోవిద్యార్థుల ప్రగతి గురించి సమీక్షించి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికిభాగస్వాములు కావాలనిపిలుపునిచ్చారు. అనంతరం రెండు జతల యూనిఫార్మ్ ఉచిత పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఎస్ఎస్సి ఫలితాలలో ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగైన ఫలితాలు సాధించిన ప్రభుత్వ



పాఠశాలల ప్రధానోపాధ్యాయులను అభినందించారు.అనంతరం దామరచర్ల మండల కేంద్రంలోనిఆధునీకరించిన భవిత కేంద్రాన్నిప్రారంభించి దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేక పద్ధతిలో అందించే విద్యాభ్యాసం గురించి తెలుసుకొని వారి సంక్షేమానికి పాటుపడే ఉపాధ్యాయులను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సౌకర్యాల కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని త్వరితగతిన పనులు పూర్తి చేస్తామని తెలిపారు. వారి వెంట మండల ప్రత్యేక అధికారి జూలకంటి వెంకట్ రెడ్డి, మండల విద్యాధికారి బాలాజీ నాయక్, ప్రధానోపాధ్యాయులు కోలా శ్రీనివాస్,బండ వెంకటరెడ్డి, మాజీ సర్పంచులు సిద్ధయ్య, ఎల్ వి సత్యనారాయణ, బంటు కిరణ్, మాజీ ఎంపీటీసీ వెంకటలక్ష్మి, ఎండి యూసుఫ్, కుర్ర నాగు నాయక్, రవితేజ, గాజుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పేట టిఎస్ రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో వ్యాయామ విద్య తప్పనిసరి మూల్యాంకన సబ్జెక్టుగా పెట్టాలని వినతి





ప్రజాజ్యోతి నిజామాబాదు ఆర్ సి కెప్టెన్ డాక్టర్ ఎల్ పాండు రంగారెడ్డి హెడ్ సి టి ఎస్ వారికి పేట టి ఎస్ రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో వ్యాయామ విద్య తప్పనిసరి మూల్యాంకన సబ్జెక్టుగా పెట్టాలని వినతి పత్రం అందజేయటం గురించి ఈనెల 9 నుండి 11 వరకు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ, తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రమోషన్ ఆఫ్ స్పోర్ట్స్ కల్చర్ ఇన్ స్కూల్స్ అండ్ కాలేజెస్ శిక్షణ కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ నుండి 16 మంది, రాష్ట్ర జూనియర్ కాలేజ్ ల నుండి 5 మంది, గురుకులాల నుండి 10 మంది ఫిజికల్ డైరెక్టర్లకు శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెప్టెన్ డాక్టర్ ఎల్ పాండు రంగారెడ్డి హెడ్ సి టి ఎస్, పేట టీ ఎస్ రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో వ్యాయామ విద్య తప్పనిసరి మూల్యాంకన సబ్జెక్టుగా పెట్టాలని వినతి పత్రం అందజేసినట్లు జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు టీ విద్యాసాగర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బి మల్లేష్ గౌడ్ తెలిపారు. కెప్టెన్ డాక్టర్ ఎల్ పాండు రంగారెడ్డి మాట్లాడుతూ వ్యాయమ విద్యను తప్పనిసరి మూల్యాంకన సబ్జెక్టుగా పెట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,లేక ద్వారా ప్రపోజల్ పంపుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జూనియర్ కాలేజ్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి పర్వతాల గౌడ్ మరియు నిజామాబాద్ జిల్ల ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగా మోహన్, ఇతర జిల్లాలకు చెందిన ఫిజికల్ డైరెక్టర్స్ డాక్టర్ స్టాలిన్ బాబు,డాక్టర్ వెంకటేశ్వర్లు రూపేందర్, జక్కయ్య, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

### – ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజు



బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూన్ 12. గురువారం బాన్సువాడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం లో ఇందిరమ్మ ఇండ్ల పై వార్డు ఆఫీసర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.సొంత జాగా కలిగిన అర్హులైన నిరుపేదలకు అందరికీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.ప్రతి వార్డు లో లబ్ది దారులు ఇంకా ఎవరైనా ఉంటే వారిని గుర్తించి ఇంటి నిర్మాణం కోసం అనుమతులు తీసుకోవాలని తెలిపారు.వర్షాకాలం వస్తున్నందున త్వరిత గతిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుక అందేలా చూడాలన్నారు.ఈ సందర్భంగా స్థానిక శాసన సభ్యుడు , రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులు పోచారం శ్రీనివాసరెడ్డి ఫోన్ ద్వారా అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అసద్ , పట్టణ అధ్యక్షులు మాసాని శేఖర్ రెడ్డి, స్థానిక నాయకులుఎరువల కృష్ణారెడ్డి ,అంజి రెడ్డి, ఎజాస్ , బాబా అజీమ్ , షాహబ్ , మన్నన్ రాయిస్ , గౌస్ ,నార్ల సురేష్, నార్ల రవీందర్, దాసరి శ్రీనివాస్ అఫ్రోజ్ డైరెక్టర్ సాయిలు మాజీ కౌన్సిలర్లు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు ,అధికారులు పాల్గొన్నారు.

## టిబి ముక్త్ భారత్ అభియాన్ వందరోజుల కార్యక్రమం






కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 12. టి.బి.ఎమ్.బి.ఎ టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రాధిక పర్యవేక్షణలో పబ్లిక్ ప్రైవేట్ సమన్వయకర్త శోభారాణి ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా టిబి టెస్టులు జరుగుతున్నాయి. కామారెడ్డి డివిజన్ లో ఇంతవరకు తొమ్మిది క్యాంపులు జరిగాయి. ఇది పదవ క్యాంపు.ఈ క్యాంపును కామారెడ్డి పురపాలక సంఘం కార్మికులను టిబి టెస్టులు చేయడానికి వైద్య ఆరోగ్యశాఖ 50 మంది కార్మికులకు ఎక్స్ రే తెస్టు పరీక్షలు దానితోపాటు రక్త,బీపీ,పరీక్షలు నిర్వహించారు. తదుపరి డివిజన్ సూపర్వైజర్ చంద్రకాంత్ మాట్లాడుతూ..ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమము డాక్టర్ చందన ప్రియ ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లు,రవి, శ్యామల,ఏ.ఎన్.ఎమ్ లు, రజనిత, సుమలత, ఆశవర్కర్లు, అలాగే నాగేష్, కార్మికులు, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలి

### – జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

### – పాఠశాలకు రంగులు వేయించిన సైంటిస్ట్ పైడి ఎల్లారెడ్డి

### – వడ్లూరు ఎల్లారెడ్డి హరిజనవాడలో బడిబాట





కామారెడ్డి జూన్ 12 (ప్రజా జ్యోతి) ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుంది కలెక్టర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ సదాశివ నగర్ మండలంలోని అద్లూర్ ఎల్లారెడ్డి హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో సైంటిస్ట్ పైడి ఎల్లారెడ్డి తో కలిసి ప్రారంభించారు ముందుగా సరస్వతి విగ్రహానికి జ్యోతి ప్రజ్వలన చేసి ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు ప్రభుత్వం అందజేసిన దుస్తులను పుస్తకాలను పిల్లలకు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు ప్రభుత్వ పాఠశాలలో అనుభవం గల ఉపాధ్యాయులు ఉన్నారని సౌకర్యాలు కల గదులు ఉన్నాయని చాలా గ్రామాలలో దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు విద్యార్థులకు అన్ని



సౌకర్యాలు కల్పించామన్నారు ఉపాధ్యాయుల కొరత లేకుండా చూసే బాధ్యత తమదేమన్నారు ఈ సందర్భంగా పాఠశాలకు రంగులు వేయించిన సైంటిస్ట్ పైడి ఎల్లారెడ్డిని అలాగే ఫర్నిచర్ అందజేసిన గాయత్రి షుగర్ యజమాన్యాన్ని అభినందించి శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా పాఠశాలలో మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో డీఈఓ రాజు ఎంఈఓ జోసెఫ్ సొసైటీ వైస్ చైర్మన్ మరి సదాశివరెడ్డి వీడీసీ చైర్మన్ ముదం సత్యం బిజెపి రాష్ట్ర నాయకుడు సంకర విఠల్ మండల ప్రధాన కార్యదర్శి చక్రధర్ గౌడ్ తాసిల్దార్ సత్యనారాయణ మండల ప్రత్యేక అధికారి సతీష్ యాదవ్ తాజా మాజీ సర్పంచ్ పైడి జానకి జనార్దన్ మాజీ ఎంపిటిసి ఎద్ద రేఖర నర్సింలు ఉపాధ్యాయులు గ్రామస్తుల విద్యార్థిని విద్యార్థులు అంగన్వాడి సిడిపిఓ శ్రీలత సూపర్వైజర్ పద్మ టీచర్లు బిజెపి ఎపిఎం రాజిరెడ్డి సిసి అబ్బ లింగం సి ఎ లు తదితరులు గంపల రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ







బాల్కొండ జూన్ 12 (ప్రజా జ్యోతి): బాల్కొండ మండల కేంద్రంలోని వినాయక నగర్ ప్రాథమిక పాఠశాలలో గురువారం ఎంఈఓ బట్టు రాజేశ్వర్ చేతుల మీదుగా విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక సౌకర్యాలు, నాణ్యమైన విద్యాబోధనతో విద్యార్థులకు చక్కని భవిష్యత్తు ఉంటుందని, బడి ఈడు పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లోనే చేరాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం గంగాధర్ సిని విజయలక్ష్మి, సి ఏలు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో హంపి పీఠాధిపతి జన్మదిన వేడుకలు

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి 12 కామారెడ్డి జిల్లా బాన్సువాడ డివిజన్ కేంద్రంలో హంపి పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామీజీ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో శిష్యులు





నిర్వహించారు. బాన్సువాడ అయ్యప్పలో స్వామీజీ జన్మదిన సందర్భంగా పడిపూజ నిర్వహించారు అనంతరం స్వామీజీ పాదుకపూజను ఆలయ మాజీ అధ్యక్షులు స్వామీజీ శిష్యులు మామిండ్ల రాజు గురుస్వామి నిర్వహించారు. అనంతరం భజన అల్పాహార వితరణ నిర్వహించారు.ధర్మ పరిరక్షణ కోసం హంపి పీఠం ఎంతో కృషి చేస్తుందని స్వామీజీ ప్రతినిత్యం ఆలయాల పరిరక్షణ ధర్మ రక్షణ కోసం పర్యటిస్తూ ప్రజలను చైతన్య%శీ% చేస్తున్నారని మామిండ్ల రాజు అన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భజన బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో కార్యదర్శులతో సమావేశం



బీర్కూర్ జూన్ 12 ( ప్రజా జ్యోతి ) బీర్కూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్యదర్శులకు సమావేశం నిర్వహించి ఈ క్రింది అంశాల మీద చర్చించారు. డి ఎస్ ఆర్ యాప్ నిర్వహణ ఇందిరమ్మ ఇల్లు మార్క్ అవుట్ %c% గ్రౌండింగ్, సోక్ ఫీట్స్ ల నిర్మాణం ఈజీఎస్ పనుల పరోగతి ఆయిల్ బాల్స్ ప్రతి జిపి టార్గెట్ ప్రకారం తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సూపర్ ఇంటెంట్, హౌసింగ్ ఏ ఈ, ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతోంది: ఎంఈఓ గంగాధర్



నందిపేట్: జూన్ 12: (ప్రజాజ్యోతి)"ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందించడమే మా లక్ష్యం" అని మండల విద్యాధికారి అవధుత్ గంగాధర్ తెలిపారు. గురువారం నందిపేట్ మండలంలోని బజార్పూర్ జెడ్పీ హై స్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన నూతన విద్యా సంవత్సరం ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, దుస్తులు, నోట్‌బుక్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో బజార్పూర్ పాఠశాల మంచి విజయాలు సాధించిందని, ఇది ఉపాధ్యాయుల కృషికి నిదర్శనమని అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని మంచి భవిష్యత్తు కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మీసాల సుదర్శన్, హెడ్‌మాస్టర్ ఏ .లాలయ్య, ఉపాధ్యాయులు మురళి, రాజేశ్వర్, రామకృష్ణ, సీఆర్పి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలి

### – జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 12. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన గుణాత్మక విద్య అందిస్తున్నామని తల్లిదండ్రులు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. సదాశివ నగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో జరిగిన పేరెంట్స్ మీటింగ్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మధ్యాహ్న భోజన పథకం, రెండు జతల యూనిఫారం లు, పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు అందిస్తున్నామని ఆయన తెలియజేశారు. దాతల సహకారం తో పాఠశాలలో రంగులు వేయించడం పూర్తి చేయడం జరిగిందని, సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు యూనిఫామ్స్ పాఠ్యపుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ రాజు, ప్రముఖ శాస్త్రవేత్త ఎల్లారెడ్డి ,మండల స్పెషల్ ఆఫీసర్, మండల విద్యాధికారి యోసేఫ్,జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి వేణుగోపాల్, వయోజన విద్య ప్రాజెక్ట్ అధికారి వెంకటేశ్వర్ రావు ,గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. ఇదే గ్రామం లోని ఉ న్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల లలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు విద్యార్థులకు ఉచిత యూనిఫారం, పాఠ్య పుస్తకాలు మరియు నోటు పుస్తకాలు అందజేశారు.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి

### – కలెక్టర్ ఆశిష్ సాగ్వాన్



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 12. బాల కార్మిక సమస్యను సమూలంగా నిర్మూలించేందుకు మనమంతా కృషి చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. ప్రపంచ బాల కార్మిక నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకుని కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఈ సందర్భంగా మాట్లాడుతూ... పేద కుటుంబాల నుండి వచ్చే పిల్లలు విద్యను మధ్యలోనే వదిలి చిన్నతనంలోనే ఉద్యోగాలలో చేరుతుండటం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నిబంధనల 14 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన పిల్లలు తప్పనిసరిగా పాఠశాలలో ఉండాలని తెలిపారు. తల్లి తండ్రులు పిల్లలను పని చేయమని పంపడం వలన వారి ఆరోగ్యం, భవిష్యత్తు నాశనం అవుతుందని పేర్కొన్నారు. బాల కార్మికులను గుర్తించే విషయంలో గ్రామ, వార్డు వలంటీర్లు, సచివాలయ సిబ్బంది బాధ్యతగా ఉ ండాలని చెప్పారు. 14 ఏళ్లు నిండని వారు కూడా ప్రమాదకరమైన ఉద్యోగాలలో చేరరాదని హెచ్చరించారు. 18 ఏళ్లు నిండకముందే చాలా బాగా శ్రమ పడుతున్నారు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ వెల్ఫేర్ ఆఫీసర్ ప్రమీల మేడం గారు సూపరిండెంట్ విజయభాస్కర్ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కోటేశ్వర్లు డిస్ట్రిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ స్రవంతి సాధన కోఆర్డినేటర్ గిరిజ పాల్గొనడం జరిగింది.

## నానో యూరియా వాడకం రైతులకు లాభదాయకం

### – వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు

### – రైతుల ఆదాయానికి ఊతం

### – సాంప్రదాయ యూరియాకు ప్రత్యామ్నాయం

### – మండల వ్యవసాయ అధికారిని భాను శ్రీ



కామారెడ్డి జూన్ 12 (ప్రజాజ్యోతి) నానో యూరియాను ప్రవేశపెట్టడం ద్వారా రైతుల ఖర్చులను తగ్గించి, పంట దిగుబడులను పెంచడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని నానో యూరియా ప్రత్యేకతలు మరియు ప్రయోజనాలు

**అధిక సామర్థ్యం..!**

500 మిల్లీలీటర్ల నానో యూరియా బాటిల్ 45 కిలోల సాంప్రదాయ యూరియా బస్తాకు సమానం. ఇది మొక్కలకు నత్రజనిని మరింత సమర్థవంతంగా అందిస్తుంది, తద్వారా యూరియా వినియోగాన్ని గణనీయంగా తగ్గిస్తుంది.

**దిగుబడి పెరుగుదల..!**

నానో యూరియా వాడకం వల్ల పంట దిగుబడులు 8% వరకు పెరిగే అవకాశం ఉందని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఇది మొక్కల కిరణజన్య సంయోగక్రియను మెరుగుపరుస్తుంది మరియు వేరు వ్యవస్థను బలోపేతం చేస్తుంది.

**ఖర్చు ఆదా...!**

సాంప్రదాయ యూరియా బస్తా ధరతో పోలిస్తే నానో యూరియా బాటిల్ తక్కువ ధరకే లభిస్తుంది, ఇది రైతులపై ఆర్థిక భారాన్ని తగ్గిస్తుంది. రవాణా మరియు నిల్వ ఖర్చులు కూడా తగ్గుతాయి.

**పర్యావరణ హితం...!**

నానో యూరియా నేల, గాలి మరియు నీటి కాలుష్యాన్ని తగ్గిస్తుంది. యూరియా లీచింగ్ (నేలలోకి ఇంకిపోవడం) మరియు వాయువులుగా మారడం వల్ల కలిగే నష్టాలను నివారించడం ద్వారా పర్యావరణ పాదముద్రను తగ్గిస్తుంది.

**సులభమైన వినియోగం..!**

నానో యూరియాను నీటిలో కలిపి ఆకులపై పిచికారీ చేయవచ్చు. ఇది రైతులు సులభంగా ఉ పయోగించగలరు మరియు శ్రమను తగ్గిస్తుంది. మొక్కలు అవసరమైన నత్రజనిని నేరుగా ఆకుల ద్వారా గ్రహించుకుంటాయి.

**మొక్కల ఆరోగ్యానికి మేలు...!**

నానో కణాలు మొక్క కణాలలోకి సులభంగా ప్రవేశించి, మొక్క ఎదుగుదల మరియు అభివృద్ధికి అవసరమైన నత్రజనిని అందిస్తాయి. ఉపయోగించని నత్రజని మొక్కలో నిల్వ చేయబడి, అవసరమైనప్పుడు నెమ్మదిగా విడుదల అవుతుంది.

**వినియోగ విధానం....!**

నానో యూరియాను పంట పూత దశకు ముందు లేదా విత్తిన 20 రోజుల తర్వాత రెండుసార్లు పిచికారీ చేయాలని సూచించబడింది. 20-25 లీటర్ల ట్యాంకుకు 3-4 క్యాప్స్ (75-100) నానో యూరియాను కలిపి పిచికారీ చేయాలి. నానో యూరియా వినియోగంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించడానికి కృషి చేస్తుంది. నానో యూరియా రైతులకు ఆర్థికంగా లాభదాయకంగా ఉండటమే కాకుండా, స్థిరమైన మరియు పర్యావరణహిత వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహిస్తుందని రైతులు ఈ విషయాన్ని ఎరువును సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడులను సాధించాలని అని మండల వ్యవసాయ అధికారిని బి.భానుశ్రీ తెలిపారు.

## నిజామాబాద్ జిల్లా కలెక్టర్ మార్పు

### – నూతన కలెక్టర్‌గా వినయ్ కృష్ణారెడ్డి

నిజామాబాద్, జూన్ 12: (ప్రజాజ్యోతి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనలో కీలక మార్పులు చేస్తూ జిల్లా కలెక్టర్ల బదిలీలకు సంబంధించిన ఉత్తర్వులను జారీ చేసింది. ఈ క్రమంలో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును బదిలీ చేస్తూ, ఆయనను స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ శాఖకు ప్రత్యేక కార్యదర్శిగా నియమించింది. నూతన కలెక్టర్‌గా వినయ్ కృష్ణారెడ్డి ఐఏఎస్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. త్వరలోనే ఆయన జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.

**జిల్లా ఇంచార్జి మంత్రిగా సీతక్క**

నిజామాబాద్ జిల్లా ఇంచార్జి గా ఉన్న జూపల్లి కృష్ణ రావు స్థానం లో మంత్రి సీతక్క ను నియమిస్తూ మరో జీవో జారీ చేశారు.

## పీచే ర్యాగడ్ ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమం




**జహీరాబాద్, జూన్ 12( ప్రజా జ్యోతి న్యూస్ )** గురువారం నాడు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీచే ర్యాగడ్ నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పట్లోళ్ల సురేష్ అధ్యక్షతన మేఘ బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు. ప్రజా ప్రతినిధులు మరియు విద్యార్థుల తల్లిదండ్రు లు తమ తమ అభిప్రాయాలను వ్యక్త పరిచినారు. వీరి అభిప్రాయాల తదనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పట్లోళ్ల సురేష్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు పాఠశాల లోనే పునాది పడుతుందన్నారు. విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే అవకాశం కేవలం మా ఉపాధ్యాయులకే దక్కిందన్నారు. వారి బంగారు భవిష్యత్తుకు మార్గం పడాలంటే కమిటీ సభ్యుల సహకారం, ప్రజా ప్రతినిధుల అండ మరి ముఖ్యంగా విద్యార్థుల తల్లి దండ్రుల సహకారం ఉండాలన్నారు. అప్పుడే విద్యార్థులకు విద్యతోపాటు నైతిక విలువలు నేర్పి నేటి బాలలే రేపటి పౌరులుగా మా ఉపాధ్యాయులు తీర్చిదిద్ది సమాజసేవ మరియు దేశ సేవ కొరకై పంపుతారన్నారు. ఈ సమావేశం తదుపరి పాఠశాల విద్యార్థులకు బడిబాట రోజువారి కార్యక్రమంలో భాగంగా కమిటీ సభ్యుల మరియు ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు మరియు యూనిఫామ్ లను పాఠశాల విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పట్ల సురేష్ తో పాటు పాఠశాల సహా ఉపాధ్యాయులు ఎం.గురు లింగయ్య, శ్రీ షేక్ వలి, ఎల్ సి మేడం, పద్మ అయ్య, శరణప్ప, స్వాతి మేడం, హెప్సిబా మేడం తో పాటు పాఠశాల విద్యా కమిటీ మాజీ చైర్మన్ కె కృష్ణ పాల్గొన్నారు.

## రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

– భూ సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం

– తహసిల్దార్ బాల లక్ష్మి




**వెల్దుర్తి ప్రజా జ్యోతి జూన్ 12** భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని,హౌ రైతులు ఈ అవకాశాన్నిహౌ సద్వినియోగం చేసుకోవాలని వెల్దుర్తి తహసిల్దార్ బాల లక్ష్మిహౌతెలిపారు. గురువారం వెల్దుర్తి మండల కేంద్రంలోహౌరైతు వేదికలోహౌనిర్వహించిన రెవెన్యూ సదస్సుకుహౌహౌజరై దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇప్పటివరకు 283 టోకెన్లు జారీ చేయగా 190 దరఖాస్తులు స్వీకరించినట్లు, మిగతావి ప్రక్రియలో ఉన్నట్లు తెలిపారు.మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని, నెల రోజుల్లోపు సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.భూ సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు రెవెన్యూ సదస్సులో స్వీకరించి భూభారతి కొత్త చట్టం ప్రకారం అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ రాజ్యలక్ష్మి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లుహౌనర్సింగ్ యాదవ్ , సర్వేయర్ శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## జూన్ 15న వైదిక పాఠశాల ప్రవేశ పరీక్ష



**జహీరాబాద్, జూన్ 12( ప్రజా జ్యోతి న్యూస్ )** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ ఝరాసంగం మండలంలోని బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ వైదిక పాఠశాల ప్రవేశ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు పాఠశాల వ్యవస్థాపకులు సిద్దేశ్వరానందగిరి మహారాజ్ పేర్కొన్నారు. ఇప్పటివరకు ఉమ్మడి రాష్ట్ర నుంచి200 వరకు దరఖాస్తులు వచ్చాయని ఎవరైనా ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులకు ఈనెల 15న ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆరు సంవత్సరాల పాటు వివిధ అంశాలపై ప్రవేశ, వర, ప్రవర కోర్సుల తోపాటు యోగ, ధ్యానం, భజన, వాయిద్యం, పై శిక్షణ ఇవ్వనున్నారు.

## ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు

– జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి – మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్

– కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహేష్ రెడ్డి




**వెల్దుర్తి ప్రజా జ్యోతి జూన్ 12** తెలంగాణ రాష్ట్రంలో పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా వెల్దుర్తి మండలంలోని పలు గ్రామాల్లో నర్సాపూర్ నియోజకవర్గహౌకాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి సాకారంతో 120 మంది లబ్ధిదారులకుహౌ ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలనుహౌ అందజేశారు. గ్రామాల వివరాలు శెట్టిపల్లి 15,రామయిపల్లి 15,ఉప్పులింగపూర్ 10,బండపోసంపల్లి 09,ఎదులపల్లి 09,అరేగూడెం 09,బస్వాపూర్ 08,మంగళపర్తి 15,మానేపల్లి 30. మొత్తం తొమ్మిది గ్రామాల్లో లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఈ సందర్భంగా వారు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఆయా గ్రామాలలోని పంచాయతీ కార్యదర్శులు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు ఫిషర్మెన్ కార్యదర్శి తలారి మల్లేష్, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు

– కాంగ్రెస్ మండల అధ్యక్షులు మల్లేష్ గౌడ్




**కొల్చారం ప్రజా జ్యోతి జూన్ 12 :** రాష్ట్రంలో పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా కొల్చారం మండలంలోని పలు గ్రామాల్లో నర్సాపూర్ నియోజకవర్గహౌ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి సాకారంతో 120 మంది లబ్ధిదారులకుహౌఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలనుహౌ అందజే సినట్టు మండల పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా అధ్యక్షులు మల్లేష్ గౌడ్, సీనియర్ నాయకులు దేవన్న గారి శేఖర్ లు మాట్లాడుతూ నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేశారు.ఈ పంపిణీలో ఆయా గ్రామాలలోని పంచాయతీ కార్యదర్శులు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో ఒకటైన ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం ఎదురుచూస్తున్న నిరుపేదలకు నేటి నుంచి కొల్చారం మండలంలో కొల్చారం, కిష్టాపూర్ తో పాటు మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని లాంఛనంగా ప్రారంభించి లబ్ధిదారులకి అన్ని గ్రామ పంచాయతీలలో ఇందిరమ్మ కమిటీల ద్వారా గ్రామ పంచాయతి సెక్రెటరీ ఆధ్వర్యంలో ప్రొసీడింగ్స్ పంపిణి చేయడం జరిగింది. మండల వ్యాప్తంగా సుమారుగా 317 ఇండ్లు మంజూరు కాగా అందులో కొన్ని సాంకేతిక కారణాలవల్ల రానందున తిరిగి మళ్లీ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పథకం వర్తింపజేసి మిగిలిన లబ్ధిదారుల్లో కూడా ఇందిరమ్మ ఇళ్ల పథకం మంజూరుకు కృషి చేస్తామన్నారు. మండలంలోని అన్ని గ్రామ శాఖ అధ్యక్షులు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు కూడా పాల్గొని విజయవంతంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించారు. నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీలలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ముఖ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మండలం పార్టీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.మండలానికి మంజూరైన ఇండ్లు సరిపోవని ఇన్చార్జికి తెలపడంతో మరికొన్ని ఇండ్లు మంజూరుకు కృషి చేస్తానని రాజిరెడ్డి హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇట్టి అవకాశాన్ని ప్రతి గ్రామ నిరుపేద కుటుంబాలు సద్వినియం చేసుకొని ఇందిరమ్మ రాజ్యమే లక్ష్యంగా ప్రజాపాలన నడుస్తున్న సమయంలో ప్రతి పక్షాలకు కూడా గౌరవప్రదమైన లక్ష్యంతోనే కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గంగ సాని మహేశ్వర్ రెడ్డి, బాలరాజు, అక్రమ్, పంచాయతీ కార్యదర్శి మమత, హౌసింగ్ ఏఈ సుష్మ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కమ్మరి జ్యోతి, నవీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కమ్మరి భాస్కర్, జుర్రు సంతోష్, లబ్ధిదారులు పాల్గొన్నారు. అలాగే చిన్నగన్పూర్లో ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు లబ్ధిదారులకు అందజేశారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయం.. నియోజకవర్గ అభివృద్దే లక్ష్యం

– ఎమ్మెల్యే మైనంపల్లి



**మెదక్ ప్రజాజ్యోతి, 12 జూన్ :** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మెదక్ నియోజకవర్గ అభివృద్ధి అగ్రగామిగా నిలిపేందుకు విశేష కృషి మెదక్ నియోజకవర్గ శాసనస భ్యులు మైనంపల్లి రోహిత్ రావుగురువారం శంకరంపేట మండల కేంద్రంలో రాదేసేమ్ ఫంక్షన్ హాల్ నందు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదా రులకు 420 మంజూరి పత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ గత పాలకులు పదేళ్ల కాలంలో కనీసం ఒక ఇల్లు కూడా ఇవ్వలేదని ఈరోజు మన మెదక్ నియోజకవర్గ వ్యాప్తంగా ఏ మండలానికి వెళ్లి ఏ గ్రామం పోయినా చూసిన గతంలో ఇందిరమ్మ రాజ్యం లో ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లు దర్శనమిస్తాయని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తర్వాతే మెదక్ నియోజకవర్గంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైనవని అన్నారు. ఎన్నికల ముందు ఎన్నికల తర్వాత ఒకలాగా చేసే పద్ధతి మా ప్రభుత్వా నికి కాదని ,మీ ఇంట్లో ఒక కుటుంబ సభ్యుని లాగా ప్రజా సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. చెప్పిన విధంగానే అభివృద్ధి సంక్షేమ సేవా కార్యక్రమాలు చేపట్టి మెదక్ నియోజకవర్గాన్ని బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తున్నా మన్నారు .విద్యా ,వైద్యం ప్రధాన అజెండాగా చేసుకునే పిల్లలకు నాణ్యమైన గుణాత్మక విద్య అందించాలని రామాయంపేట మెయిన్ రోడ్ లో 25 ఎకరాలలో 200 కోట్ల రూపాయలు వ్యయంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మించుకునే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ మాణిక్యం,ఇతర ప్రజాప్రతినిధులు ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులు పాల్గొన్నారు

## వర్షాల వానతో జోరుగా సాగిన వ్యవసాయ పనులు

– నారాయణఖేడ్ రైతుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది



**నారాయణఖేడ్:** ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ రైతుల ముఖాల్లో చిరునవ్వు తీసుకొచ్చింది. కాలాన్ని కాయలుగా మార్చే వర్షాలు వేగంగా కురవడంతో నారాయణఖేడ్ నియోజకవర్గంలోని రైతులు జోరుగా వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. మట్టి మిగులుతూ, లోతైన గట్లూ నిండిపోతూ భారీ వర్షాలు కురవటంతో గ్రామాలన్నీ కొత్త శోభను దాల్చాయి. ఈ పరిస్థితులను ఆసరాగా చేసుకొని పత్తి పంట, కంది, పెసర, మినుము వంటి పంటల సాగు జోరుగా సాగుతోంది. "పని చేస్తూనే పాటలు పాడుతూ" వ్యవసాయ భూముల్లో రైతులు కనపడడం ఈరోజుల్లో ఓ అందమైన దృశ్యంగా మారింది. గ్రామాల తీరాలు ట్రాక్టర్లు మోగుతుంటే, గడ్డలను కలిచే ఊపిరులా రైతుల చేతుల్లో రాట్నాలు తళుక్కుమంటున్నాయి. కాళ్ళకు మట్టిమాసినా, గుండెల్లో ఆశలు నింపుకున్న రైతులు, ఈ సీజన్ పంట బాగా వొస్తుందని ఆశాభావంతో పనిచేస్తున్నారు. ఏటా వర్షాభావంతో కష్టపడే ఈ ప్రాంత రైతులు, ఈసారి ఎడతెరిపిలేని వర్షాల జలగాత్రంతో ఊపిరి పీల్చుకున్నట్లు కనిపిస్తున్నారు. వర్షపాతం మామూలు కన్నా ఎక్కువ నమోదవటంతో ఈ ప్రాంతపు చెరువులు, వాగులు నిండిపోయాయి. పల్లెల చుట్టూ నీటి మడుగులు అలవోకగా మెరిసిపోతూ పల్లె జీవితానికి కొత్త ఊపిరి ఇస్తున్నాయి. రైతుల కుటుంబాలన్నీ ఒకే కోరికతో ముందుకు సాగుతున్నాయి ౹ ఈసారి పంట బాగా పండాలనే ఆశ. పంటలు సాగుచేసే వేళ పల్లెలన్నీ పండుగ వాతావరణాన్ని తలపిస్తున్నాయి. పిల్లలు పొలాల్లో పరిగెత్తడం, పెద్దలు నీటి తడితో మట్టి నురుగులో పాదాలు మునిగించడం, మహిళలు పొలాల వద్ద గిత్తలు పట్టి పనులు చేయడం

## అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం

– అంగన్వాడి కేంద్రాల్లో ఆటపాటలతో విద్య

– ఐసిడిఎస్ సిడిపిఓ హేమాభార్గవి



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 12:** అంగన్వాడి కేంద్రంలో పిల్లల్లో సృజనాత్మకను వెలికి తీసి ఆటపాటల ద్వారా విద్య నేర్పించడం జరుగుతుందని ఐసిడిఎస్ నర్సాపూర్ ప్రాజెక్ట్ సి డి పి ఓ హేమా భార్గవి అన్నారు.గురువారం శివ్వంపేట మండలం దొంతి,దంతాన్ పల్లి, కొంతన్ పల్లి గ్రామాలలో అంగన్వాడి బడిబాట కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు.అనంతరం మొక్కలు నాటారు.ఈ సందర్భంగా హేమ భార్గవి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో ప్రీస్కూల్ ద్వారా పిల్లలకు ఆటపాటలతో తెలుగు,ఇంగ్లీష్ మీడియం లో విద్యాబోధన చేస్తున్నామని తెలిపారు. పిల్లలను సృజనాత్మకతను వెలికి తీసి వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వం అంగన్వాడీల అభివృద్ధికి కృషి చేస్తూ పిల్లలకు ఉచిత పుస్తకాలు,ఆట వస్తువులు,యూనిఫామ్స్ పంపిణీ చేస్తుందని అన్నారు,పిల్లలు,తల్లులు, గర్భిణీలకు నాణ్యమైన పోషకాహారాన్ని అందిస్తున్నామని చెప్పారు.తల్లిదండ్రులు తమ పిల్లల్ని అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ మండల సూపర్వైజర్లు సంతోష,వసుమతి అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## వెల్దుర్తి ఉన్నత పాఠశాలలో పాఠ్య పుస్తకాలు పంపిణీ

– మండల విద్యాధికారి యాదగిరి – ప్రధానోపాధ్యాయులు సాంబయ్య



**వెల్దుర్తి ప్రజా జ్యోతి జూన్ 12** వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మండల విద్యాధికారి అరికల యాదగిరి ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోటు బుక్స్ మరియు ఒక జత దుస్తులు పంపిణీ చేయడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు సాంబయ్య తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొదటిరోజు పాఠశాలకు దాదాపుగా 250 మంది విద్యార్థులు హాజరు కావడం జరిగిందన్నారు. విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు రావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, వెంకటస్వామి, నరసింహారెడ్డి, చార్లెస్ అర్చన, నవనీత, అమూల్య, సునీత, శైలజ,పద్మజ, వెంకటరెడ్డి, ధనరాజ్, వాణిశ్రీ, జయసుధ, విజయ్, ప్రశాంతి, రేణుక, రాము, రాధిక ప్రియదర్శిని పాల్గొన్నారు.

## విద్యార్థులు నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

– ఎంపీ సురేష్ షెట్కర్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి





**నారాయణఖేడ్:** మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డా. సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం నారాయణఖేడ్ పట్టణంలోని రేమాన్ ఫంక్షన్ హాల్లో షాహిన్ గ్రూప్ ఇన్స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన పర్సనాలిటీ డెవలప్మెంట్ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి అన్ని రంగాల్లో రాణించాలన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, సోషల్ మీడియా, మొబైల్ వాడకాన్ని నియంత్రించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మోటివేషనల్ స్పీకర్ కుమార్ మున్వర్ ముజామ్ మాట్లాడుతూ, విద్యార్థి జీవితం నాలుగు చక్రాల వాహనంలా ఉందని, గురువు, తల్లిదండ్రులు, పాఠశాల మేనేజ్మెంట్ వంటి ప్రతి అంశం సమన్వయంతోనే విద్యార్థి ఉన్నత శిఖరాలకు చేరుతాడన్నారు. ఈ కార్యక్రమంలో షాహిన్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ ఖదీర్, నారాయణఖేడ్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కర్, కాంగ్రెస్ నాయకులు రషీద్, తాహిర్ అలీ, బరిసెట్ తదితరులు పాల్గొన్నారు.

## వర్గల్ క్షేత్రంలో మూలా నక్షత్ర విశేష పూజలు

ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో గురువారం మూలా నక్షత్ర విశేష పూజలు వైభవంగా జరిగాయి.



ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో తెల్లవారుజామున వేద పండితులు మూల ఉత్సవానికి అంకురార్పణ చేయగా, అనంతరం అమ్మవారికి విశేష అభిషేకము, ప్రత్యేక పూజలు, అలంకరణ, చండీ హెూమం, లక్ష పుష్పార్చన తదితర కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా క్షేత్రానికి తరలివచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు.

## రూప్ ఖాన్ పేటలో అమ్మ మాట.. అంగన్వాడీ బాట





**పరిగి, జూన్ 12 (ప్రజాజ్యోతి) :** అంగన్వాడీ కేంద్రాలలో ఐసిడిఎస్ వికారాబాద్ జిల్లా ప్రాజెక్టు లో భాగంగా 2025-26 విద్యా సంవత్సరానికి గానూ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని సీడీపీఓ మెహెరున్నిసా బేగం తెలిపారు. ఇందులో పరిగి మండలం రూప్ ఖాన్ పేట లో అమ్మ మాట.. అంగన్వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి తల్లి ఒడి విడిచిన ఐదేండ్ల లోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించేందుకు అడ్మిషన్ డ్రైవ్ చేపట్టారు. బడి బాట కార్యక్రమంలో భాగంగా ఐదేండ్లు దాటిన అంగన్వాడీ చిన్నారులను పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రంలో ఆటలు, పాటలు కథలతో పాటు తెలుగు, ఇంగ్లీష్ భోదన అలాగే మానసిక వికాసం, మేధో శక్తిని పెంపొందించే స్వేచ్ఛ, కీడ్స్ కేర్ ను తలపించే వాతావరణం అంగన్వాడీ కేంద్రంలో వుంటుందని సీడీపీఓ గ్రామస్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ మెహెరున్నిసా బేగం తోపాటు సూపర్ వైజర్ నిర్మల, ఏడ్బ్యూటి సుమిత్ర దేవి, అరుణమ్మ, చిన్నారులు, మహిళలు పాల్గొన్నారు.

## పాఠశాల ప్రారంభం రోజున విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం



**పరిగి, జూన్ 12 (ప్రజాజ్యోతి) :** పరిగి మండలంలోని సుల్తాన్ పూర్ తండాలో పాఠశాల ప్రారంభం రోజున విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పుస్తకాలు అలాగే ప్రత్యేకంగా ఈ సంవత్సరం నుండి నోట్ బుక్కులు ఇవ్వడం జరుగుతుందని, అదేవిధంగా విద్యార్థులకు న్యాయమైన భోజనం అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులను ప్రతిరోజు పాఠశాలకు పంపించాలని వారిని సాయంత్రం విద్యార్థులు హోంవర్కులు చేసుకునే విధంగా విద్యార్థులను ప్రోత్సహించాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రభుత్వము అందించిన పుస్తకాలను విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యూసుఫ్, ఉపాధ్యాయులు మంచనపల్లి శ్రీనివాస్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రివర్స్ గేర్ ట్రాక్టర్ పోటీలు విజయవంతం





**యాలాల్ జూన్ 12 ప్రజా జ్యోతి :** సోలిపురం కృష్ణారెడ్డి జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న రివర్స్ గేర్ ట్రాక్టర్ ట్రాలీ పోటీలు విజయవంతంగా ముగిశాయని పోటీ నిర్వాహకులు పవన్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని చెన్నారం గ్రామంలో నిర్వహించిన పోటీలను ఎస్సై గిరి ప్రారంభించారు. అనంతరం రైతులు యువకులు పెద్ద ఎత్తున ఈ పోటీల్లో పాల్గొన్నారు. 67 మంది పోటీల్లో పాల్గొనగా మొదటి ప్రైస్ లక్ష్మీనారాయణపూర్ గ్రామానికి చెందిన రమేష్ కైవాసం చేసుకొని ప్రైజ్ మనీ గా రూపాయలు 4000, రెండవ ప్రైజ్ ను ముకుందాపూర్ పకీరప్ప కైవసం చేసుకుని ప్రైజ్ మనీగా రూపాయలు 2000 పొందాడు. మూడో ప్రైజ్ విజేతగా తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన క్రిష్టప్ప నిలిచి రూపాయలు వెయ్యిని కైవసం చేసుకున్నాడు. అనంతరం నిర్వాహకులు విజేతలను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు అనిల్ మాజీ సర్పంచ్ శివకుమార్ తిమ్మాయపల్లి అమర్నాథ్ రెడ్డి కోకట్ హనుమంతు రెడ్డి గ్రామస్తులు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది

## అతిథి అధ్యాపకుల పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**– డైట్ ప్రిన్సిపాల్ కె.రామాచారి**



**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 12(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణా సంస్థ వికారాబాద్ యందు ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపకుల పోస్టుల బర్తీకి ధరకాస్తులు ఆహ్వానిస్తునట్లు జిల్లా విద్యా శిక్షణ సంస్థ ప్రిన్సిపాల్ కే.రామాచారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిలాసఫీ సోషియాలజీ, సైకాలజీ, తెలుగు, ఆంగ్లంలో 2 ఖాళీలు, మాథెమాటిక్స్ పెడగాగి, సైన్స్ అండ్ పెడగాగి, సోషల్ సైన్స్ పెడగాగి, వ్యాయామ విద్యా, విసువల్ ఆర్ట్స్ తోపాటు పెర్ఫామింగ్ ఆర్ట్స్ అలాగే ఉర్దూలో ఫిలాసఫీ, సోషియాలజీ, ఉర్దూ లాంగ్వేజ్, మాథెమాటిక్స్ పెడగాగి, సైన్స్ అండ్ పెడగాగి, సోషల్ సైన్స్ పెడగాగి, సంబంధించి 15 పోస్టులకు ఈనెల 13 నుంచి 19 లోగ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విశ్రాంత అధ్యాపకులు 65 సంవత్సరాలు మించకూడదని, నిరుద్యోగ అభ్యర్థులు తగిన సబ్జెక్టులో పీజీ తో పాటు ఎంఎడ్ వారు అరులన్నారు. మిగతా వివరాలకు 9441071533 నంబరులో సంప్రదించాలని ఆయన తెలిపారు.

## తాండూరు పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి

**– రెండు కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**– డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే**





**తాండూర్ జూన్ 12 ప్రజాజ్యోతి :** తాండూరు పట్టణ సమగ్ర అభివృద్ధికి ఎన్ని నిధులైన మంజూరు చేసేందుకు వెనకాడేది లేదని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రోజు తాండూరు పట్టణంలోని విలియం మూన్ చౌరస్తా సమీపంలోని రవాణా శాఖ అధికారి కార్యాలయం నుండి రాయల్ కాంట వరకు రూ 21 లక్షల వ్యయంతో నిర్మించే సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిదంగా ఆదర్శ్ నగర్ పాతకుంటలోని వినాయక కన్వెన్షన్ నుండి రైల్వే అండర్ బ్రిడ్జి వరకు రూ.2 కోట్ల నిధులతో నూతనంగా నిర్మించే సైడ్ డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక నాయకులు, మున్సిపల్ అధికారులతో కలిసి సైడ్ రైన్ పనులను చేపట్టే ప్రాంతాన్ని పరిశీలించారు. ఇట్టి పనులను త్వరలోనే ప్రారంభించి పనులు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, ప్రజా ప్రతినిధులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి

**అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ సుధీర్**

**వికారాబాద్ ప్రతినిధి జూన్ 12(ప్రజా జ్యోతి):** సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎం.సుధీర్ అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో దోమల ద్వారా సంక్రమించే వ్యాధుల నియంత్రణకై జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. సందర్భంగా అధనపు కలెక్టర్ ఎం.సుధీర్ మాట్లాడుతూ... వర్షాకాలంలో దోమ కాటు వల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్య లాంటి వ్యాధులు రాకుండా తగు జాగ్రత్త తీసుకోవాలి అన్నారు. సీజనల్ వ్యాధులపై ప్రణాళిక బద్ధంగా కార్యచరణ రూపొందించుకొని ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన తెలిపారు. వసతి గృహాలు, పాఠశాలల్లో ప్రత్యేకంగా ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని అదేవిధంగా ముందస్తుగానే జ్వరము, దగ్గు, జలుబుకు సంబంధించిన మందులను అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య అధికారుల సూచించారు. ప్రతిరోజు ఇంటింటి సర్వే నిర్వహించి ఎలాంటి వ్యాధికి గురయ్యారో నిర్ధారణ చేసి మందులు అందించాలని ఆయన తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. నీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేస్తూ త్రాగునీటిని అందించాలని ఆయన తెలిపారు. గ్రామాల్లో మురుగు నీరు నిలవకుండా, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూనే ప్రజలను, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో సీజనల్ వ్యాధులను నివారించే అన్ని జాగ్రత్తలు చేపట్టాలని ఆయన తెలిపారు. గ్రామాల్లో డాక్టర్లు, ఆశా వర్కర్లు ఎప్పుడూ అందుబాటులో ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల సౌకర్యార్థం కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, సమాచార నిమిత్తం 9702705161 ను సంప్రదించ వలసిందిగా అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో




డిటిడిఓ కమలాకర్ రెడ్డి, డిబిసిడిఓ ఉపేందర్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శంకర్ నాయక్, డిప్యూటీ డిఎంహెచ్ఓ రవీంద్ర యాదవ్, వివిధ అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాల మిట్ట కోడూరులో ఘనంగా వెల్కమ్ డే







**– ప్రభుత్వ పాఠశాలల్లో అత్యున్నత విద్యా ప్రమాణాలు**

**– పాఠశాల ప్రారంభం రోజే పుస్తకాలు నోట్ బుక్స్ యూనిఫార్మ్స్ పంపిణీ**

**– మండల విద్యాధికారి ఎం గోపాల్**

**పరిగి, జూన్ 12 (ప్రజాజ్యోతి) :** అత్యున్నత విద్యార్హతలు సమర్థత అంకిత భావం, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన జరుగుతుందని విద్యార్థినీ విద్యార్థులలో దాగివున్న అంతర్గత నైపుణ్యాలను సృజనాత్మకతను వెలికితీయడానికి ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేస్తున్నారని పరిగి మండల విద్యాధికారి ఎం గోపాల్ తెలియజేశారు. గురువారం వేసవి సెలవుల తర్వాత పాఠశాల ప్రారంభించడం జరిగింది. ఇట్టి సందర్భాన్ని పురస్కరించుకొని ప్రాథమిక పాఠశాల మిట్ట కోడూరులో ప్రధానోపాధ్యాయులు ఎండి ఉస్మాన్ అలీ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఘనంగా "వెల్కమ్ డే " సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి మండల విద్యాధికారి సీఎం గోపాల్ ముఖ్యఅతిథిగా హాజరై బడి ప్రారంభంలోనే విద్యార్థినీ విద్యార్థులకు పాఠ్యపుస్తకములు, నోట్ బుక్స్, యూనిఫార్మ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి పుస్తకములు, నోట్ బుక్స్, రెండు జతల యూనిఫార్మ్స్, నాణ్యత గల మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నట్లు తెలియజేశారు. పాఠశాలలో పండగ వాతావరణం కనిపించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఏ కృష్ణయ్య , ఎం నర్సింలు, రాజు, కవిత, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు లక్నాపురం శ్రీనివాస్, మధుసూదన్, శరత్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ శ్రీమతి అనిత, గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ లీడర్ అనంత రెడ్డి, యువజన సంఘాల నాయకుడు వెంకటేష్ గౌడ్, యువ నాయకుడు , శ్రీనివాస్ రెడ్డి, జర్నలిస్టు వేమన, అంగన్వాడీ టీచర్స్ శ్రీమతి పద్మమ్మ , చంద్రకళ, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని వెల్కమ్ డే సంబరాలను విజయవంతం చేశారు.

# బషీరాబాద్ మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై బ్లాక్ డస్టుతో మరమ్మత్తు పనులు చేయిస్తున్న సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్

**బషీరాబాద్ జూన్ 12 ప్రజాజ్యోతి :** బషీరాబాద్ మండల కేంద్రంలో సేవాలాల్ విగ్రహం నుంచి పాత పోలీస్ స్టేషన్ వరకు గుంతలే ఉన్నాయి వర్షం పడితే ఆగుంతలో నీరు నిలిచి నిత్యంతిరిగే వాహనదారులకు చాలా ఇబ్బందిగా ఏర్పడింది.

ఇట్టి విషయాన్ని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి దృష్టికి సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ తీసుకెళ్లగా వెంటనే ఆగుంతలకు మరమ్మతు పనులు చేయాలని ఆదేశించడంతో గురువారం రోజు బషీరాబాద్ మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై బ్లాక్ డస్ట్ తో పనులు ప్రారంభించడం దీంతో స్థానికులు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అనూఫ్, నరేష్ రాథోడ్, శ్రీకాంత్, కాజా, యువకులు తదితరులు పాల్గొన్నారు.





# కేసారంలో ఎమ్మార్వో ఎంపీడీవో చేతుల మీదుగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ పంపిణీ



**– ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య – ఎంపీడీవో విజయలక్ష్మి**

**– పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపి వారికి నాణ్యమైన విద్య అందేలా ప్రోత్సహించండి-ఎమ్మార్వో రవీందర్**

**మోమిన్ పేట్ జూన్ 12 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని కేసారం గ్రామంలో బుధవారం నాడు స్థానిక ఎమ్మార్వో రవీందర్ ఎంపీడీవో విజయలక్ష్మిలు ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు పిల్లలకు పాఠ్యపుస్తకాలు మరియు నోటు పుస్తకాలు అలాగే యూనిఫామ్ ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన నాణ్యమైన ఉపాధ్యాయులు ఉంటారు కాబట్టి వారి చేతనే మీ పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుంది కాబట్టి పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలకు పంపి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని వారు తల్లిదండ్రులకు తెలిపారు. అలాగే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడం జరిగింది పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలని వారు ఉపాధ్యాయులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో



ఎంపీడీవో విజయలక్ష్మి ఎమ్మార్వో రవీందర్ ఎంఈఓ మల్లేశంపంచాయతీ సెక్రెటరీ రవి, అంగన్వాడి టీచర్ నిర్మల అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పూలమ్మ భాగ్యలక్ష్మి, ఆశ కార్యకర్తలు శ్యామల లక్ష్మి, గ్రామ పెద్దలు చంద్రయ్య అనంతయ్య ఆనందం మహిపాల్ నాయక్ అలీ మరియు పాఠశాల ఉపాధ్యాయులు హెడ్మాస్టర్ మేఘమాల పరమేశ్వర్ మల్లమాంబ నారాయణ జర్నలిస్టు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ సత్యనారాయణ జన్మదిన వేడుకలు

**ఘనంగా డాక్టర్ సత్యనారాయణ జన్మదిన వేడుకలు**





**కుత్బుల్లాపూర్ జూన్ 12(ప్రజా జ్యోతి) :** హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ తుటే విజయ్ కుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ సత్యనారాయణ 80 వ జన్మదిన వేడుకలు అశోక చక్ర దివ్యాంగుల సంఘంలో ఘనంగా జరిగాయి, ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన బషీర్బాగ్ సీసీస్ ఏసిపి కిరణ్ కుమార్ సమక్షంలో కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యనారాయణ వృత్తిరీత్యా వైద్యులు అయినప్పటికీ వివిధ రకాల సంఘ సేవ కార్యక్రమాలలో విరివిగా పాల్గొంటారని తెలియజేశారు, ఇంత గొప్ప మహనీయుని జన్మదిన వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు, విశిష్ట అతిథిగా పాల్గొన్న ఓయూ జేఏసీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దరువు అంజన్న మాట్లాడుతూ సత్యనారాయణ సార్ ని ఆయన చేస్తున్నా వైద్య సేవలను గుర్తించి తెలంగాణ ప్రభుత్వం వైద్యరత్న అవార్డు ఇచ్చి అభినందించిందని తెలియజేశారు సిద్దిపేట జిల్లాలోని దుబ్బాక ప్రాంతంలో విశ్వకర్మ కుటుంబంలో జన్మించిన సత్యనారాయణ పేదల డాక్టర్ గా పిలువబడతాడని గుర్తు చేశారు, అనంతరం సత్యనారాయణ దంపత చేతుల మీదుగా వికలాంగులు 15 మందికి నిత్యవసర సరుకులు ఇవ్వడం జరిగింది, వికలాంగుల సంఘం అధ్యక్షుడు ఏసుబాబు ఇలాంటి కార్యక్రమం చేయడం సంతోషమని కొనియాడారు, ఈ కార్యక్రమంలో పద్మజా హాస్పిటల్ డైరెక్టర్ మధు రిమ, మదర్ థెరిస్సా పౌడర్ శ్రావణ్ కుమార్, హైకోర్టు లాయర్ సంజన, భాగ్యలక్ష్మి ఫౌండేషన్ అధ్యక్షుడు మాణిక్యాచారి, మాధవాచారి, కనుకచారి, రామాచారి, శివాజీ, కనుక చారి,మహేంద్ర ఆచార్యులు, భగవంతు చారి శ్రీనివాసచారి హనుమంత ఆచారి మనోహరాచారి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకే అధిక ప్రాధాన్యత

**– 618 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు**

**– సన్న బియ్యం, ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్**

**– ఇందిరమ్మ ఇండ్ల మహిళలు మధ్యవర్తులను నమ్మొద్దు**

**– ప్రతి సోమవారం లబ్ధిదారుడి ఖాతాలోకి డబ్బులు**

**– తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**

**– రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు రమేష్ మహారాజ్**





**తాండూర్ జూన్ 12 ప్రజాజ్యోతి :** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకే అధిక ప్రాధాన్యత ఇస్తుందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు రమేష్ మహారాజ్ లబ్ధిదారులకు సూచించారు. గురువారం రోజు తాండూర్ పట్టణ శివారులోని వీరశైవ సమాజం ఫంక్షనల్ నందు ఏర్పాటుచేసిన సమావేశానికి తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు రమేష్ మహారాజ్, వైశ్య కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కల్వ సుజాత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం కూడా ఎన్నో ఏళ్ళుగా ఎదురు చూస్తున్న పేదవారి సొంతింటి కళ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే నెరవేరిందని గుర్తు చేశారు. తాండూరు మండలానికి సంబంధించిన 618 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్( మంజూరు) పత్రాలను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పంపిణీ చేశామన్నారు.ప్రతి ఒక్కరికి ఇళ్ళు ఉండాలనే స్వప్నం కాంగ్రెస్ ప్రభుత్వంలో నెరవేరిందన్నారు.నేను ఎమ్మెల్యే గా బాధితులు తీసుకున్న తొలి రోజు రోజు నుండి ప్రతి పేదవాడి కళ నిజం చేయాలనేదే నా ముందున్న లక్ష్మన్నారు. నేడు ఇంత మంది మహిళ సోదరీమ ణుల కు ఒక అన్నలా, తమ్ముడిలా ఇండ్లు ఇస్తున్నానంటే ఇంతకు మించిన ఆనందం వేరొకటి లేదన్నారు.గత ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టిస్తామని మోసం చేసిందన్నారు. గత 10 సంవత్సరాలలో ఒక్కరికి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించలేదని విమర్శించారు.నేడు తాండూర్ నియోజకవర్గంలో ఇళ్లు లేని వారు ఎవ్వరూ కూడ ఉండొద్దు అనేదే నా కళ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మనకు దగ్గరగానే ఉన్నారని కావలసినన్ని ఇండ్లు తెచ్చుకుందామన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారులు ఎవరు కూడా మధ్యవర్తులకు డబ్బులు ఇవ్వొద్దన్నారు. ఇల్లు నిర్మించుకున్న ప్రతి లబ్ధిదారుడికి సోమవారం రోజున నాలుగు విడతల్లో రూ.5 లక్షల సహాయం విడతలవారీగా అందిస్తామన్నారు. మొదటి బిల్లు బేస్మెంట్ నిర్మించిన తర్వాత రూ 1 లక్ష రూపాయలు, రెండవ బిల్లు స్లాబ్ లెవెల్ గోడలు కట్టిన తర్వాత రూ 1 లక్ష రూపాయలు, మూడవ బిల్లు స్లాబ్ పూర్తి అయినా తర్వాత రూ 2 లక్షలు, నాల్గవ బిల్లు ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత రూ 1లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారున్ని ఖాతాకి జమ చేయడం జరుగుతుందన్నారు. తాండూరు నియోజకవర్గంలో దాదాపుగా రూ 1000 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి దారాసింగ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ సంపత్ కుమార్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉత్తం చంద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జెన్నె నాగప్ప, శరణు బసప్ప, రాజ్ కుమార్, వడ్డె శ్రీనివాస్, గుర్రంపల్లి రాందాస్, హర్షవర్ధన్ రెడ్డి, హరీశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉదయ భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు,మహిళా లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కమిషనర్ మేడం.. జర దేఖో..

### కాలనీ రోడ్లను మింగుతున్న అక్రమార్కులు. ఇకనైనా చర్యలు తీసుకోరా మేడం?

జగిత్యాల్ టౌన్,జూన్ 12, (ప్రజాజ్యోతి)

జగిత్యాల పట్టణంలోని 25వ వార్డు తులసి నగర్ లో కొన్ని సంవత్సరాల నుండి ఉన్న రోడ్డును కొందరు ఆక్రమణకు గురి చేశారు.మునిసిపల్ వారు వేసిన డ్రైనేజీ లైను అలాగే కరెంటు లైన్ వాటర్ పైప్ లైన్ కూడా ఉంది. సుమారుగా ఒక 20



కుటుంబాలు జీవిస్తున్నాయి. కొందరు ఇదే అదునుగా చూసి ఏకంగా డ్రైనేజీ లైన్ కూల్చివేశారు. ఏకంగా రోడ్డుకు మధ్యలో బేస్మెంట్ కాంపౌండ్ వాల్ కట్టడం జరిగింది. కాలనీవాసులకు తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నారు అని స్థానికంగా నివసించే ప్రజలు వాపోతున్నారు. స్థానికంగా నివసించే ప్రజలకు వెళ్లే రహదారిని ఇలా మూయడం మూలంగా వాహనదారులకు, వాహన చోదలకు, బాటసారులకు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. జగిత్యాల మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతున్న తరుణంలో, ఇలాంటి ఆక్రమణల వల్ల టౌన్ మున్సిపాలిటీకి చెడు పేరు వస్తు అభివృద్ధి లో శూన్యంగా కళ్ళకు కనబడుతుంది అని వార్డు ప్రజలు వాపోతున్నారు. మునిసిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన అధికారులు సదురు కబ్జా చేసిన రోడ్డు కన్నెత్తి చూడకపోవడం స్థానిక ప్రజలలో చర్చనీయాంశంగా మారింది. అధికారులు ఇప్పటికైనా రోడ్డుకు మధ్యలో నిర్మించిన ఆ గోడను తొలగించి వార్డు ప్రజలకు న్యాయం చేయాలని వార్డు ప్రజలు కోరుకుంటున్నారు.

## అరుదుగా దొరికే రక్తాన్ని దానం చేసినా శ్రీనివాస్.

మెట్ పల్లి ప్రతినిధి,జూన్ 12, ప్రజా జ్యోతి :

ఎబి నెగటివ్ ప్రతి వెయ్యి మందిలో ఒక్కరికి ఉండే బ్లడ్ గ్రూప్, అలాంటి బ్లడ్ గ్రూప్ కలిగిన రక్తదాత అత్యవసర సమయంలో స్పందించిన శ్రీనివాస్. పట్టణంలోని శ్రీ గణేష్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న లక్ష్మీ అను మహిళకు



అత్యవసర చికిత్స నిమిత్తం ఎబి నెగటివ్ రక్తం ఎక్కించాలని డాక్టర్ చెప్పడంతో అత్యంత అరుదుగా దొరికే బ్లడ్ గ్రూప్ కాబట్టి పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ అమ్మా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు పుల్ల శ్రీనివాస్, రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్ ని సంప్రదించగా జగిత్యాల పట్టణంలోని కనెక్ట్ దయగ్నోస్టిక్ లో విధులు నిర్వహిస్తున్న కోరుట్ల పట్టణానికి చెందిన శాశ్వత రక్తదాత కట్ట శ్రీనివాస్ ని సంప్రదించగా శ్రీనివాస్ వెంటనే స్పందించి మెట్పల్లి పట్టణంలోని బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది.అత్యంత అరుదుగా ఉండే రక్తాన్ని అత్యవసర సమయంలో 11 సార్లు మెట్పల్లి, జగిత్యాల, కరీంనగర్, నిజామాబాద్ వంటి ప్రదేశాలలో రక్తదానం చేసి ప్రాణధాతగా నిలిచిన కట్ట శ్రీనివాస్ ని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, అమ్మా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు పుల్ల శ్రీనివాస్ , రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్, సామాజిక సేవకుడు మ్యాకల అభినవ్, పేషెంట్ బంధువులు సన్మానించి ప్రశంసాపత్రాన్ని అందించారు.

## ఘాట్ పై ఆదమరిస్తే అంతే సంగతులు!

బీర్ పూర్, జూన్ 12,( ప్రజాజ్యోతి)

బీర్ పూర్ ఘాట్ పై మూలమలుపులుహోషోమాదకరంగా ఉన్నాయి. మిషన్ భగీరథ ట్యాంకు సమీపంలో మూలమలుపు అత్యంత ప్రమాదకరంగా ఉంది.



ఎదురెదురుగా వచ్చే వాహనాలు అస్సలు కనిపించవు. ఘాట్ పైఘోక ఇరికిరుకుఘోడ్లతో వాహనాలు ఎదురెదురుగా వస్తే పక్కకు ఆగాల్సిందే లేకపోతే అంతే సంగతులు భవిష్యత్తులో బీర్ పూర్ ఘాట్ పై ప్రమాదకర మలుపులను తొలగించకపోతే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.మూలమలుపులు తగ్గించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం

మల్యాల ,మే 12, ప్రజా జ్యోతి:

ముత్యంపేట గ్రామం కొండగట్టు శివారులో గుర్తుతెలియని మృతదేహం గురువారం లభ్యం అయింది. పోలీసు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొండగట్టు శివారులో గల వెల్మ సంఘం సంక్షేమ మండలి దగ్గర గురువారం సాయంత్రం అటుగా వెళ్లిన వ్యక్తులకు ఒక గుర్తు తెలియని మగ శవం కనిపించడంతో ముత్యంపేట కారోబార్ పైడి రాజేశ్వర్ సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న కరోబార్ పైడి రాజేశ్వర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు. మృతుడు ఎవరు? ఇక్కడికి ఏలా వచ్చాడు? ఏలా మరణించాడు? అనే పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## ప్రస్తుతం ఉన్న విద్యా వ్యవస్థ - విశ్లేషణ మరియు తీసుకోవలసిన చర్యలు

### విద్య వేత్త గంప విజయ్ కుమార్

జగిత్యాల, జూన్ 12, ప్రజాజ్యోతి:

విద్య అనేది వ్యక్తి వ్యక్తిత్వ వికాసానికి, సమాజ అభివృద్ధికి మూలస్తంభం. కానీ ప్రస్తుతం మన దేశ విద్యావ్యవస్థలో అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. జ్ఞానం పొందేందుకు గాక, ఉద్యోగం పొందటమే విద్యాశాఖ ప్రధాన ఉద్దేశంగా మారింది. దీని వలన విద్య యొక్క అసలు ఆత్మా – మానవతా విలువలు, నైతికత, జ్ఞానార్జన అనే లక్ష్యాలు పక్కన పడిపోతున్నాయి.

ప్రస్తుత విద్యా వ్యవస్థలో ఉన్న ప్రధాన సమస్యలు:

గ్రేడ్ మరియు మార్కులపై దృష్టి:
విద్యార్థుల ప్రతిభను మార్కులతో మాత్రమే కొలవడం వలన వారిలో అసలైన సామర్థ్యం, క్రియాశీలత, పరిశోధనాసక్తి పెరగడం లేదు.

చిన్ననాటి నుండి పోటీ ఒత్తిడి:
చిన్న వయసులోనే పిల్లలు తీవ్ర పోటీకి లోనవుతున్నారు. ఇది మానసిక ఒత్తిడికి, ఆత్మహత్యా యత్నాలకు దారితీసే ప్రమాదం ఉంది.

గుణాత్మక బోధనలో లోపం:
చాలామంది ఉపాధ్యాయులు నిపుణులుగా మారకపోవడం, పాఠ్యపద్ధతులు పురాతనంగా ఉండడం వల్ల విద్యార్థుల లోతైన జ్ఞానార్జన లోపిస్తుంది.

అధునాతన సాంకేతిక పరిజ్ఞానం లోపం:
గ్రామీణ మరియు మున్సిపల్ స్కూళ్ళలో డిజిటల్ సదుపాయాలు లేకపోవడం వల్ల విద్యార్థులు ప్రపంచ స్థాయి నైపుణ్యాలను అలవర్చుకోవడంలో వెనుక పడుతున్నారు.

వ్యవస్థాపిత అవినీతి:
విద్యారంగంలో అనేక ప్రైవేట్ సంస్థలు లాభం కోసం నాణ్యతను పక్కన పెడుతున్నాయి. కేవలం డిగ్రీలే కాకుండా నిజమైన నైపుణ్యాలను అందించడంలో విఫలమవుతున్నాయి.

నైతిక విలువల పతనం:
విద్యార్థుల్లో నైతిక విలువలు, సామాజిక బాధ్యతాభావం తగ్గిపోతున్నాయి. దేశభక్తి, సహానుభూతి, సహకారం వంటి అంశాలు పాఠ్యాంశాల్లో తగ్గిపోయాయి.

ఉపాధ్యాయుల సమస్యలు:
తగిన గౌరవం లేకపోవడం, స్వేచ్ఛను లేకుండా పాలకులు, పాలనాధికారులు, తల్లిదండ్రుల ఒత్తిడికి లోనవడం వలన ఉపాధ్యాయులు తన పనిని పూర్తి స్థాయిలో నిర్వహించలేకపోతున్నారు.

తీసుకోవలసిన ముఖ్యమైన చర్యలు:

గుణాత్మక విద్యపై దృష్టి:
మార్కులకన్నా నైపుణ్యాభివృద్ధి, సమస్య పరిష్కరణ, పరిశోధనా దృక్పథం పెంపొందించే విధంగా విద్యావ్యవస్థను మారుస్తూ సిలబస్ రూపొందించాలి.

నైతిక విద్యను పాఠ్యాంశంలో భాగం చేయాలి:
విద్యార్థులకు హితబోధ, సామాజిక బాధ్యత, దేశసేవ, ప్రకృతి పరిరక్షణపై అవగాహన కలిగించేలా బోధన పద్ధతులు అమలు చేయాలి.

ఉపాధ్యాయ శిక్షణ పునర్నిర్మాణం:
ఉపాధ్యాయులు సాంకేతిక పరిజ్ఞానంలో, మానవ సంబంధాలలో నైపుణ్యం కలిగి ఉండేలా ప్రత్యేక శిక్షణలు ఇవ్వాలి.

సాంకేతిక విద్యను పెంపొందించాలి:
ప్రతి పాఠశాల, కళాశాలల్లో కంప్యూటర్, ఇంటర్నెట్, డిజిటల్ లాబ్స్, ఇ–లెర్నింగ్ వంటి సదుపాయాలు తప్పనిసరిగా ఉండాలి.

ప్రత్యక్ష అధ్యయన విధానాలు:
విద్యార్థులకు బోధన పద్ధతుల ద్వారా (ప్రాజెక్ట్స్, వర్క్‌షాప్స్, పరిశీలనాత్మక పాఠాలు) ప్రత్యక్ష అనుభవాలు ఇవ్వాలి.

ప్రైవేట్ విద్యాసంస్థల నియంత్రణ:
ప్రయివేట్ విద్యాసంస్థలు నాణ్యతాపరమైన విద్యను అందిస్తాయో లేదో పర్యవేక్షించేందుకు కఠిన నియమాలు అమలు చేయాలి.

తల్లిదండ్రుల అవగాహన:
పిల్లలపై మార్కుల కోసం ఒత్తిడి తెచ్చే తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.

సమాజ భాగస్వామ్యం:
విద్యావ్యవస్థకు సమాజమంతా తోడ్పాటు అవసరం. ప్రతీ వ్యక్తి విద్యాసౌకర్యాల అభివృద్ధికి కొంత చేయూత అందించాలి.

ముగింపు:
విద్య అనేది కేవలం ఉద్యోగం పొందే సాధనం కాకుండా, మంచి మనిషిని తయారు చేసే సాధనంగా మారాలి. దీనికోసం పాఠశాల స్థాయిలోనుండి ఉన్నత విద్య స్థాయి వరకు విద్యను సమగ్రంగా, సమసమాజ అభివృద్ధికి దోహదపడే విధంగా తీర్చిదిద్దాలి. లేకపోతే సాంకేతికంగా ఎదిగినప్పటికీ మానవతా విలువల నుంచి మనం దూరమవుతాం.

## ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన తప్పనిసరి

### విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగి ఉండాలని ఉద్దేశంతో పోలీస్ పాఠశాల యువ పౌరుల కోసం రోడ్డు భద్రత వినూత్న కార్యక్రమం.

జగిత్యాల టౌన్,జూన్ 12, (ప్రజాజ్యోతి)

ట్రాఫిక్ నియమాలపై విద్యార్థుల్లో చిన్నప్పటి నుండే అవగాహన పెంపొందిస్తే, రాబోయే రోజుల్లో బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దవచ్చుఅనే ఉద్దేశంతో "పోలీస్ పాఠశాల: యువ పౌరుల కోసం రోడ్డు భద్రత"అనే ప్రత్యేక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ బుధవారం రోజున స్థానిక ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ "పిల్లలు మన భవిష్యత్తు. వారికి ఇప్పుడు సరైన అవగాహన కల్పిస్తే, రేపటి సమాజం మరింత భద్రమవుతుంది అనే ఉద్దేశంతో "పోలీస్ పాఠశాల: యువ పౌరుల కోసం రోడ్డు భద్రత" కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులకు ట్రాఫిక్ నియమాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం:

- చిన్నారుల్లో రోడ్డు నియమాల పట్ల చైతన్యం పెంపొందించడం.
- విద్యార్థులపై జరిగే రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గించడం.
- విద్యార్థులను వారి ఇంట్లో, సమాజంలో "ట్రాఫిక్ భద్రత వారియర్స్ గా " మారేందుకు ప్రోత్సహించడం.
- పోలీసు విద్యార్థుల మధ్య స్నేహపూరిత సంబంధాన్ని ఏర్పరచడం.

వల్ల జరిగే ప్రమాదాలు,రోడ్డు ప్రమాదాలు జరిగినపుడు,అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలు అవగాహన కల్పించడం జరుగుతుందని



ఈ కార్యక్రమం ద్వారా నేటి నుండి ప్రతి వారం జిల్లాలోని ఒక్కో పాఠశాలకి పోలీసులు వెళ్లి విద్యార్థులతో ప్రత్యక్షంగా ముఖాముఖి సమావేశాలు నిర్వహించి, ట్రాఫిక్ నియమాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలు సురక్షిత ప్రయాణ పద్ధతులు ,రోడ్డు పై ఎలా సురక్షితంగా నడవాలి, రోడ్డు దాటేటపుడు పాటించవలసిన నియమాలు ,సైకిల్ నడిపేటప్పుడు, కుటుంబ సభ్యులతో కార్, బస్సుల్లో ప్రయాణించేటప్పుడు తీసుకోవాలసిన జాగ్రత్తలు,హెల్మెట్, సీటుబెల్ట్ వాడక ప్రాముఖ్యత,రోడ్ల పై మొబైల్ వాడకం అన్నారు. ప్రస్తుత రోజుల్లో ప్రతి నాలుగు నిమిషాలకు ఒక యాక్సిడెంట్ సంభవిస్తుందని ఈ యొక్క ప్రమాదాల ద్వారా చాలా మంది చనిపోవడం జరుగుతుందని ఈ యొక్క ప్రమాదమాలన నివారించడానికి విద్యార్థులు తమ వంతు పాత్ర పోషించాలని అన్నారు. ఈ యొక్క కార్యక్రమాల ద్వారా నేర్చుకున్న విషయాలను తమ తల్లిదండ్రులకు ఇంటి దగ్గర ఉన్న చుట్టుపక్కల వారికి వివరించి రోడ్డు ప్రమాదాలు నివారించడానికి వారియర్స్ గా పని చేయాలని కోరారు.

## క్యాన్సర్ ముందస్తు నిర్ధారణకు స్వీయ పరీక్ష తప్పనిసరి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో, జూన్ 12, (ప్రజాజ్యోతి)

పోలీస్, మున్సిపల్ సిబ్బందికి ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం మహిళలు స్వీయ పరీక్ష ద్వారా రొమ్ము క్యాన్సర్




ను ముందస్తుగా గుర్తించవచ్చని, తద్వారా ప్రాణాపాయ ముప్పు తగ్గించవచ్చని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.

సనా చారిటబుల్ ట్రస్ట్, ఎం.ఎన్.జే క్యాన్సర్ హాస్పిటల్, హైదరాబాద్ ఆధ్వర్యంలో కరీంనగర్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో గురువారం పోలీస్, మున్సిపల్ మహిళా సిబ్బందికి ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, తద్వారా సమాజం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. మహిళ తన ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తిస్తే ప్రాణాపాయం ముప్పు తగ్గించవచ్చని, అందువల్ల మహిళలు స్వీయ పరీక్ష చేసుకోవాలని తెలిపారు. అనుమానం ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. శుక్రవారం సభ ద్వారా ఈ విషయం పట్ల అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా కూడా ఉచిత వైద్య పరీక్షలు, క్యాన్సర్ స్క్రీనింగ్ చేస్తున్నామని, మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తోటి మహిళలకు కూడా క్యాన్సర్ స్వీయ పరీక్ష పట్ల అవగాహన కల్పించాలని సూచించారు.పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ సనా ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా మహిళలకు క్యాన్సర్ నిర్ధారణ శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ శిబిరాల్లో క్యాన్సర్ లక్షణాలు గుర్తిస్తే వ్యాధి నిర్ధారించేందుకు మొబైల్ బస్ కూడా ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ఆధునిక సాంకేతికతతో ఏర్పాటు చేసిన ఈ మొబైల్ బస్సులోని పరికరాల ద్వారా క్యాన్సర్ వ్యాధిని సత్వరమే గుర్తించవచ్చని తెలిపారు. పోలీస్ సిబ్బంది ఉద్యోగ విధుల్లో నిమగ్నమై ఉంటారని, వారి ఆరోగ్యాన్ని కాపాడాలన్న ఉద్దేశంతో ఈ క్యాంపు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మున్సిపల్ కమిషనర్ చాహత్ వాజ్పేయి మాట్లాడుతూ 800 మంది మున్సిపల్ కార్మికులతో పాటు సుమారు 1500 మంది మహిళా సిబ్బందికి వివిధ రకాల క్యాంపుల ద్వారా ఆరోగ్య పరీక్షలు చేయిస్తున్నామని తెలిపారు. ఎక్కడ క్యాంపు ఏర్పాటు చేసినా మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సనా ఛారిటబుల్ ట్రస్ట్ స్థాపకులు సురభి సత్తయ్య, కోఆర్డినేటర్ సురభి నరసమ్మ, ఎం.ఎన్.జె వైద్యులు డాక్టర్ ప్రణయ్, డాక్టర్ సుస్మితరెడ్డి పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షులుగా గోనెల

వీణవంక జూన్ 12:(ప్రజాజ్యోతి)

వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన గోనెల సమ్మన్న ముదిరాజును తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సాంస్కృతిక సేన కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ నియామక పత్రాన్ని



అందించిన కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ సత్యనారాయణ మరియు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు అందచేశారు. ఈ సందర్భంగా గోనెల సమ్మన్న మాట్లాడుతు నాపై నమ్మకంతో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ సాంస్కృతిక సేన అధ్యక్షులుగా నియమించిన డాక్టర్ మానకొండూరు ఎమ్మెల్యే ,కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు ధన్యవాదాలు తెలియజేసినారు.నా తోటి కళాకారులకు అందుబాటులో ఉండి ఎల్లవేళలా కళాకారుల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

## సరైన ధరలకే విత్తనాలను ఎరువులను అమ్మాలి

మల్యాల, మే 12, ప్రజా జ్యోతి:

రైతులకు ఎరువులను విత్తనాలను సరైన ధరలకే అమ్మాలని అధిక ధరకు అమ్మిన ఎడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారి వి భాస్కర్ తెలిపారు. మల్యాల



మండలంలోని పలు పాటిలైజర్ షాపులను మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ తో జిల్లా వ్యవసాయ అధికారి వి భాస్కర్ పరిశీలించారు. విత్తనాలు ఎరువులు యూరియా డిఏపి విక్రయాలను మరియు నిలువలను ఈ పాస్, స్టాక్ రిజిస్టర్ మరియు భౌతిక నిలువలను సరిచూశారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు డీలర్లు తప్పనిసరిగా విత్తన రసీదును ఇవ్వాలని తెలిపారు. ఎరువులను ఈపాస్ ద్వారానే అమ్మకాలు చేపట్టాలని రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎరువుగా ఉపయోగించే జీలుగు భూమిలో తొందరగా మురిగి పోషక విలువలను వరి మొక్కకు అందిస్తుందని తెలిపారు. పచ్చి రొట్ట వేసిన రైతులు డిఏపి అడుగు ముందు కాకుండా సింగిల్ సూపర్ పాస్పేట్ వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ , ఏఈఓ కారుణ్య కుమార్ మరియు రైతులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ తో బాధపడుతున్న తాంద్ర భూమయ్యకు ఆర్థిక సాయం అందించిన అల్లం సత్యనారాయణ

సుల్తానాబాద్ జూన్ 12 (ప్రజా జ్యోతి)

అసలే కటిక పేదరికం. రెక్కాడితే కానీ డొక్కాడని నేపథ్యం వారిది వివరాలకు వెళితే ఎలిగేడు మండలం శివ పల్లి ఎస్సీ కాలనీకి



చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన తాంద్ర భూమయ్య గత కొన్ని సంవత్సరాల నుండి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండడంతో గురువారం రిటైర్మెంట్ ప్రధానోపాధ్యాయులు అల్లం సత్యనారాయణ మూడు వేల రూపాయలు ఆర్థిక సాయం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు తాంద్ర భూమయ్యకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు కనీసం వైద్య ఖర్చులు కూడా ఆర్థికంగా లేకపోవడంతో ఎవరైనా దాతలు వైద్యానికి సాయం చేస్తే , తన పిల్లల జీవితానికి భరోసా కల్పించిన వారవుతారని బాధితుడు వేడుకుంటున్నాడు 9652685975

## మనుమని జన్మదినం సందర్భంగా తాత అన్నం వింతరణ

సుల్తానాబాద్ జూన్ 12 (ప్రజా జ్యోతి)

సుల్తానాబాద్ పట్టణానికి చెందిన వ్యాపార వేత కాంగ్రెస్ సీనియర్ నాయకులు పిడుగు పోచాలు వారి మనువడు అకుల్ విహాను జన్మదినం సందర్భంగా గురువారం వికలాంగుల పునరవస కేంద్రంలో వికలాంగులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు ఈ



సందర్భంగా పిడుగు పోచలు మాట్లాడుతూ హంగు ఆర్భాటాలకు వృధా ఖర్చు పెట్టకుండా పదిమందికి అన్నం పెట్టడంలో ఎంతో సంతృప్తిగా ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాస్ ధర్మేందర్ ఎనగందుల మల్లేష్ కూకట్ల శ్రీకాంత్ తో పాటు పలువురు పాల్గొన్నారు

# సిపిఐ(ఎం) సీనియర్ నాయకురాలు భూక్యా సాలమ్మహో నారోగ్యంతో మృతి.

## పలు పార్టీ నాయకుల నివాళిహో

నేలకొండపల్లి, జూన్ 12 ప్రజా జ్యోతి: మండలంలోని మంగాపురం తండా గ్రామానికి చెందిన సిపిఐ(ఎం) సీనియర్ నాయకుడు, గిరిజన సంఘం జిల్లా నేత భూక్య కృష్ణ మాతృమూర్తి పార్టీ సీనియర్ నాయకురాలు భూక్య సాలమ్మ(85) గురువారం మరణించారు. ఆమె గత కొద్ది రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆమెకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. విషయం తెలుసుకున్న పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు ఏటుకూరి రామారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఆమె మృతికి సంతాపాన్ని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాలమ్మ పార్టీ పట్ల అత్యంత విశ్వాసం, అంకితభావంతో పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. ఆమె



మృతి పార్టీ అభివృద్ధికి తీరని లోటన్నారు. ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆమె భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో పార్టీ మండల నాయకులు దుగ్గి వెంకటేశ్వర్లు, శివరాజు, కూరపాటి ప్రసాద్ మండడి కోదండ రామారావు, గుత్తా లక్ష్మీ నరసయ్య, కృష్ణ, డి నాగేశ్వరరావు, మజీద్, చెరువు నరసింహారావు, ఉన్నం బ్రహ్మయ్య, నాగు బండి శ్రీనివాస్, భూక్య సీతా నాయక్, తేజావత్ కోటేశ్వరరావు, తేజావత్ రామచంద్ర , భూక్య చిన్న గోబ్రియ, తేజావత్ గిరిబాబు,సాలమ్మ మనుమడు మాజీ గ్రామ



సర్పంచ్ భూక్య సుధాకర్, కుటుంబ సభ్యులు, వివిధ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన ఏఎంసీ చైర్మన్ భాగం

కల్లూరు జూన్ 12(ప్రజా జ్యోతి): సత్తుపల్లి శాసనసభ్యులు మట్ట రాఘమయి దయానంద్,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆదేశాల





మేరకు కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజచౌదరి చంద్రుపట్ల గ్రామంలో 32 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు పట్టాలు గురువారం అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ లింగనబోయిన పుల్లారావు, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు కుక్క వేలాద్రి,వల్లపనేని అప్పారావు,ఇనపనూరు ముత్తయ్య,దుగ్గిరాల సావిత్రి, కాటంనేని బాబురావు తూము నరసింహారావు చప్పిడి నరసింహారావు రాయి నాగేశ్వరరావు బర్రె భారతి రాజా, తిప్పారెడ్డి రామనరసింహారావు లింగనబోయిన నాగేశ్వరరావు దుగ్గిరాల సీతారాములు నెల్లూరు జగదీష్ పరిగడుపు వెంకటేశ్వర్లు గంధం చిరంజీవి ,పైళ్ళ నాగేశ్వరరావు, జినుగు విజయదాసు,సురేష్,కాటా మేస్త్రి వెంకటేశ్వర్లు,పంచాయతీ కార్యదర్శి లక్ష్మణరావు ఏఈఓ శిరీష పలువురు నాయకులు పాల్గొన్నారు.

# తన కుమార్తెను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన టోనీ.

కారేపల్లి, జూన్12,ప్రజా జ్యోతి: సింగరేణి మండల కేంద్రానికి చెందిన ఎస్సీ సెల్ మండల నాయకులు, వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ ముఖ్య అనుచరుడు మేదరి వీర ప్రతాప్ (టోనీ) తన కూతురు వీహా ను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి, విద్యార్థుల తల్లిదండ్రులకు ఆదర్శంగా నిలిచాడు. సింగరేణి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు టోనీ ఆర్థిక స్తోమత



కలిగి తన కుమార్తెను మంచి ప్రైవేట్ స్కూల్లో చేర్పించుకోగలడు. వివరాల్లోకెళితే ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య బోధనతో పాటు, అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని గురువారం మండల ప్రత్యేక అధికారి కే. నవీన్ బాబు ఇచ్చిన పిలుపుకు స్పందించి, వెంటనే తన కుమార్తెను ఎంపీపీ ఎస్ సింగరేణి పాఠశాలలో చేర్పించారు. ఈ సందర్భంగా టోనీ మాట్లాడుతూ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ప్రభుత్వ పాఠశాలలు నడుస్తున్నాయని, తల్లిదండ్రులు లక్షలు ఖర్చుపెట్టి ప్రైవేట్ పాఠశాలల్లో కాకుండా ప్రభుత్వ పాఠశాలలలో తమ పిల్లలను చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎస్ సింగరేణి ప్రధానోపాధ్యాయులు జాకీర్, కాంగ్రెస్ నాయకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా లోని రైతాంగం కు సరిపడ ఎరువులు సిద్ధంగా ఉన్నాయి.

**పత్తి రైతులు తొందరపడి విత్తనాలు వితుకోవద్దు జిల్లాలో 6.61 లక్షల పత్తి విత్తన ప్యాకెట్లు సిద్ధం.**

**ఖరీఫ్ లక్ష్యం....6.10 లక్షల ఎకరాలు సాగు . జిల్లా వ్యవసాయాధికారి డి.పుల్లయ్య.**

నేలకొండపల్లి, జూన్ 12 ప్రజా జ్యోతి : జిల్లా లోని రైతాంగం కు సరిపడ ఎరువులు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా వ్యవసాయాధికారి డి. పుల్లయ్య పేర్కొన్నారు. మండలం లోని రామచంద్రాపురం, పైనంపల్లి, నాచేపల్లి, అప్పలనరసింహాపురం లో సొసైటీలను, మంగాపురంతండా లో ఎరువుల దుకాణం ను గురువారం తనిఖీ చేశారు. స్టాక్ న్ను పరిశీలించారు. విక్రయాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల తో మాట్లాడారు...జిల్లాలోని రైతులకు జూన్ మాసం కు సంబంధించిన ఎరువులు 25 వేల మెట్రిక్ టన్నులు సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ఎరువుల విక్రయాలు పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కుత్రిమ కోరత సృష్టించినా...అధిక ధరలకు విక్రయించిన డీలర్ల పై చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. జిల్లా లోని పత్తి రైతులు ప్రస్తుతం విత్తనాలు నాటటం సరైన సమయం కాదని అన్నారు.
రైతాంగం కు సరిపడా 6.61 లక్షల పత్తి విత్తనాల ఫ్యాకెట్ల ను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రైతులు తెలియని



వ్యక్తుల నుంచి విత్తనాలు కొనుగోలు చేయవద్దని సూచించారు. గుర్తింపు పొందిన డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. కల్తీ విత్తనాలు విక్రయించినా..నిబంధనలు ఉల్లంఘించిన... గ్రామాలలోకి వచ్చి విత్తనాలు విక్రయించే వారి పై తమకు సమాచారం అందించాలని కోరారు. అలాంటి వారిపై అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు చేయిస్తామని అన్నారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్ లో 6.10 లక్షల ఎకరాలు సాగు లక్ష్యం ఖరారు అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం.రాధ, ఫెర్టిలైజర్స్ డీలర్ ధీరావత్ రాధాకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభలలో భూ సమస్యలకు దరఖాస్తు చేసుకోండి.

## ఎమ్మార్వో ఎస్, సంపత్ కుమార్.

కారేపల్లి, జూన్ 12, ప్రజా జ్యోతి: సింగరేణి మండల పరిధిలోని గ్రామాలలో నిర్వహించు భూ భారతి గ్రామసభలలో భూ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకొని సమస్యలను పరిష్కరించుకోవాలని ఎమ్మార్వో ఎస్. సంపత్ కుమార్



అన్నారు. సింగరేణి మండల పరిధిలోని గేటు కారేపల్లిలో గురువారం నిర్వహించిన భూభారతి గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని గ్రామపంచాయతీలలో నిర్వహించుతున్నటువంటి గ్రామసభలలో రెవెన్యూ గ్రామ పరిధిలోని రైతులు ఏమైనా భూ సమస్యలు ఉంటే పరిష్కారం కొరకు దరఖాస్తు చేసుకొని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ఎన్ నరసింహారావు, రెవిన్యూ సిబ్బంది వేణుగోపాల్, వెంకటేష్, కవిత, చాందిమియా, వెంకటి గ్రామపంచాయతీ కార్యదర్శి కే. అనుష, గ్రామపంచాయతీ సిబ్బంది భాష, గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజును చేయడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

ఇల్లందు, జూన్ 12, ప్రజాజ్యోతి: రైతును రాజును చేయడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని ఇల్లందు వ్యవసాయ మార్కెట్



కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు స్పష్టం చేశారు. గురువారం మండలంలోని కొమరారంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో హమీ ఇచ్చినట్లుగా ధరణిని బంగాళాఖతంలో కలిపి భూ భారతి చట్టం తీసుకురావడం జరిగిందన్నారు. సన్న చిన్నకారు రైతులను దృష్టిలో ఉంచుకొని రైతులకు హక్కులు కల్పించాలనే ఉద్ధేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నూతన భూ భారతి చట్టం తీసుకురావడం సంతోషకరమని పేర్కొన్నారు. తరాలుగా సాగు చేసుకుంటూ పట్టాలు లేని రైతులందరికి ప్రజా ప్రభుత్వం సమగ్రంగా సర్వే నిర్వహించి పట్టాలు ఇవ్వబోతుందని, గత ప్రభుత్వ హయంలో రైతులందరికి సబ్సిడీలను ఇవ్వకుండా మోసం చేసిందని, ప్రజా ప్రభుత్వం రైతుల మేలుతో పాటు ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్, ప్రతి మహిళకు ఉచిత బస్ వంటి ఉచిత పథకాలను ఇస్తుందని, ప్రతి పేదవాడు మూడు పూటలా తీనేందుకు సన్న బియ్యం ఇస్తుందన్నారు. ప్రజల కోసం పరితపించే ప్రజా ప్రభుత్వానికి అండగా నిలువాలని కోరారు. అనంతరం నూతన పట్టాల కొరకు రైతులు అధికారులకు అర్జిలు పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కోట రవికుమార్, రెవెన్యూ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# పెంచిన బస్సు పాస్ చార్జీలను ఉపసంహరించుకోవాలి

భద్రాచలం టౌన్, జూన్ 12 (ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం పెంచిన బస్సు పాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భద్రాచలం బస్టాండ్ ఆవరణలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి లు మాట్లాడుతూ ఆర్టీసీ బస్సు పాసులపై 20% నుండి 50% వరకు పెంచడం వల్ల ప్రజలపై తీవ్ర భారం పడుతుందని అన్నారు. విద్యార్థుల బస్ పాస్ పై కూడా చార్జీలు పెంచడంతో సామాన్య విద్యార్థులపై తీవ్ర భారం పడుతుందని అన్నారు. స్కూల్ ఓపెనింగ్ కావడంతో పల్లె ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సు పాసుల ద్వారా వచ్చి చదువుకునే విద్యార్థులకు భారం అవుతున్నాయని అన్నారు. తక్షణమే పెంచిన బస్సు చార్జీలను



ఉపసంహరించుకోవాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు పథకం పెట్టి వచ్చిన నష్టాన్ని ఈ విధంగా చార్జీలు పెంచి సామాన్య ప్రజలపై భారాల మోపడం సరైనది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు నకరికంటి నాగరాజు,సంద్ర భూపేంద్ర, కుంజా శ్రీనివాస్, ఎస్ అజయ్ కుమార్,కోరాడ శ్రీనివాస్, ధనకొండ రాఘవయ్య, సీనియర్ నాయకులు ఎం వి ఎస్ నారాయణ, శాఖ కార్యదర్శిలు డి రామకృష్ణ,జి నాగలక్ష్మి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ మూజమిల్ ఖాన్

## ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్య

ప్రభుత్వ ప్రాధమిక పాఠశాలను ప్రారంభించిన

రఘునాథపాలెం మండలం ప్రజా జ్యోతి

రఘునాథపాలెం.మండలం పువ్వాడ ఉదయ్ నగర్ లో ప్రభుత్వ మండల ప్రాథమిక పాఠశాలను గురువారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రారంభించారు. పాఠశాల ఆవరణలో మొక్కను నాటి విద్యార్థులతో కలిసి ముచ్చటించారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందజేశారు.




అలాగే, స్థానిక అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం వారు విద్యార్థుల తో కాసేపు కలిసి కింద కూర్చొని ముచ్చటించారు. పాఠశాలకు కావలిసిన సదుపాయాలను కల్పిస్తాం అని తెలిపారు.
ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మూజమిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని,ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగైన విద్య ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్నామని అన్నారు. డబ్బులు చెల్లించినప్పటికీ ప్రైవేటు వ్యవస్థలో నాణ్యమైన విద్య లభించడం లేదని కలెక్టర్ తెలిపారు.సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు దక్కాలంటే విద్య ఒకటే మార్గమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకంతో వచ్చిన పిల్లలకు మంచి విద్యను అందించవలసిన బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాశాఖాధికారి సామినేని సత్యనారాయణ, తాసిల్దార్ శ్వేత, ఎంపీడీవో అశోక్ కుమారు మండల విద్య శాఖా అధికారి రాములు ,గ్రామ కార్యదర్శి రాంబాబు, గ్రామ పెద్దలు సిద్దయ్య, మరియు గ్రామం పెద్దలు,మండల జిల్లా విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లతో ప్రజల్లో ఆనందం

## -అన్ని వర్గాల అభ్యున్నతే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## -ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం: ఎమ్మెల్యే కోరం

ఇల్లందు, జూన్ 12, ప్రజాజ్యోతి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో



ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లతో ప్రజల్లో ఆనందం వెల్లువిరుస్తుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య పేర్కొన్నారు. గురువారం ఇల్లందు మున్సిపల్ పరిధిలోని 24 వార్డులలో మొదటి విడత ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల అభ్యున్నతే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సంక్షేమ పథకాలు సాధ్యమావుతాయని పేర్కొన్నారు. లబ్దిదారులు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఇంటినిర్మాణం చేపట్టాలని సూచించారు. నియోజకవర్గ వ్యాప్తంగా గతం, ప్రస్తుతం తన హయాంలోనే నిరుపేదలకు పక్కా గృహాలు మంజూరు కావడం నా పూర్వజన్మ సుకృతంగా



భావిస్తున్నానన్నారు. కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియ చేపట్టడం ద్వారా నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వ ఫలాలు అందాయని స్పష్టం చేశారు. 24 వార్డులలో పెద్ద ఏత్తున స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డీఈ, ఏఈ, మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్, మున్సిపల్ డీఈ మురళీ, ఇల్లందు డీఎస్పీ ఎన్. చంద్రభాను, సీఐ బత్తుల. సత్యనారాయణ, ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు దొడ్డా డానియెల్, నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, నాయకులు జాఫర్, ఈసం లక్ష్మణ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, 24 వార్డుల అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్టీ ఉద్యోగుల రోస్టర్ రికార్డుల పరిశీలన

ఇల్లందు, జూన్ 12, ప్రజాజ్యోతి: సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో పనిచేస్తున్న ఎస్టి ఎన్సీడబ్ల్యూఏ ఉద్యోగుల ఏరియా స్థాయి అంతర్గత నియామకాలు, పదవుల్లో షెడ్యూల్ తెగ రిజర్వేషన్ నియామకాల అమలుకు సంబంధించిన రోస్టర్ రికార్డులను గురువారం చీఫ్ లైజనింగ్ ఆఫీసర్ (ఏరియా జియం) వీసం. కృష్ణయ్య కమిటీ సభ్యులు ఏ భాస్కరరావు, బి నాగేశ్వరరావు యు. బ్రహ్మం లు పరిశీలించారు. అనంతరం ఏరియాలోని వివిధ గనులు విభాగాలలో ఉన్న ఖాళీలను అనుగుణంగా చేపట్టిన నియామకాలు పదోన్నతుల వివరాలను డిజియం (పర్సనల్) జీవి. మోహన్ రావు అందజేశారు. ప్రభుత్వ ఉత్తర్వులను అనుగుణంగా ఏరియాలో అమలు చేస్తున్న రోల్ ఆఫ్ రిజర్వేషన్ పద్ధతిని అడిగి తెలుసుకున్నారు. షెడ్యూల్ తెగల రిజర్వేషన్ నిష్పత్తి ప్రకారం వివిధ గనులు విభాగాలలోని ఖాళీలను భర్తీ చేయాలని ఏరియాలో ఉన్న బ్యాక్ లాగ్ ఖాళీల వివరాలు అర్హత ప్రమాణాలపై అవగాహన కల్పించాలని ఎస్టి ఉద్యోగుల సంఘం ప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జియం రామస్వామి, నూతన డిజియం (పర్సనల్) తుకారం, అధికారులు రత్నం, వెంకటేశం, ఎస్టి ఉద్యోగుల సంఘం ప్రతినిధులు ఎ. ఉపేందర్ వి. కిషన్, యల్. ఏర్వ, బి. సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# డ్రైవింగ్ పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలి

- ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సీ.ఓ.ఓ సుంకిరెడ్డి
- ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత లర్నింగ్ లైసెన్సుల పంపిణీ

కల్వకుర్తి, జూన్ 12 (ప్రజా జ్యోతి):
డ్రైవింగ్ పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో నిర్వహించిన ఉచిత లెర్నింగ్ లైసెన్స్ లను ఫౌండేషన్ చైర్మన్,టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పంపిణీ చేశారు.గత సంవత్సరంలో





ఐక్యత ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా లైసెన్స్ కొరకై దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు నెల రోజులుగా కల్వకుర్తి మండలంలోని గ్రామాలవారిగా లెర్నింగ్ లైసెన్స్అందజేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరంలో ఐక్యత ఫౌండేషన్ ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి కొన్ని అనివార్య కారణాల ఆలస్యం కావడం జరిగిందని, దరఖాస్తు పెట్టుకొని లెర్నింగ్ లైసెన్స్ ఎగ్జామినేషన్ పూర్తి చేసుకున్న వాళ్లందరికీ ఉచితంగా లెర్నింగ్ లైసెన్స్ అందిస్తున్నామని,కల్వకుర్తి మండలంలో దాదాపు 90 మందికి పైగా లెర్నింగ్ పత్రాలు అందజేశామని తెలిపారు. మండలాల వారిగా ఈ ప్రక్రియ కొనసాగుతుందని నియోజకవర్గం మొత్తంగా దరఖాస్తు చేసుకున్న అందరికి అందించే ప్రయత్నం చేస్తున్నామని తెలియజేశారు.లెర్నింగ్ లైసెన్స్ పొందిన అభ్యర్థులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలయువజన కాంగ్రెస్ అధ్యక్షులు బీసా బాలరాజ్, సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి,నంబి ఇస్తారీ,విజేందర్ రెడ్డి,మధు, పరమేష్,వినోద్ రెడ్డి,తిరుపతిరెడ్డి,ఎముకరవి, ఐలెన్,మహేందర్,యువజన నాయకులుశివప్రసాద్,పర్వపాకుల రమేష్,మాలిక్ ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీపతి రాజ్, గణేష్,శేఖర్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి త్వరగా కోలుకోవాలి

**మల్లన్నకు ముడుపు కట్టిన కొమురవెల్లి మండల బిఆర్ఎస్వీ నాయకులు**

కొమురవెల్లి,జూన్ 12, (ప్రజాజ్యతి)
తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు, బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్



వ్యవసాయ క్షేత్రంలో గాయపడి యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్. పల్లా రాజేశ్వర్ రెడ్డి తొందరగా కోలుకోవాలని కొమురవెల్లి మండల బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న గంగరేణు చెట్టుకు ముడుపు కట్టిన బిఆర్ఎస్వీ నాయకులు ఏర్పుల మహేష్. జనగామ అభివృద్ధి, సంక్షేమ కోసం అనునిత్యం కృషి చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్. పల్లా రాజేశ్వర్ రెడ్డికి కొమురవెల్లి మల్లికార్జున స్వామి, జనగామ నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోని ప్రజాక్షేత్రంలోకి వచ్చి జనగామ నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలని ఆ మల్లికార్జున స్వామిని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి మండల బిఆర్ఎస్వీ పార్టీ నాయకులు కొండ శ్రీధర్, గౌటె రవి, గజ్జె వెంకటేష్, ముక్కు విరాట్ బాబు, లింగంపల్లి అజయ్, మ్యాకల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులపై పిడుగు పోటు

**మొదటిపేజీ తరువాయి..**



మరో 8 మం దిని ఆసుపత్రి పాలు చేసింది. ఆదిలాబాద్ జిల్లాలో గురువా రం మధ్యాహ్నం వివిధ ప్రాంతా ల లో పిడుగు పడి ఆరుగురు ఆదివాసి గిరిజన రైతులు మృ త్యు వాత పడ్డారు. ఆదిలాబా ద్ జిల్లా గాది గూడ, బేల మం డలాల్లో గురువారం మధ్యా హ్నం ఉ రుములు మెరుపుల తో కురిసిన వర్షా లకు పిడుగు పడి ఆరుగురు ఆదివాసి గిరిజ న రైతులు మృత్యువాత పడ్డా రు.గాది గూడ మండలం పిప్రి, సొరె గ్రామాలకు చెందిన సిడాం రాం బాయి, పెందూర్ మాధవ రావు, పెందూర్ సంజన, మం గు బీంబాయి, నలుగురు ఒకే దగ్గర మృతి చెందారు. వీరిలో ఇద్దరు ఒకే కుటుంబానికి చెం దిన వారు ఉ న్నారు. బేల మం డలంలో సంగిడి గ్రామం శివా రంలో గేడెం నందిని (45), సోన్ కాస్ట్ గ్రామ సమీపంలో కోవ సునీత (38) పిడుగు పడి మృతి చెందారు. వారంతా వారి వ్యవసాయ క్షేత్రంలో విత్త నాలు విత్తుతుండగా ఉరుము లు, మెరుపుల తో కురిసిన వర్షం తో పిడుగు పడి మృతి చెందారు. గాది గూడ సమీపం లో ఒక వ్యవసాయ క్షేత్రంలో విత్త నాలు విత్తుతుండగా ఉరుము లు మెరుపుల తో కురిసిన వర్షం తో భయ పడి అక్కడే ఉన్న ఒక గుడిసెలో తలదాచు కుంటున్న తరుణం లో ఒక్క సారిగా పిడుగు పడి ఆరుగురు అక్కడి కక్కడే మృ తి చెందారు. గాది గూడ, బేల, మండలాల లో మరో 8 మంది కి తీవ్ర గాయాలయ్యాయి. వీ రందరూ ప్రస్తుతం ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రికి తరలించి చికి త్సలు అందిస్తున్నారు.



# పోచంపల్లి చీరలపై పుస్తకాల్లో మాత్రమే చదివా! ఇప్పుడు చూసాను

### సుందరీమణుల సందర్శనతో 30 శాతం అమ్మకాలు పెరగడం సంతోషం
### పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులు ఒక కలే కాదు.. గుర్తింపుకు చిహ్నం: రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

భూదాన్ పోచంపల్లి, జూన్ 12 (ప్రజాజ్యోతి):
పోచంపల్లి చీరలపై పుస్తకాల్లో మాత్రమే చదివా! ఇప్పుడు చూసాను - సుందరీమణుల సందర్శనతో 30 శాతం అమ్మకాలు పెరగడం సంతోషం - పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులు ఒక కలే కాదు.. గుర్తింపుకు చిహ్నం - రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ భూదాన్ పోచంపల్లి, జూన్ 12 (ప్రజాజ్యోతి)



గతంలో పోచంపల్లి చీరలపై పుస్తకాల్లో మాత్రమే చదివానని, ఇది తనకు మంచి అనుభవం అని పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులు ఒక కళ మాత్రమే కాదని, గుర్తింపుకు చిహ్నం అని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. గురువారం రోజున భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో గవర్నర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఇక్కత్ చేనేత కార్మికులతో మాట్లాడటమే కాకుండా, పోచంపల్లి టూరిజం టెక్స్టైల్ పార్కులో పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులను పరిశీలించారు. అంతేకాక చేనేత కార్మికులతో ముఖా ముఖి మాట్లాడి చేనేత కార్మికుల సంక్షేమం, వారి స్థితిగతులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ టెక్స్ టైల్ పార్కు సమావేశ మందిరంలో నేత కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ చేనేత అనేది ఒక కళ అని, ప్రత్యేకించి పోచంపల్లి ఇక్కత్ చీరలు, ఉత్పత్తులు ప్రపంచ ప్రసిద్ధిగాంచాయని, ఇటీవల ప్రపంచ సుందరీ మణుల సందర్శనతో 30 శాతం అమ్మకాలు పెరిగాయని తెలియడం సంతోషమని అన్నారు. పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులను ఎలా తయారు చేస్తారో తాను స్వయంగా చూసి తెలుసుకున్నానని అన్నారు. పోచంపల్లి గ్రామంలో చేనేతలో చాలామంది నిష్ణాతులు ఉన్నారని, ఆఫ్ సిల్క్, కాటన్ వంటి అన్ని రకాల ఉత్పత్తులను తయారు చేస్తున్నారని, భవిష్యత్తులో పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులకు మంచి అవకాశాలున్నాయని తెలిపారు. అయితే పోచంపల్లి ఉత్పత్తులకు మరింత ప్రాచుర్యంతో పాటు ,మార్కెటింగ్ తీసుకువచ్చేందుకు అహ్మదాబాద్ లోని ఎన్ ఐ టి, ఐఐటి సహకారంతో స్థానిక నేత కార్మికులు కలిసి అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని, ప్రత్యేకించి మార్కెటింగ్ , డిజైనింగ్ ,డయింగ్ అన్ని విషయాల్లో అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. చేనేత కార్మికులతో మాట్లాడిన అనంతరం ఇక్కత్ ఉత్పత్తులకు మార్కెటింగ్ సమస్య ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అంతేకాక నకిలీ ఇక్కత్ సమస్యను కూడా నేత కార్మికులు చెబుతున్నారని, ఈ రెండింటిని గుర్తించి పరిష్కరించాల్సిన అవసరం ఉందని అన్నారు .ప్రస్తుతం పోచంపల్లి నేత కార్మికులు నేతతోపాటు,ఉత్పత్తి ,కలర్ ,మార్కెటింగ్, డిజైనింగ్ అన్ని వారే చూడడం వల్ల ఇక్కత్ ఉత్పత్తులను విస్తృతి చేసేందుకు అవకాశం లేదని తెలిపారు. మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించినట్లయితే చేనేత కార్మికులను కాపాడిన వారమవుతామని,ఇక్కత్ చేనేత వారసత్వంగా వస్తున్న ఒక కళ అని అన్నారు.హ్యాండ్లూమ్స్ కూడా హ్యాండీక్రాఫ్ట్ కోవలోకే వస్తాయని, అలాంటి పోచంపల్లి చేనేత ఉత్పత్తులలో భాగంగా దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన పద్మశ్రీ అవార్డు పొందిన వారు కూడా పోచంపల్లి గ్రామంలో ఉండటం అభినందనీయమని అన్నారు. నేత కార్మికులకు ఉన్న సమస్యలు చాలా చిన్నవని, వాటిని సులభంగా పరిష్కరించవచ్చని, రాష్ట్ర ప్రభుత్వం నేత కార్మికులకు ప్రస్తుతం అమలు చేస్తున్న పథకాలు బాగున్నాయని చెప్పారు. పోచంపల్లి ఇక్కత్ చీరలు తెలంగాణ వ్యాప్తంగానే కాకుండా, దేశంలోని ప్రతి మూలకు తీసుకువెళ్లవచ్చని, కార్మికులు ఇలాగే పని చేసుకుంటూ ముందుకు వెళ్లాలని అన్నారు. రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ స్థాయి లాంటి వ్యక్తులు పోచంపల్లి ఉత్పత్తులను పరిశీలించేందుకు రావడం రెండవసారి అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు అన్ని రకాలుగా అవకాశాలు కల్పిస్తూ ఆదుకుంటున్నదని, ముఖ్యంగా త్రిఫ్ట్ స్కీమ్, ఇన్సూరెన్స్ స్కీమ్, రుణమాఫీ, నేతన్న భరోసా, వంటి పథకాల ద్వారా సహకారం అందిస్తున్నామని తెలిపారు. అలాగే నేత కార్మికుల కోసం ప్రత్యేకించి కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డును ప్రతి సంవత్సరం ఇస్తున్నామని, ఇందులో భాగంగా 25 వేల రూపాయల నగదు, శాలువాతో సన్మానిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో చేనేతలు వివిధ రా ప్రాంతాలలో అభివృద్ధి చెంది ఉన్నాయని, పీతాంబరి చీరలు, ఆర్మూర్ చీరలు, సిద్దిపేట గొల్లభామ చీరలు ప్రసిద్ధి అని తెలిపారు.టెస్కో ద్వారా చేనేత







మెటీరియల్ సేకరిస్తున్నామని, ఈ సంవత్సరం పోచంపల్లి రా మెటీరియల్ ను 6 కోట్ల రూపాయలతో సేకరిస్తున్నట్లు తెలిపారు. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పోచంపల్లి గ్రామానికి ప్రపంచ సుందరి మణులు రావడం వల్ల పోచంపల్లి ఉత్పత్తుల అమ్మకాల మార్కెటింగ్ 30 శాతం పెరిగిందని, అంతే కాక ప్రపంచ వ్యాప్తంగా పోచంపల్లికి ప్రచారం వచ్చిందని , రాష్ట్ర గవర్నర్ రాకతో పోచంపల్లి మరోసారి ప్రాచుర్యం పొందిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు యాదాద్రి భువనగిరి జిల్లా కు త్రిఫ్ట్ పథకం కింద 90 కోట్ల రూపాయలు ఇచ్చిందని, అలాగే రుణ మాఫీ కింద ఆర్థిక సహాయం ఇవ్వనుందని, నేతన్న భరోసా ,నేతన్న బీమా వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు . యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ గవర్నర్ లాంటి వ్యక్తులు నేతన్నలను ప్రోత్సహించడం సంతోషకరమని అన్నారు. ప్రస్తుతం ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని ఐఐటి, ఎన్ఐటి ద్వారా మరింత మెరుగైన విధంగా పోచంపల్లి ఉత్పత్తులను పెంపొందించుకునేందుకు అవకాశాలున్నాయని, పోచంపల్లి లో దశాబ్దాల తరబడి చేనేత కార్మికులు ఉత్పత్తులను తయారు చేస్తున్నారని, ముఖ్యంగా మహిళా కార్మికులు చేనేత చీరల తయారీలో ప్రముఖ పాత్ర వహిస్తున్నారని , దీని ద్వారా ప్రతి నెల 15 నుండి 20 వేల వరకు వారు సంపాదిస్తున్నారని, అయితే మారుతున్న పరిస్థితుల దృష్ట్యా చేనేత కార్మికులు అదనపు ఆదాయాని కై ప్రభుత్వానికి నివేదిస్తున్నారని దీన్ని దృష్టిలో ఉంచుకొని త్వరలోనే మార్కెటింగ్, డిజైనింగ్ వంటివి ఎలా అభివృద్ధి చేయాలో రాష్ట్ర గవర్నర్ సూచనల ను పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత గజం అంజయ్య మాట్లాడుతూ పోచంపల్లి చేనేత ఉత్పత్తులు బాగున్నాయని, అయితే మార్కెటింగ్ సరిగాలేదని, ఈ సమస్యను పరిష్కరిస్తే నేత కార్మికులు బాగుపడతారని, వ్యవసాయ రంగానికి సహకరించినట్లు గానే చేనేత రంగానికి కూడా ప్రభుత్వం సహకారం అందించాలని కోరారు. మరో పద్మశ్రీ అవార్డు గ్రహీత గజం గోవర్ధన్ మాట్లాడుతూ పోచంపల్లి గ్రామం ఇక్కత్ కు మాత్రమే ప్రసిద్ధి కాదని, ఇది నాలుగు రకాల సబ్జెక్టులతో ముడిపడి ఉందని నేత, డయింగ్, కలర్ అన్నిరకాల పరిజ్ఞానం ఉన్న కార్మికులు ఇందులో ఉన్నారని, అయితే వీరి కోసం అదనంగా ఏం చేయగలమో ఆలోచించాల్సిన అవసరం ఉందని, చేనేత కార్మికులందరికీ జియో ట్యాగింగ్ ఇవ్వాలని ,ఇక్కత్ పరిజ్ఞానాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని అన్నారు. చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు మాట్లాడుతూ ప్రభుత్వం నేత కార్మికుల కోసం అమలు చేస్తున్నవివిధ పథకాల వల్ల నేత కార్మికులకు ఆత్మస్థైర్యం తో పాటు, జీవన ప్రమాణాలు పెరిగాయని ,త్రిఫ్ట్ పథకం వల్ల తనాకు రెండు లక్షల 15 వేల రూపాయలు వచ్చాయని ,పిల్లల చదువుకు వినియోగించానని,అయితే నేత కార్మికులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు . చేనేత రాష్ట్ర నాయకులు తడక రమేష్ మాట్లాడుతూ చేనేత కు జియో ట్యాగింగ్ ఏర్పాటు చేయడం సంతోషమని మార్కెటింగ్ రంగంలో 600 మంది పోచంపల్లి లో ఉన్నారని, వారికి కూడా జియో ట్యాగింగ్ ఇవ్వాలని, వారికి గుర్తింపు ఇవ్వాలని, నకిలీ ఇక్కత్ వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, నకిలీ ని అరికట్టాలని, పోచంపల్లి లో యార్న్ డిపో ఏర్పాటు చేయాలని, కల్యాణలక్ష్మి పథకం కింద ప్రభుత్వం లక్ష పదివేల రూపాయలు ఇస్తున్నదని, దానితోపాటు ,ఒక పోచంపల్లి చీర ,ధోతిని ఇస్తే బాగుంటుందని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ ఉపేందర్, భాగ్యలక్ష్మి, యాదగిరి అనే నేత కార్మికులకు నేతన్న రుణాల కింద 5 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. నేతన్న పొదుపు పథకం కింద యాదాద్రి భువనగిరి జిల్లా మొత్తానికి రెండు కోట్ల పదిహేను లక్షల 25 వేల రూపాయల చెక్కును నేత కార్మికులకు అందజేశారు. అంతకుముందు పార్కులో ఏర్పాటు చేసిన పోచంపల్లి ఇక్కత్ పట్టు వస్త్రాలను రాష్ట్ర గవర్నర్ పరిశీలించడమే కాకుండా , నేత కార్మికుల ఇళ్లకు వెళ్లి వారి స్థితిగతులను, జీవన విధానాలను , ఇక్కత్ ఉత్పత్తుల తయారీలో వారుఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పి ఆకాంక్ష యాదవ్ వందన సమర్పణ చేయగా, రాష్ట్ర గవర్నర్ ఓ ఎస్ డి భవాని శంకర్ ,ల్మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు అధికారులు చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# విద్యతోనే "పేదరిక నిర్మూలన సాధ్యం..

### పేద విద్యార్థులకు విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం
### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్


నందిగామ, జూన్ 12(ప్రజాజ్యోతి):
విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని ఎవరైనా ఏదైనా సాధించాలనుకుంటే అది చదువుతోన మాత్రమే సాధ్యమవుతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు నేటి నుండి ప్రభుత్వ పాఠశాలలో బడులు తెచ్చుకున్న సందర్భంలో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని కుంటబడి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులు నోట్ పుస్తకాలను ఎమ్మెల్యే అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించి సర్వనాశనం చేసిందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్య పైన ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు పాఠశాల తరగతి గదులు తెరుచుకోకముందే పాఠశాలకు విద్యార్థులు చదువుకునే పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు విద్యార్థినీ విద్యార్థులకు దుస్తులను పాఠశాలకు చేర్చిందని ఇది విద్యపై కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి గారు పెట్టిన ప్రత్యేక దృష్టికి నిదర్శనమన్నారు షాద్నగర్ పట్టణంలో పేద విద్యార్థులకు భవిష్యత్తు తరాలకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా కళాశాల నిర్మాణం కూడా జరుగుతుందని ఇది అందరి సహాయ సహకారాలతో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా నిర్మాణం జరుగుతుందన్నారు
హైదరాబాదు లాంటి ప్రాంతాలకు వెళ్లకుండా షాద్ నగర్ పట్టణంలోని ఒక మహత్తరమైన కార్యక్రమంలగా కొనసాగిస్తున్నామన్నారు పాఠశాలల వైపు కన్నెత్తి చూడకుండా ప్రభుత్వ పాఠశాలల వైపు విద్యార్థులు



ఇక విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల వైపు పోవద్దని అప్పులు చేసి ఇబ్బందులు పడకూడదని ప్రభుత్వ పాఠశాలల్లోనే అర్హత కలిగిన ఉపాధ్యాయులతో విద్యను అందిస్తున్నారని కాబట్టి ప్రైవేటు పాఠశాలలో పది అక్షరాలు నేర్చుకున్న అంతే ప్రభుత్వ పాఠశాలలో రెండు అక్షరాలు నేర్చుకున్న దానితో సమానమని ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నరు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన భోజనం విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతులను తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తుందని కాబట్టి విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల వైపు పోవద్దని రానున్న కాలంలో ప్రభుత్వ పాఠశాలల్లోనే పోటీతత్వం ఉంటుందని ప్రైవేటు బడులను ప్రైవేటు రావాలని సూచించారు
ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేసి అనేక సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు విద్యార్థులు పూలతో ఘన స్వాగతం పలికారు తిరిగి ఎమ్మెల్యే కూడా విద్యార్థులపై పూలు చల్లుతూ ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఫరూక్ నగర్ మండల విద్యాధికారి, పాఠశాల హెడ్మాస్టర్ భాగ్యమ్మ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్ చెంది తిరుపతిరెడ్డి, అగ్గనూర్ బస్వం, ఇబ్రహీం, ఖదీర్, తుపాకుల శేఖర్, అర్జున్ లక్ష్మణ్, దిలీప్, రాజేష్ గౌడ్, మాధువలు, శ్రీనివాస్, కొమ్మ కృష్ణా, జంగారి రవి లింగారెడ్డి గూడ అశోక్ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీని ఠారెత్తిస్తున్న ఎండలు

**మొదటిపేజీ తరువాయి..**



మండిపోతున్నాడు. ఢిల్లీలో ప్రస్తుతం 52 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. దీంతో ఢిల్లీ, పంజాబ్లో కేంద్ర వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. పగలు ఎండలు ఎక్కువగా ఉంటాయని.. సాయంత్రం మాత్రం ఉపశమనం లభించొచ్చని ఐఎండీ తెలిపింది. అంతేకాకుండా సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తుందని పేర్కొంది.వేడిగాలులతో జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లే అవకాశం ఉందని పేర్కొంది. చిన్న పిల్లలు, వృద్ధులు పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. అత్యవసర పరిస్థితులైతే తప్ప బయటకు వెళ్లొద్దని హెచ్చరించింది. ఉత్తరాది రాష్ట్రాల్లో ఎండలు మండిపోతుంటే.. దక్షిణాది రాష్ట్రాల్లో మాత్రం భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. రుతుపవనాలు చురుకుగా ఉన్నాయని ఐఎండీ అంచనా వేసింది. ఈ వారంలో ఆయా రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని తెలిపింది. జూన్ 20 నాటికి హిమాచల్ ప్రదేశ్కు, జూన్ 27 నాటికి పంజాబ్కు రుతుపవనాలు చేరుకుంటాయని అంచనా వేసింది. ఇక ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున మధ్యాహ్నం సమయంలో ప్రజలు ఇంటి లోపలే ఉండాలని, కఠినమైన కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, నీరు ఎక్కువగా తాగాలని, తలతిరగడం, అలసట, గుండె కొట్టుకోవడం వంటి వడదెబ్బ లక్షణాల కోసం జాగ్రత్తగా ఉండాలని ఆరోగ్య అధికారులు ప్రజలను కోరారు.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం దిన దిన ప్రవర్తమానంగా అభివృద్ధి కావాలని ప్రత్యేక పూజలు

ప్రజాజ్యోతి వర్గల్
నాచాగిరిలో అర్చకుల శ్రేయస్సు కొరకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు



కృతజ్ఞతతో దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ అర్చకులు ఈ సందర్భంగా దేవాలయ కార్య నిర్వహణ అధికారి విజయ రామారావు మాట్లాడుతూ అర్చకులు ఇతర ఉద్యోగుల సంక్షేమ నిధి ట్రస్ట్ నుండి రిటైర్మెంట్ గ్రాడ్యుటి నాలుగు లక్షల నుండి 8 లక్షలకు, మెడికల్ రీయంబర్స్మెంట్ గ్రాంట్ గరిష్టంగా రెండు లక్షల వరకు . ధూప దీప నైవేద్య అర్చకులకు గ్రాడ్యుటీ, నిధి ద్వారా ఇచ్చుటకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు,, శ్రీ ఏ. రేవంత్ రెడ్డి గారికి, దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ గారికి, రెవెన్యూ ఎండోమెంట్స్ ప్రిన్సిపుల్ సెక్రటరీ శ్రీమతి శైలజ రామయ్య గారికి, దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ శ్రీ వెంకట్రావు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ వి. విజయ రామారావు కార్యనిర్వాహణాధికారి, గారి ఆధ్వర్యంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి ధన్యవాదాలు తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో దేవాలయం అర్చకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మోగిన బడిగంటలు

**మొదటిపేజీ తరువాయి..**

రాష్ట్రాల్లోపాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. వేసవి సెలవుల అనంతరం గురువారం నుంచి తెరుచుకున్నాయి. చిన్నారుల రాకతో ఏపీ, తెలంగాణల్లోని విద్యాసంస్థల వద్ద సందడి వాతావరణం నెలకొంది. ఏపీ ప్రభుత్వం నేటి నుంచే 'తల్లికి వందనం' నిధులను జమచేయనుంది. తొలిరోజునే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేయనున్నారు. నెలన్నర నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ చిన్నారుల కిలకిల రావాల ఆనందహేల గలగలా సవ్వడి చేసింది. అడుగులో అడుగు వేస్తూ బాల సైనికులు బడి ఒడిలోకి అడుగుపెట్టారు. వేసవి సెలవుల తర్వాత రాష్ట్రంలోని 41 వేల స్కూళ్లు, గురుకులాలు, వసతిగృహాలు గురువారం తెరుచు కొన్నాయి. దీంతో దాదాపు 60 లక్షల మంది విద్యార్థులు తిరిగి బడిబాటపట్టనున్నారు. ఇన్నాళ్లు సెలవుల మజాను ఆస్వాదించి.. ఆటలు పాటలతో గడిపిన చిన్నారులంతా సోమవారం నుంచి చదువుల ప్రపంచంలోకి అడుగుపెట్టనున్నారు. నేపథ్యంలో ప్రభుత్వ బడులను మరింత బలోపేతం చేసే, విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు పాఠశాల విద్యాశాఖ పటిష్ఠ కార్యాచరణను సిద్ధం చేసింది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967